# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ - సోమవారం 20 ఏప్రిల్ 2026 | సంపుటి: 10 | సంచిక: 104 | పేజీలు:12 | వెల రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


## అన్నక్యాంటీన్లకు నారా భువనేశ్వరి రూ.76 లక్షల విరాళం



2

## వానొచ్చింది.. ఎండ చల్లబడింది..



2

## మిస్ ఇండియాగా సాధ్వి సతీశ్ సైల్




భువనేశ్వర్, ఏప్రిల్ 19: గోవాకు చెందిన అందగత్తె సాధ్వి సతీశ్ సెయిల్ మిస్ ఇండియా 2026గా గెలుపొందారు. ఒడిషా రాజధాని భువనేశ్వర్‌లో శనివారం రాత్రి తుది పోటీలు జరిగాయి. 2027 ప్రపంచ సుందరి పోటీల్లో సాధ్వి భారత దేశం తరపున పాల్గొంటారు.



### నేడు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సీఎం పర్యటన

కాళేశ్వరం ముక్తేశ్వరస్వామి అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మేడిగడ్డ డ్యాం పరిశీలన, ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష

నస్తురపల్లిలో బహిరంగ సభ, రైతు భరోసా నిధులు విడుదల

2

# ఆ ఇద్దరి పేర్లను ఆమోదించండి

ఎమ్మెల్సీలపై గవర్నర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా చర్యలు తీసుకోండి: రేవంత్‌కు శుక్లా సూచన

హైదరాబాద్, ఏప్రిల్ 19, (మనం బ్యూరో): గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసిన అజారుద్దీన్, ప్రొ.కోదండరాం పేర్లను ఆమోదించాలని సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం లోక్‌భవన్‌లో గవర్నర్‌ను సీఎం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ కోటాలో నామినేట్ చేసిన అజారుద్దీన్ ప్రస్తుతం మంత్రిగా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఏ సభలోనూ సభ్యుడు కానప్పటికీ

...మిగతా 2లో

## ప్రయాణికుల భద్రత ప్రభుత్వ బాధ్యతే

రోడ్డు ప్రమాదాల కట్టడికి సుప్రీం డైరెక్షన్స్



ఢిల్లీ, ఏప్రిల్ 19: దేశంలో పెరిగిపోతున్న రహదారి ప్రమాదాల నియంత్రణకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలు వెలువరించింది. రాజస్థాన్లోని ఫలోడీ, తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాలో జరిగిన ప్రమాదాలను సుమోటోగా తీసుకున్న న్యాయస్థానం విచారణ జరిపింది. రహదారులపై అక్రమ పార్కింగులు, బ్లాక్ స్పాట్ల వద్ద జరుగుతున్న ప్రమాదాలపై

...మిగతా 2లో

# అటు రేవంత్.. ఇటు కేసీఆర్





ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒకే రోజు సీఎం, మాజీ సీఎం

రాజకీయ వేడిని రగిలిస్తున్న సమాంతర పర్యటనలు

హైదరాబాద్, మనం బ్యూరో : రాష్ట్ర రాజకీయాలలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకోనుంది. తెలంగాణ ఉద్యమం మొదలు కాకలు తీరిన ఉద్ధండ నేతల రాజకీయాలకు కేంద్ర బిందువైన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సోమవారం సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ పర్యటించనున్నారు. ఒకప్పుడు కేసీఆర్‌కు రాజకీయ ప్రత్యర్థిగా ఉండి పదునైన విమర్శలతో ఇబ్బంది పెట్టిన కాంగ్రెస్ సీనియర్ నేత

...మిగతా 2లో

## పటాకుల ఫ్యాక్టరీలో పేలుడు

# 19 మంది మృతి

తమిళనాడులోని విరుద్‌నగర్ జిల్లాలో దుర్ఘటన




చెన్నై, ఏప్రిల్ 19: తమిళనాడులోని విరుద్ నగర్ జిల్లా కట్టనార్పట్టి గ్రామంలో ఉన్న బాణసంచా పరిశ్రమలో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 19 మంది మృతి చెందగా పలువురు గాయపడినట్లు తెలిసింది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పేలుడు ధాటికి పరిశ్రమ ధ్వంసం కాగా.. పరిసర

...మిగతా 2లో

# రాజ్యాధికారం కోసం బీసీలు సంఘటితం కావాలె

బీసీ జన జాగరణ జాతరలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పిలుపు

ఐక్యంగా ఉంటేనే సాధ్యం: ఎంపీ ఆర్. కృష్ణయ్య ● సంపూర్ణ సహకారం: ఎంపీ ఈటెల రాజేందర్ ● సామాజిక చైతన్యం అవసరం: మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగ్ రావు ● తెగించి పోరాడాలి: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ● రాజ్యాధికారమే లక్ష్యం: ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ● ఉద్యమాన్ని ఉధృతం చేయాలి: శ్రీనివాస్ గౌడ్ ● లక్ష్యం కోసం ప్రణాళిక అవసరం: మనం తెలుగు దినపత్రిక ఎడిటర్ రమేష్ కుమార్



2

# సైబర్ దొంగలతో.. బ్యాంక్ మేనేజర్‌ల కుమ్మక్కు

హైదరాబాద్ పోలీసుల ఆపరేషన్ ఆక్టోపస్

9 రాష్ట్రాలలో 16 బృందాల సోదాలు

మ్యూల్ ఖాతాలకు బ్యాంకుల సహకారం

దేశవ్యాప్తంగా 850 సైబర్ కేసులతో సంబంధాలు

రూ. 150 కోట్ల సైబర్ చీటింగ్

52 మంది నిందితుల అరెస్ట్

నిందితుల్లో 32 మంది బ్యాంక్ అధికారులు



హైదరాబాద్,ఏప్రిల్ 1(మనం,ప్రత్యేక ప్రతినిధి): హైదరాబాద్ పోలీసులు దేశవ్యాప్తంగా సాగుతున్న భారీ సైబర్ మోసాల భారీ నెట్‌వర్క్‌ను ఛేదించారు. నగర పోలీసులు 'ఆపరేషన్ ఆక్టోపస్-2ఓ పేరుతో ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. ఈక్రమంలో దేశ వ్యాప్తంగా 9 రాష్ట్రాల్లో 16 ప్రత్యేక పోలీసు సోదాలు నిర్వహించి బ్యాంకు అధికారులు సహా 52 మంది నిందితులను అరెస్టు చేశారు. నిందితులలో అత్యధిక శాతం వివిధ బ్యాంక్‌లలో మేనేజర్ స్థాయిలో విధులు వెలగబెడుతుండటం గమనార్హం. పెట్టుబడి స్కామ్‌లు, ట్రేడింగ్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ పేరుతో బెదిరింపులకు పాల్పడే

...మిగతా 2లో

# మేలో ప్రాదేశిక ఎన్నికలు

సన్నాహాలు ప్రారంభించిన రాష్ట్ర ఎన్నికల సంఘం

566 జడ్పీటీసీ, 5773 ఎంపీటీసీ స్థానాలకు గ్రీన్ సిగ్నల్

తొలగిన న్యాయపరమైన చిక్కులు

రిజర్వేషన్ల వారీగా కొత్త జాబితా

త్వరలోనే ముసాయిదా ఓటర్ల లిస్టు విడుదల




హైదరాబాద్, మనం బ్యూరో: రాష్ట్రంలో మరో ఎన్నికల నగారా మోగనుంది. స్థానిక సంస్థల ఎన్నికల సందడి మళ్లీ మొదలు కానుంది. గత డిసెంబర్‌లో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు పూర్తి కాగా, ఆ తరువాత మున్సిపల్ ఎన్నికలు కూడా నిర్వహించారు. తాజాగా ప్రత్యేకాధికారుల పాలనలో ఉన్న మండల, జిల్లా ప్రజా పరిషత్‌లకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. వచ్చే నెలలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా ఓటర్ల జాబితా సవరణకు తాజాగా కలెక్టర్లను ఆదేశించింది. రాష్ట్రంలో మొత్తం 566 జడ్పీటీసీ, 5773 ఎంపీటీసీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఇటీవలే న్యాయపరమైన చిక్కులు తొలగడంతో రిజర్వేషన్ల వారీగా కొత్త జాబితాలు రూపొందిస్తున్నారు. గడచిన ఐదేళ్లలో హైదరాబాద్ శివారు జిల్లాలలోని పలు గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీల్లో, కార్పొరేషన్లలో విలీనం

...మిగతా 2లో

## ప్రపంచవ్యాప్తంగా ఇరాన్ నౌకల కోసం వేట

ఆ దేశాన్ని లొంగదీసుకోవడానికి అమెరికా పథకం

VS

## మా హక్కులు హరించే అధికారం ట్రంపునకు లేదు

మా జోలికొస్తే ఖతం చేస్తం ● ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్



వాషింగ్టన్, ఏప్రిల్ 19: హర్మూజ్ జలసంధి వద్ద కొరకరాని కొయ్యగా మారిన ఇరాన్ ను లొంగదీసుకొనేందుకు అమెరికా మరో పథకం పన్నినట్టు సమాచారం. ప్రపంచ వ్యాప్తంగా ఇరాన్ కు సంబంధించిన వాణిజ్య నౌకలు, చమురు ట్యాంకర్లు ఎక్కడున్నా సీజ్ చేయాలనే వ్యూహంపై కసరత్తు చేస్తోంది. ఇరాన్ పోర్టులను దిగ్బంధించిన అమెరికా.. దాని జలరవాణా వ్యవస్థను కూడా దెబ్బతీయాలని భావిస్తోంది. ఇరాన్ కు అవసరమైన మెటీరియల్ సరఫరా చేసే నౌకలు..

...మిగతా 2లో



టెహ్రాన్, ఏప్రిల్ 19: ఇరాన్ కున్న చట్టబద్ధమైన అణు హక్కులను హరించే అధికారం ట్రంప్‌నకు లేదని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ అన్నారు. అణు హక్కులను వినియోగించకూడదని ఆయన తమపై ఆంక్షలు పెడుతున్నారని.. కానీ ఏ నేరానికి ఈ శిక్ష వేయాలనుకుంటున్నారో చెప్పట్లేదని అన్నారు. ఆయనది కాని దేశం హక్కులను హరించడానికి ఆయన ఎవరని ప్రశ్నించారు. యుద్ధాన్ని విస్తరించే ఆలోచన తమకు లేదన్నారు. అదే విధంగా

...మిగతా 2లో

### అమెరికా ఆగకపోతే..

బాబ్ అల్ మాండెబ్ ను మూసేస్తం

హూతీ తీవ్రవాద సంస్థ ప్రకటన

## మునీర్ డబుల్ గేమ్ ఆడుతున్నారా?

# అమెరికన్ల ఆందోళన

టెహ్రాన్, ఏప్రిల్ 19: ఇరాన్తో యుద్ధం వేళ శాంతి దూత పాత్ర పోషించేందుకు పాక్ ఆర్మీ చీఫ్ ఆసీమ్ మునీర్ తహతహలాడటంపై అమెరికన్ మీడియా అనుమానాలు వ్యక్తం చేస్తోంది. తాజాగా ఓ మీడియా ఛానల్ నిర్వహించిన కార్యక్రమంలో పాక్ మాజీ జనరల్ అహ్మద్ సయీద్ మాట్లాడుతూ.. మునీర్కు ఎప్పటి నుంచో ఇరాన్లోని ఐఆర్జీసీతో బలమైన సంబంధాలున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా దాని ఖుద్స్ ఫోర్స్ నేత ఖాసీం సులేమానీ, ఐఆర్జీసీ కమాండర్ హోస్సేన్ సలామీతో సంబంధాలున్నట్లు వెల్లడించారు. దీంతోపాటు ఇరాన్ సైన్యంలోని ఉన్నత స్థాయి అధికారులతో కూడా మునీర్కు పరిచయాలున్నాయని పేర్కొన్నారు. ఇటు అమెరికా .. అటు ఇరాన్తో బలమైన సంబంధాలుండటంతో మునీర్ దౌత్యంలో వ్యూహాత్మక ఇబ్బందులున్నట్లు వెల్లడించారు. అఫ్గాన్ యుద్ధ సమయంలో అమెరికా నాయకులు పాకిస్తాన్ పై

...మిగతా 2లో

## 'క్లియరెన్స్ ఇచ్చి.. కాల్పులా?'..

హర్మూజ్లో భారత నౌక ఆడియో వెలుగులోకి



టెహ్రాన్, ఏప్రిల్ 19: హర్మూజ్ జలసంధిలో భారత జెండాతో ప్రయాణిస్తున్న రెండు నౌకలపై ఇరాన్ బలగాలు కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. ఈ దాడుల సమయంలో ఓ నౌక నుంచి ఐఆర్జీసీ నేవీకి అత్యవసర సందేశం వెళ్లినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన ఓ ఆడియో బయటకు వచ్చింది. నౌకా రవాణాను ట్రాక్ చేసే సముద్ర

...మిగతా 2లో

# ఆ ఇద్దరి పేర్లను ఆమోదించండి

(మొదటి పేజీ తరువాయి)

అజార్ మంత్రిగా కొనసాగుతున్నారు. ఆయన మంత్రి పదవి చేపట్టి ఈ నెలాఖరుతో ఆరు నెలలు పూర్తి కానుంది. ఆరు నెలల్లోపు ఏదో ఒక సభలో సభ్యుడుగా ఎన్నిక కావాల్సిన అవసరం ఉంది. గవర్నర్ ఆమోదించని పక్షంలో ఈనెల 30 తరువాత అజారుద్దీన్ మంత్రి పదవిని కోల్పోయే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆజారుద్దీన్‌తో పాటు ప్రొ. కోదండరాం పేరును కూడా ఆమోదించాలని సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. అలాగే, విద్యా రంగానికి సంబంధించిన వివిధ అంశాలపై గవర్నర్‌తో సీఎం చర్చించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల్లో మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కల్పించాలని గవర్నర్ సూచించారు. ఇందుకు సంబంధించి విద్యార్థులతో ప్రమాణ స్వీకారం చేయించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జూన్ 12న ఎల్బీ స్టేడియంలో గవర్నర్ ఆధ్వర్యంలో చేపట్టనున్న అవగాహన కార్యక్రమంపై కూడా గవర్నర్ సీఎంతో చర్చించారు. పాఠశాలలు, కళాశాలల్లో అడ్మిషన్ల సమయంలోనే మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రమాణ పత్రం తీసుకోవాలని గవర్నర్ సూచించగా, గవర్నర్ సూచనలన్నింటినీ పరిగణనలోనికి తీసుకుని చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# అటు రేవంత్.. ఇటు కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

జీవన్ రెడ్డి ఈరోజు జగిత్యాలలో ఆయన పార్టీలోనే చేరనున్నారు. మరోవైపు, సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరంలో పర్యటించి ప్రాజెక్టుల స్థితిగతులను పరిశీలించనున్నారు. సీఎం రేవంత్, మాజీ సీఎం కేసీఆర్ ఇద్దరూ బహిరంగ సభలలో పాల్గొని ప్రత్యర్థులపై రాజకీయ వాగ్బాణాలు ఎక్కుపెట్టనున్నారు. ఈ సమాంతర పర్యటనలు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేపుతున్నాయి. తెలంగాణ మలిదశ ఉద్యమంలో భాగంగా కరీంనగర్ ఎంపీగా మూడు సార్లు గెలిచిన కేసీఆర్ తనపై రెండు సార్లు పోటీ చేసిన జీవన్ రెడ్డిని ఈ రోజు బీఆర్ఎస్‌లో చేర్చుకోనున్నారు. దీంతో జగిత్యాలలో కేసీఆర్ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. కాంగ్రెస్ పార్టీలో నాలుగు దశాబ్దాల పాటు పని చేసిన జీవన్ రెడ్డి తనతో పాటు భారీ సంఖ్యలో అనుచర గణంతో ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి గులాబీ కండువ కప్పుకోనున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినప్పటి నుండి సమయం దొరికినప్పుడల్లా సీఎంపై విరుచుకుపడుతున్నారు. ఇన్నాళ్లు మౌనంగా ఉన్న కేసీఆర్ జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరిక సందర్భంగా రేవంత్ సర్కార్‌పై బహిరంగ సభలో విరుచుకుపడే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

కేసీఆర్ జగిత్యాలలో చేసే ప్రసంగం పార్టీ భవిష్యత్ వ్యూహాన్ని వెల్లడించే అవకాశం ఉంది. ఆయన గత రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, లోపాలపై చేసే విమర్శలు రాజకీయ వేడిని రగిలిస్తాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మంథని నియోజకవర్గంలోని కాళేశ్వరం, మేడిగడ్డలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బరాజ్ కుంగిన ఘటన రాజకీయంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆయుధంగా మారింది. తాజాగా, ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బరాజ్‌లను సందర్శించడానికి వస్తున్నారు. ఇప్పటికే అభివృద్ధి కార్యక్రమమైనా, సంక్షేమ పథకమైనా కార్యక్రమం ఏదైనా వీలు చిక్కినప్పుడలా కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ బరాజ్ కూలిన ఘటనపై మాజీ సీఎం కేసీఆర్‌పై విరుచుకుపడుతున్న సీఎం రేవంత్ రెడ్డి కాటారంలో నిర్వహించనున్న బహిరంగ సభలో మరింత పదునైన పదజాలంతో దాడి చేసే అవకాశం ఉంది. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో పాల్పడిన అవినీతిని మరోమారు ప్రజల ముందుంచే అవకాశం ఉంది. దీంతో ఒకే రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటించనున్న సీఎం రేవంత్, మాజీ సీఎం కేసీఆర్‌ల ప్రసంగాలపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

## వానొచ్చింది.. ఎండ చల్లబడింది..

**హైదరాబాద్, ఏప్రిల్ 19:** ఎండ వేడికి ఉక్కిరిబిక్కిరవుతున్న హైదరాబాద్ నగర ప్రజలను కొంత మేరకు వర్షం చల్లబరిచింది. పలు చోట్ల ఈదురుగాలులలతో కూడిన వర్షం కురుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో వడగండ్ల వాన పడుతోంది. చింతల్లోని పద్మానగర్లో ఈదురుగాలుల ధాటికి భారీ వృక్షం నేల కూలింది. దీంతో రెండు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. పలు ద్విచక్రవాహనాలు ధ్వంసమయ్యాయి. కూకట్ పల్లి, మూసాపేట్, జేఎన్టీయూ, నిజాంపేట్, కేపీహెచ్ బీ, జీడిమెట్ల ప్రాంతాల్లో వడగండ్ల వాన కురుస్తోంది.

# నేడు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సీఎం రేవంత్ పర్యటన

**హైదరాబాద్, ఏప్రిల్ 19 (మనం బ్యూరో):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించనున్నారు. హైదరాబాద్ నుంచి ఉదయం బయలుదేరి మధ్యాహ్నం శ్రీకాళేశ్వర ముక్తేశ్వరస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కాళేశ్వరం ఆలయ అభివృద్ధి పనుల భూమిపూజ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మేడిగడ్డకు చేరుకోనున్న సీఎం డ్యామ్ సెట్‌ను పరిశీలిస్తారు. అక్కడే ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మీడియా ప్రతినిధులతో మాట్లాడతారు. అక్కడి నుండి నేరుగా కాటారం మండటం నస్తురపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం పాల్గొంటారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై సీఎం వాడివేడి విమర్శలు చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇదే బహిరంగ సభ వేదికగా రైతు భరోసా రెండో విడత నిధులను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నారు.

## అన్న క్యాంటీన్లకు నారా భువనేశ్వరి రూ.76 లక్షలు విరాళం

**అమరావతి, ఏప్రిల్ 19:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు 76వ పుట్టినరోజును పురస్కరించుకుని ఆయన సతీమణి నారా భువనేశ్వరి అన్నక్యాంటీన్లకు రూ.76లక్షలు విరాళంగా అందించారు. రాష్ట్రంలో అన్న క్యాంటీన్లు అన్నంపెట్టే అమ్మను తలపిస్తున్నాయని ఆమె అన్నారు. లక్షలమంది కడుపు నింపే మహోన్నత కార్యక్రమంగా కూటమి ప్రభుత్వం దీన్ని నిర్వహించడం గొప్ప విషయమని అభిప్రాయపడ్డారు. సీఎం క్యాంపు కార్యాలయంలో చెక్కును అన్నక్యాంటీన్ సీఈవోకు అందజేశారు.

## ‘క్లియరెన్స్ ఇచ్చి.. కాల్పులా?’..

(మొదటి పేజీ తరువాయి)

నిఘా సంస్థ ‘ట్యాంకర్ ట్రాకర్స్’ దీన్ని ‘ఎక్స్’ వేదికగా విడుదల చేసింది. ‘సెపా నేవీ.. సెపా నేవీ (ఐఆర్జీసీ నేవీ).. మోటార్ ట్యాంకర్ ‘సన్మర్ హెరాల్డ్’ నుంచి ఈ మెసేజ్ పంపుతున్నాం. మీరు మమ్మల్ని హర్మూజ్ దాటేందుకు అనుమతి ఇచ్చారు. మీ జాబితాలో రెండో పేరు మాదే. కానీ, ఇప్పుడు కాల్పులు జరుపుతున్నారు. మమ్మల్ని వెనుదిరగనివ్వండి’ అని చమురు ట్యాంకర్లోని సిబ్బంది ఒకరు.. ఇరాన్ నౌకాదళంతో చెబుతున్నట్లు ఆ ఆడియోలో వినిపిస్తోంది. కాల్పులకు గురైన రెండో నౌకను ‘జగ్ అర్ణవ్’గా గుర్తించారు. హర్మూజ్ జలసంధిలో భారత నౌకలపై ఇరాన్ బలగాలు కాల్పులు జరపడాన్ని విదేశాంగశాఖ ఖండించింది. భారత్లోని ఇరాన్ రాయబారి మహమ్మద్ ఫతాలీని పిలిపించి ఈ ఘటనపై నిరసనను తెలియజేసింది.

## ప్రపంచ వ్యాప్తంగా ఇరాన్ నౌకలకోసం వేట

(మొదటి పేజీ తరువాయి)

ఇరాన్ చమురును తరలించే ట్యాంకర్లు అమెరికా రాడార్లలోకి రానున్నాయి. దీంతో ఉద్రిక్తతలు పశ్చిమాసియాను దాటి ప్రపంచంలోని మిగిలిన ప్రాంతాలకు కూడా వ్యాపించే అవకాశం ఉంది. పశ్చిమాసియాకు దూరంగా ఉన్న ఇరాన్ వాణిజ్య నౌకలపై దాడి చేసి వాటిని స్వాధీనం చేసుకోవడానికి పెంటగాన్ సిద్ధమవుతోందని అమెరికా మీడియాలో కథనాలు పేర్కొన్నాయి. ఈ వ్యూహం ఇరాన్ పై ఆర్థికంగా ఒత్తిడి సృష్టిస్తుందని అమెరికా అంచనావేస్తోంది.

హర్మూజ్లో ఇప్పటి వరకు అమెరికా 23 నౌకలను అడ్డుకొంది. వీటిల్లో ఆయుధాలు లేదా చమురు ఉండే అవకాశం ఉందని అనుమానిస్తోంది. ప్రస్తుతం ఇరాన్ రోజుకు 16లక్షల బ్యారెళ్ల చమురును విక్రయిస్తోంది. వీటిల్లో అత్యధికంగా చిన్న రిఫైనరీల ద్వారా విక్రయిస్తోంది. ఈ క్రమంలో ఇరాన్ నౌకలు, కంపెనీలు, వ్యక్తులపై కొత్త ఆంక్షలను కూడా అమల్లోకి తీసుకొస్తోంది.

## మా హక్కులు హరించే అధికారం ట్రంపునకు లేదు

(మొదటి పేజీ తరువాయి)

దేశంలో శాంతి, స్థిరత్వం, భద్రతను పరిరక్షించే బాధ్యత తమపై ఉందన్నారు. అందువల్లే గౌరవప్రదంగా యుద్ధాన్ని ముగించాలని తాము కోరుకుంటున్నామని.. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అగ్రరాజ్యానికి సూచించారు. అణు ఇంధనాన్ని పరిరక్షించుకోవడం తమ హక్కు అని..దానిపై ఆంక్షలు పెట్టే ఏ దేశమూ ఇరాన్ పై విజయం సాధించలేదని పెజెష్కియాన్ అన్నారు. యురేనియం శుద్ధిపై అమెరికా పరిమితులు విధించడాన్ని తోసిపుచ్చిన ఆయన.. తమకు ఎవరి అనుమతి అవసరం లేదని వ్యాఖ్యానించారు. టెహ్రాన్ ఎప్పుడూ సొంతంగా ఘర్షణలు ప్రారంభించలేదని..అలాగే తమ జోలికి ఎవరు వచ్చినా ఊరుకోబోమని అన్నారు. కారణం లేకుండా ఇతర దేశాలపై దాడులు చేసే ఉద్దేశం తమకు లేదని పేర్కొన్నారు.

## ప్రయాణికుల భద్రత ప్రభుత్వ బాధ్యతే

(మొదటి పేజీ తరువాయి)

ఆందోళన వ్యక్తంచేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రతి ఒక్కరికీ గౌరవప్రదంగా జీవించే హక్కును ఇచ్చిందని గుర్తుచేసింది. ఈ అధికరణంలోనే ప్రతి ప్రయాణికుడికి ప్రమాదరహితంగా వెళ్లే హక్కు అంతర్గతంగా ఉందని తెలిపింది. ప్రయాణికుల భద్రతను ప్రభుత్వ బాధ్యతగా చూడాలని తెలిపింది.

# సైబర్ దొంగలతో.. బ్యాంక్ మేనేజర్‌ల కుమ్మక్కు

(మొదటి పేజీ తరువాయి)

ముఠాలకు బ్యాంకు అధికారులు అండగా నిలుస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో 32 మంది బ్యాంకు అధికారులు, 15 మంది మ్యూల్ ఖాతాదారులు, ఐదుగురు మధ్యవర్తులు ఉన్నారని పోలీసులు వివరించారు. ముఖ్యంగా సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్న బంధన్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఫెడరల్, ఐడీఎఫ్‌సీ , ఇండస్, కర్ణాటక, కరూర్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మేనేజర్‌లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితులు సైబర్ నేరగాళ్లతో కుమ్మక్కై వారి కోసం అక్రమంగా బ్యాంకు ఖాతాలు (మ్యూల్ అకౌంట్స్) తెరిచి సహకరించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.

**రూ. 150 కోట్లు :**

సైబర్ నేరాలలో బాధితుల సొమ్మును దారి మళ్లించేందుకు నేరగాళ్లు ఏకంగా 350 బ్యాంకు ఖాతాలను వినియోగించడంలో బ్యాంక్ అధికారుల సహకారం ఉందని నగర పోలీసులకు సమాచారం అందింది. ఈక్రమంలో విచారణ చేపట్టగా దేశ వ్యాప్తంగా సుమారు 850 సైబర్ కేసులతో నిందితులకు సంబంధం ఉందని, అటు సైబర్ నిందితులు, ఇటు బ్యాంక్ సిబ్బంది కలిసికట్టుగా రూ.150 కోట్ల మేర మోసాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో హైదరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ వి. అరవింద్ బాబు, ఏసీపీ ఆర్.జి. శివ మారుతి నేతృత్వంలో 16 ప్రత్యేక బృందాలు దాదాపు నెల రోజుల పాటు దర్యాప్తు చేపట్టారు. అక్టోపస్-2.ఓ పేరుతో ఆపరేషన్ నిర్వహించిన దేశవ్యాప్తంగా లింకులున్న సైబర్ నేరగాళ్ల ముఠాను పట్టుకున్నారు. సామాన్యుల సొమ్ముకు రక్షణగా ఉండాల్సిన బ్యాంకు అధికారులే నేరగాళ్లతో చేతులు కలిపి ఈ భారీ స్కామ్‌కు పాల్పడటం విస్మయానికి గురిచేస్తోంది. ముఖ్యంగా సైబర్ నేరాల ద్వారా సంపాదించిన డబ్బును దారి మళ్లించేందుకు బ్యాంకు అధికారులు నేరగాళ్లకు 'మ్యూల్ అకౌంట్లు' అందించారని, కేవైసీ నిబంధనలను పక్కన పెట్టి, నకిలీ పత్రాలు, అమాయకుల పేరుతో ఖాతాలు తెరిచి నేరగాళ్లకు బ్యాంక్ అధికారులు సహకరించారని పోలీసులు చెబుతున్నారు.

**కమిషన్ దందా :**

సైబర్ నిందితులకు బ్యాంక్ అధికారులు సహకరించిన కేసులో పోలీసుల ప్రాథమిక విచారణలో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. వివిధ రాష్ట్రాల్లో నమోదైన దాదాపు 850 సైబర్ కేసుల్లో ఈ అకౌంట్‌లనే వాడినట్లు నగర పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించారు. ఒక్కో అకౌంట్ తెరిచినందుకు మరియు లావాదేవీలు సజావుగా సాగేలా చూసినందుకు బ్యాంకు అధికారులు నేరగాళ్ల నుంచి భారీ మొత్తంలో కమీషన్లు తీసుకున్నట్లు కీలక ఆధారాలు సేకరించారు. ఈ ముఠా అరెస్టుతో మరిన్ని కీలక విషయాలు తెలిసే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. బ్యాంకు సిబ్బంది సహకారం లేకుండా ఇంత పెద్ద ఎత్తున మ్యూల్ అకౌంట్లు నడపడం అసాధ్యమని, అక్రమాలకు పాల్పడే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు శాఖ ఉన్నతాధికారులు తేల్చిచెబుతున్నారు. ప్రజలు తమ బ్యాంక్ ఖాతా వివరాలను, ఓటీపీలను ఎవరికీ తెలపవద్దని, అనుమానాస్పద లావాదేవీలు జరిగితే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచిస్తున్నారు.

## బాబ్ అల్ మాండెబ్ను మూసేస్తం ఇరాన్ సానుకూల హూతీ తీవ్రవాద సంస్థ ప్రకటన

**టెహ్రాన్, ఏప్రిల్ 19:** అమెరికా-ఇజ్రాయెల్తో యుద్ధం నేపథ్యంలో ఇప్పటికే ఇరాన్ హర్మూజ్ను మూసివేయడంతో చాలా దేశాల్లో చమురు, గ్యాస్ సంక్షోభం నెలకొంది. ఇప్పుడు సూయజ్ కెనాల్కు వెళ్లే మార్గంలోని మరో జలసంధిని మూసివేస్తామని యెమెన్లోని హూతీలు హెచ్చరించారు. ప్రపంచ శాంతికి విఘాతం కలిగే చర్యలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కొనసాగిస్తే తాము బాబ్ అల్ మాండెబ్ జలసంధిని మూసివేస్తామని హెచ్చరించారు. ఒక్కసారి దానిని మూసేస్తే.. తిరిగి తెరిపించడం ప్రపంచంలోని ఏ ఒక్కరికీ సాధ్యం కాదని హూతీ ప్రభుత్వ విదేశాంగశాఖ ఉప మంత్రి హుస్సేన్ పేర్కొన్నారు.

ప్రపంచ శాంతికి ఆటంకం కలిగించే అన్ని చర్యలను ట్రంప్ ఆపేయాలని హూతీలు హెచ్చరించారు. ఈ విధ్వంసం నుంచి వెనక్కి మళ్లాలని అమెరికాకు సహకరించే దేశాలకు సూచించారు. అదే అందరికీ శ్రేయస్కరమన్నారు.

మాండెబ్ జలసంధి.. యెమన్, జిబౌటి మధ్య ఉంది. ఎర్ర సముద్రాన్ని అరేబియా సముద్రంతో అనుసంధానం చేస్తోంది. సూయజ్ కాలువ దిశగా వెళ్లే నౌకలు, చమురు ట్యాంకర్లకు ఇది కీలక మార్గం. ఎర్ర సముద్రానికి, గల్ఫ్ ఆఫ్ ఎడెన్కు మధ్య ద్వారంలా ఇది ఉంది. దీని వెడల్పు దాదాపు 30 కి.మీ. మాత్రమే. ఆసియా, ఐరోపా, ఉత్తర అమెరికా, పశ్చిమాసియా మధ్య ప్రయాణించే నౌకల ఇది చాలా కీలక మార్గం. నిత్యం ఈ మార్గంలో 45 లక్షల బ్యారెళ్ల చమురు రవాణా అవుతోంది. అంతర్జాతీయ వాణిజ్యంలో 10-12 శాతం దీని ద్వారానే పయనిస్తోంది. ప్రధాన మార్కెట్ల మధ్య ఎల్ఎన్జీ, తయారీ వస్తువులు, ఆహార పదార్థాలు ఈ మార్గంలోనే రవాణా అవుతున్నాయి. ఏటా రూ.93.95 లక్షల కోట్ల విలువైన సరకులు ఈ జలసంధి గుండా రవాణా అవుతున్నట్లు సమాచారం.

## 19 మంది మృతి

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాలు కంపించినట్లు సమాచారం. వెంటనే అక్కడకు చేరుకున్న అగ్నిమాపక బృందాలు.. సహాయక చర్యలు చేపట్టాయి. ఈ ఘటనపై ముఖ్యమంత్రి స్టాలిన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని మంత్రులు, అధికారులను ఆదేశించారు. ఇదిలాఉంటే, విరుద్ నగర్ జిల్లాలోనే సత్తూర్లో ఓ బాణసంచా ఫ్యాక్టరీలో వారం క్రితం భారీ పేలుడు సంభవించింది. ఆ ఘటనలో ఓ కార్మికుడు మరణించగా.. తొమ్మిది మంది తీవ్రంగా గాయపడ్డారు.

# మేలో ప్రాదేశిక ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)




కావడంతో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల సంఖ్య స్వల్పంగా తగ్గింది. త్వరలోనే ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల కానుంది. పరిస్థితులు అనుకూలిస్తే వచ్చే నెలలోనే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ జరిగే అవకాశాలు ఉన్నాయి. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి మినహా మిగిలిన అన్ని జిల్లాల కలెక్టర్లకు ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణపై దిశా నిర్దేశం చేసింది. మండల, జిల్లా ప్రజా పరిషత్‌లకు చివరిసారిగా 2029 మే నెలలో మూడు దశల్లో ఎన్నికలు జరిగాయి. గత ఏడాది జూన్‌తో ప్రజా ప్రతినిధుల పదవీ కాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించింది. గతేడాది సెప్టెంబర్‌లోనే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటికీ బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో నెలకొన్న న్యాయపరమైన చిక్కుల వల్ల ప్రక్రియ నిలిచిపోయింది. తాజాగా, హైకోర్టు అనుమతితో రిజర్వేషన్ల ఖరారు తరువాత మే నెలలో ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే, పట్టణీకరణ పెరగడంతో 2019తో పోలిస్తే స్థానాల సంఖ్యలో మార్పులు చోటు చేసుకున్నాయి. పలు గ్రామ పంచాయతీలు పురపాలికల్లో విలీనం కావడంతో ఈసారి 44 ఎంపీటీసీ, 4 జడ్పీటీసీ స్థానాలు తగ్గాయి. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ అందించిన నివేదిక ప్రకారం... ప్రస్తుతం రాష్ట్రంలో 566 జడ్పీటీసీ స్థానాలు, 5773 ఎంపీటీసీ స్థానాలున్నాయి. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాను పూర్తిగా పట్టణ జిల్లాగా మార్చడంతో జిల్లా పరిషత్‌ల సంఖ్య 31కి పరిమితమైంది. ఓటర్ల జాబితా ఖరారు కాగానే, బ్యాలెట్ బాక్సుల తయారీ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు వంటి పరిపాలనాపరమైన చర్యలు చేపట్టనున్నారు. ఈ ఎన్నికలు రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారనున్నాయి. ఇప్పటికే సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించగా మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లోనూ అదే ఊపు కొనసాగించాలని ఆ పార్టీ భావిస్తోంది. పార్టీ సింబల్‌పై జరిగే ఎన్నికలు కావడంతో సత్తా చాటాలని విపక్ష బీఆర్ఎస్, బీజేపీ నేతలు భావిస్తున్నారు.

## చంద్రబాబు పరిపాలనా దక్షతపై ‘ధర్మచక్రం’ సినిమా

**విజయవాడ, ఏప్రిల్ 19:** ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలనా దక్షతపై రూపొందించిన డాక్యుమెంటరీని, ఆయన జీవిత విశేషాలతో కూడిన ‘ధర్మచక్రం’ సినిమాను ఆయన పుట్టిన రోజు సందర్భంగా 13 జిల్లాల్లో ప్రదర్శిస్తున్నట్లు దర్శక, నిర్మాత పసుపులేటి వెంకట రమణ తెలిపారు. ఆదివారం విజయవాడ గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో కార్యక్రమ పోస్టర్ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. చంద్రబాబు రాష్ట్రానికి నిస్వార్థంగా అందిస్తున్న సేవలను ఈ చిత్రం ద్వారా ప్రజలకు వివరిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రిపై జరుగుతున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టేలా, వాస్తవాలను తెలియజేయడం కోసమే ఈ చిత్రాన్ని నిర్మించినట్లు తెలిపారు. ప్రజలంతా ఈ చిత్రాన్ని తప్పకుండా చూడాలని ఆయన కోరారు.



## మునీర్ డబుల్ గేమ్ ఆడుతున్నారా..? అమెరికన్ల ఆందోళన..!

(మొదటి పేజీ తరువాయి)

అధికంగా ఆధారపడ్డారు. నాడు పాకిస్తాన్ ఇటు అమెరికా నుంచి సాయం అందుకుంటూనే.. తమ గడ్డపై కీలక తాలిబన్ నెట్ వర్క్‌ను చూసీచూడనట్లు వదిలేసింది.

## బడ్జెట్ సమావేశాల ముగింపు

### పార్లమెంటు నిరవధిక వాయిదా

**ఢిల్లీ, ఏప్రిల్ 19:** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు శనివారం ముగిశాయి. ఈ మేరకు సమావేశాలను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్, లోక్సభ స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు జనవరి 28న ప్రారంభమయ్యాయి. రాజ్యసభలో మొత్తంగా 157 గంటల 40 నిమిషాలపాటు చర్చలు జరిగాయని, 110శాతం మేర ఉత్పాదకత కనిపించిందని ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ తెలిపారు. అంతేకాకుండా, 117 ప్రశ్నలను లేవనెత్తే అవకాశం కలిగిందని, శూన్య గంటలో 446 విజ్ఞప్తులు వచ్చాయని పేర్కొన్నారు. ఈ సమావేశాల్లో రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ గా మూడోసారి హరివంశ్ ఎన్నికైన విషయాన్ని గుర్తుచేశారు. సమావేశాలు సజావుగా సాగేలా సహకారం అందించిన ప్రతీ ఒక్కరికీ ఈ సందర్భంగా సీపీ రాధాకృష్ణన్ కృతజ్ఞతలు తెలిపారు. సమావేశాలు ముగిసిన అనంతరం ఎంపీలను రాధాకృష్ణన్ కలిశారు. అటు శనివారం సమావేశమైన వెంటనే లోక్ సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు.

## భార్యకు విజయ్ విడాకులు రూ.35 కోట్లకు సెటిల్మెంట్?




**చెన్నై, ఏప్రిల్ 19:** భార్య సంగీతకు విడాకులు ఇచ్చేందుకు నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ నిర్ణయించుకున్నట్లు సమాచారం. విజయ్ నుంచి విడాకులు కావాలని సంగీత కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సోమవారం ఇది విచారణకు రానుంది. ఈ నేపథ్యంలో విజయ్, సంగీత పరస్పర ఆమోదంతో విడిపోయేందుకు చెన్నైలో శనివారం ఇరు తరఫు లాయర్లతో చర్చలు జరిపినట్లు తెలిసింది. పరస్పర విడాకులకు నామినేషన్లో విజయ్ తెలిపిన ఆస్తి వివరాల ప్రాతిపదికన రూ.250 కోట్లు సెటిల్మెంట్ ఇవ్వాలని సంగీత అడిగినట్లు తెలిసింది. కుమారుడు, కుమార్తెలకు కూడా సెటిల్మెంట్ ఇవ్వాలని కోరినట్లు తెలిసింది. సంగీతకు మాత్రం రూ.35 కోట్లు సెటిల్మెంట్ ఇచ్చేందుకు విజయ్ ఆమోదించినట్లు, కుమారుడు, కుమార్తెను చూసుకుంటానని చెప్పినట్లు సమాచారం.

**ఆన్ లైన్ లో హాజరుకు విజయ్ తరఫున పిటిషన్..**

సంగీత, విజయ్లు విడాకుల కేసు 20వ తేదీ చెంగల్పట్టు ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టులో విచారణకు రానుంది. ఆ రోజు విజయ్ హాజరవ్వాలని కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. విడాకుల కేసు ముగిసే వరకు చెన్నై నీలాంగరైలో ఉన్న విజయ్ ఇంట్లో తనను ఉండేందుకు అనుమతివ్వాలని కోరి సంగీత మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ కూడా ఆ రోజు విచారణకు రానుంది. ఎన్నికల ప్రచారం ఉందని, సోమవారం నాటి విచారణకు ఆన్లైన్ ద్వారా హాజరుకానున్నట్లు ఈనెల 17న విజయ్

# రాజ్యాధికారం కోసం బీసీలు సంఘటితం కావాలె

**నాంపల్లి, మనం న్యూస్:** బీసీలు రాజ్యాధికారం కోసం మరింతగా సంఘటితం కావలసిన సమయం ఆసన్నమైందని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పిలుపునిచ్చారు. బీసీల జన జాగరణ జాతర పేరిట ఆదివారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో మన ఆలోచన సాధన సమితి నిర్వహించిన కార్యక్రమానికి పార్టీలకతీతంగా బీసీలంతా పెద్ద ఎత్తున హాజరయ్యారు. డప్పు చప్పుళ్లు, కోలాటాలు, బోనాలు, పోతురాజుల విన్యాసాలతోపాటు బీసీ కుల వృత్తుల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ, బీసీల రాజ్యాధికారం కోసం సంఘటితం కావాలని.. అందుకు ఇదే సరైన సమయమని తెలిపారు. కులాలను పక్కనపెట్టి బీసీలుగా అందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మనం బలంగా ఉంటేనే అనుకున్నది సాధించుకోవచ్చని వివరించారు. బీసీ ఉద్యమనేత, ఎంపీ ఆర్.క్రిష్ణయ్య మాట్లాడుతూ ఐక్యంగా ఉంటేనే అనుకున్నది సాధించుకోగలమని తెలిపారు. అవసరమైతే అందుకు ఉద్యమాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ బీసీల ఉద్యమానికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, బీసీ నేత కటకం నర్సింగ్‌రావు మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారం సాధన కోసమే మన ఆలోచన సాధన సమితిని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పార్టీలకతీతంగా ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తెగించి పోరాడాలని అందుకు తాను సిద్ధమని ప్రకటించారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ రాజ్యాధికారమే లక్ష్యంగా ఉద్యమాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ అడుక్కుంటే రాజ్యాధికారం రాదని ఉద్యమాన్ని ఉధృతం చేస్తేనే రాజ్యాధికారం సాధ్యమని తెలిపారు. మనం తెలుగు దినపత్రిక ఎడిటర్ ఉప్పరి రమేష్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాధికార లక్ష్యం కోసం ప్రణాళిక అవసరమని పేర్కొన్నారు. సంఖ్యా పరంగా బీసీలు అత్యధిక శాతం ఉన్నప్పటికీ రాజ్యాధికారాన్ని అందుకోలేకపోవడం విచారకరమన్నారు. బీసీల్లో మేధావుల కొరత లేదని, అందరినీ ఏకతాటిపైకి తెచ్చే కార్యాచారణను రూపొందించిన కటకం నర్సింగ్‌రావును ఆయన అభినందించారు. మన ఆలోచన సాధన సమితి పేరులో ఎంత శాంత స్వభావం ఉందో దాని చివరన మాస్ అనే ట్యాగ్ లైన్‌లో అంతే ఉగ్రరూపం కూడా ఉందని ఇది నర్సింగ్‌రావు ద్విముఖ వ్యూహానికి నిదర్శమని వివరించారు. మాజీ ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, బీసీ ఉద్యమకారులు, పలువురు బీసీల రాజ్యాధికారం సాధన కోసం పలు సూచనలు చేశారు. అనంతరం బీసీల జనజాగరణ జాతరలో పలు తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు.



# తేజస్వి వ్యాఖ్యలకు క్షమాపణ చెప్తున్న

## ఇచ్చిన హామీలు నెరవేర్చని సీఎంపై ఏ కేసు పెట్టాలె ?

### కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే



**హైదరాబాద్, ఏప్రిల్ 19(మనం బ్యూరో):** పార్లమెంటులో మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లు సందర్భంగా పార్టీ ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్తున్నానని కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే అన్నారు. తేజస్వి వ్యాఖ్యలు ఎవరినైనా నొప్పిస్తే క్షమించాలనీ, తెలంగాణను అవమానించే ఉద్దేశంతో తేజస్వి ఆ వ్యాఖ్యలు చేయలేదని పేర్కొన్నారు. ఆదివారం ఇక్కడ మీడియా ప్రతినిధుల సమావేశంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ గ్యారెంటీ హామీల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. హామీలు ఇచ్చి ప్రజలతో ఓట్లు వేయించుకుని ఆ తరువాత ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను పిక్ పాకెటింగ్ చేస్తున్నారని ఇలా చేస్తున్న ఆయనపై ఏ కేసు పెట్టాలని ప్రశ్నించారు. పార్లమెంటులో రాహుల్ గాంధీ మాట్లాడిన తీరు సరిగా లేదన్న కేంద్ర మంత్రి మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ బిల్లులు వీగిపోతే ఇండి కూటమి నేతలు సంబరాలు చేసుకున్నారంటే మీ ఉద్దేశం ఈ దేశాన్ని ఉత్తర, దక్షిణ భారత దేశంగా విచ్చినం చేయడమేనని వ్యాఖ్యానించారు. తనకు మరో గంట సమయం ఇస్తే ప్రతి రాష్ట్రానికి అదనంగా 50 సీట్లు కేటాయిస్తూ బిల్లు తీసుకొస్తానని సభలోనే అమిత్ షా ప్రకటించినా విపక్షాలు ఎందుకు అంగీకరించలేదని ప్రశ్నించారు. జనాభా లెక్కలతో పాటు కులగణన చేస్తున్నామనీ, ఈ లెక్కలన్నీ 2031 వరకు సమగ్రంగా వస్తాయని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే స్పష్టం చేశారు.

# మెమెంతో?.. మాకన్ని పదవులు

## మాదిగల జనాభా 11% శాతానికి తగిన పదవులియ్యాలె

### ఎస్‌సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ డా.పిడమర్తి రవి

**హైదరాబాద్, మనం ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో కులగణన లెక్కల ప్రకారం.. మాదిగ జనాభాయే అతిపెద్దది అని రేవంత్ ప్రభుత్వం ప్రకటించినట్లు ఎస్‌సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి పేర్కొన్నారు. అయితే, సర్కార్ లెక్కల ప్రకారం.. దాదాపు 37 లక్షల జనాభాలో 10.4% గా ఉండగా.. ప్రస్తుతం తెలంగాణలో ఉన్న 11% రిజర్వేషన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే, కాంగ్రెస్ పార్టీ తరపునుంచి మాదిగల 5 శాతం మంది మాత్రమే ఉన్నారని, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఒక్కరు లేరన్నారు.

నామినేటర్ పోస్టుల్లో ఒకే ఒక మాదిగ ఉన్నాడన్నారు. రాష్ట్రంలో అతిపెద్ద కులమైన మాదిగలకే ఉప ముఖ్యమంత్రి పదవిని కేటాయించాలన్నారు. అయితే, ప్రస్తుతం ప్రభుత్వం చెప్తున్న?... ఇస్తున్న లెక్కలకు పొంతన లేదన్నారు. ఇకనుంచి ఇచ్చే ఏ నియామకాలకైనా 11% ఖచ్చితంగా అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలని ఈ సందర్భంగా పిడమర్తి డిమాండ్ చేశారు. ఇవ్వ(రా)నున్న నామినేటెడ్ పోస్టులలో జిల్లా పరిషత్ ఎన్నికలలో చైర్మన్‌గా మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లతో ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు రవి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# పవన్ కల్యాణ్‌కు ప్రధాని మోడీ ఫోన్

- ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ప్రధాని
- పవన్ త్వరగా కోలుకోవాలి.. కేటీఆర్ ట్వీట్
- సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలి?
- అపోలో జూబ్లిహిల్స్ ఆసుపత్రిలో పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స
- థాంక్యూ మోడీజీ.. మీ మాటలు, ప్రోత్సాహం మాకు బలానిచ్చాయి
- ప్రధాని శ్రద్ధకు జనసేనాని కృతజ్ఞతలు



**హైదరాబాద్, మనం ప్రతినిధి :** జనసేన అధినేత,ఏపీ ఉపముఖ్యమంత్రి, పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆకాంక్షించారు. తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో కేటీఆర్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న పవన్ కల్యాణ్.. శుక్రవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తుండగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయనకు శస్త్రచికిత్స నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న కేటీఆర్.. 'పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలని, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆశిస్తున్నాను' అని ఆయన పేర్కొన్నారు.

**పవన్ కల్యాణ్‌కు ప్రధాని మోడీ ఫోన్..**

ఇదిలాఉంటే, పవన్ కల్యాణ్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోన్ చేశారు. అనారోగ్యం కారణంగా శస్త్రచికిత్స చేయించుకున్న పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సంభాషణ అనంతరం ప్రధాని మోడీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, పవన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. 'పవన్ కల్యాణ్‌తో మాట్లాడాను. ఆయన చాలా ధైర్యవంతుడు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను' అని మోడీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రధాని చూపిన ఆప్యాయతకు పవన్ కృతజ్ఞతలు తెలిపారు. మోడీ ఆశీస్సులు, ప్రోత్సాహం తనకు గొప్ప బలాన్ని ఇస్తాయని ఆయన బదులిచ్చారు. ఈ మేరకు పవన్ స్పందిస్తూ.. 'గౌరవనీయ ప్రధాని మోడీకి ధన్యవాదాలు..సర్జరీ అనంతరం నా ఆరోగ్యం గురించి తెలుసుకోవడానికి సమయం కేటాయించి మాట్లాడినందుకు కృతజ్ఞతలు. నా ఆరోగ్యం పట్ల మీ ఆందోళన, నేను త్వరగా కోలుకోవాలని మీరు తెలిపిన శుభాకాంక్షలు నాకు గొప్ప బలాన్ని ఇస్తున్నాయి. మీ మార్గదర్శకత్వం, మద్దతుకు ఎల్లప్పుడూ కృతజ్ఞుడనై ఉంటాను' అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

# సమన్వయంతో...ఉత్తమ ఫలితాలు సాధ్యం

## ఫైర్ డీజీ విక్రమ్ సింగ్ మాన్



**హైదరాబాద్,ఏప్రిల్ 19(మనం, ప్రత్యేక ప్రతినిధి) :** ఫైర్ సేఫ్టీ కోసం ఆర్‌డబ్ల్యూఏస్, ఫైర్,డిజాస్టర్ రెస్పాన్స్,ఎమర్జెన్సీలతో సమన్వయంతో పనిచేయడంతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని తెలంగాణ ఫైర్ డీజీ విక్రమ్‌సింగ్ మాన్ స్పష్టం చేశారు. ఈక్రమంలో జాతీయ ఫైర్ సర్వీస్ వారం-2026 సందర్భంగా తెలంగాణ ఫైర్ సర్వీసెస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహించిన ఫైర్ సేఫ్టీ ఇంటరాక్షన్ కార్యక్రమానికి డీజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫైర్ డీజీ మాట్లాడుతూ నగరంలోని హై రైజ్ భవనాలలో అంతర్గత ఫైర్ ఫైటింగ్ వ్యవస్థలు సక్రమంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ప్రతిపాదిత ఫైర్ సవరణ చట్టంపై అభిప్రాయాలు, ఎలక్ట్రిక్ వాహనాల పార్కింగ్, ఛార్జింగ్‌లకు సంబంధించిన సమస్యలపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ నేపథ్యంలో క్రమం తప్పకుండా మాక్ డ్రిల్స్ నిర్వహణ, వాలంటీర్లకు శిక్షణ, రెగ్యులర్ ఫైర్ ఆడిట్, ఫైర్ ఎన్‌ఓసీలను సమయానికి పునరుద్ధరించుకోవాల్సిన అవసరం గురించి వివరించారు.

**తొలిసారి :**




అగ్ని ప్రమాదాల అవగాహన, నివారణ, కట్టడి తదితర అంశాలపై తొలిసారి సుమారు 400 మంది సభ్యులు పాల్గొనడం జరిగిందని ఫైర్ డీజీ పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో ఫైర్ సేఫ్టీ అంశంపై ఆర్‌డబ్ల్యూఏస్ ఇంత పెద్ద సంఖ్యలో పాల్గొనడం ఇదే మొదటిసారని తెలిపారు. భవనాలలో ఫైర్ సేఫ్టీ మెరుగుపర్చేందుకు ఆర్‌డబ్ల్యూఏస్ తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేశారన్నారు. ప్రజలు మరియు ఫైర్ శాఖ మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు ఇటువంటి కార్యక్రమం నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ నేపథ్యంలో ఆర్‌డబ్ల్యూఏస్ చేసిన మంచి పనిని అభినందిస్తూ, ఫైర్ సేఫ్టీ కోసం తమ శాఖతో సమన్వయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఫైర్ శాఖకు చెందిన ప్రత్యేక వాహనాలు, పరికరాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఫైర్ సర్వీసెస్, అదనపు డైరెక్టర్ ఫైర్ సర్వీసెస్, రీజినల్ ఫైర్ ఆఫీసర్లు, పలు జిల్లాల ఫైర్ ఆఫీసర్లు పాల్గొన్నారు

# భయంతో నడుస్తున్న ప్రభుత్వం

- కేసీఆర్ సభ అంటేనే రేవంత్ వెన్నులో వణుకు పుడుతుంది: ఎర్రోళ్ల శ్రీనివాస్

**హైదరాబాద్, మనం ప్రతినిధి :** తెలంగాణలో ప్రజలకిచ్చిన అలవికానీ హామీలు, వాటిని అమలు చేయడంలో బాధ్యతకన్నా.. బీఆర్‌ఎస్ అంటేనే భయం ఎక్కువగా ఉందని మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. అందుకేనేమో సిద్దిపేట వచ్చే ముందు భయంతో రైతు భరోసా ప్రకటించారని.. నేడు జరగబోయే జగిత్యాల సభకు ముందురోజే రెండో విడత రైతు భరోసా ప్రకటించారని ఆయన తెలిపారు. ఇది రైతు భరోసా ప్రభుత్వం కాదని.. తెలంగాణ ప్రజలకు ఏ భరోసా, ఏ నమ్మకాన్ని ఇవ్వని ప్రభుత్వమని ఎర్రోళ్ల శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వానికి రైతుల పట్ల ప్రేమ లేదని.. రాష్ట్ర ప్రజల పట్ల బాధ్యత లేదని విమర్శించారు. కానీ, బీఆర్‌ఎస్ అంటే భయం.. కేసీఆర్ సభలు పెడితే వెన్నులో వణుకు పుడుతుందన్నారు. ఇది బాధ్యతతో నడుపుతున్న ప్రభుత్వం కాదని.. బీఆర్‌ఎస్ పార్టీపై భయంతో నడుస్తున్న ప్రభుత్వమని విమర్శించారు. బాధ్యత లేని ప్రభుత్వానికి ప్రజలే బుద్ది చెబుతారని స్పష్టంచేశారు.

# కళకు కీర్తి.. కొండపల్లి బొమ్మకు కొత్త ఊపిరి

- సృజనాత్మకతకు కలికితురాయి కొండపల్లి బొమ్మలు
- కొండపల్లి బొమ్మల కళకు వన్నె తెచ్చేలా ఉత్సవాలు
- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- 250 మంది కళాకారుల ప్రదర్శనతో ఆకట్టుకున్న కొండపల్లి కార్నివాల్



**విజయవాడ, మనం బ్యూరో:** 400 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన కొండపల్లి బొమ్మ కళకు కీర్తి.. కళాకారులకు కొత్త ఊపిరినిచ్చేలా కొండపల్లి బొమ్మల పండగను నిర్వహిస్తున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. కొండపల్లి బొమ్మల ప్రాచీన కళకు మరింత ప్రాచుర్యం కల్పించాలనే లక్ష్యంతో కొండపల్లిలో జరుగుతున్న కొండపల్లి బొమ్మల పండగ రెండో రోజు ఆదివారం సాయంత్రం నిర్వహించిన మెగా హెరిటేజ్ కార్నివాల్ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది కళాకారులు, కొండపల్లి బొమ్మల హస్తకళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించి సందర్శకులను ఆకట్టుకున్నారు. డప్పు, పులి వేషాలు, తప్పెటగుళ్లు, థింసా, గరగలు, కీలు గుర్రాలు.. ఇలా 12 రకాల సంప్రదాయ కళల కళాకారుల ప్రదర్శనలు అబ్బురపరిచాయి. ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి కమిషన్ ఛైర్పర్సన్ తేజస్వి పొడపాటి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరైన ఈ కార్యక్రమం ఆద్యంతం కళా సాంస్కృతిక సంబరమై వాహ్ అనిపించింది. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ కొండపల్లి అందమైన ప్రాంతం.. కొండపల్లి బొమ్మ మరింత అందమైన సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని.. ఈ కళను భావితరాలకు వారసత్వ సంపదగా అందించాలనే లక్ష్యంతో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వివరించా రు. రాజధానికి ముఖద్వారంగా ఉన్న ప్రాంతంలోని కొండపల్లి ఖిల్లాను కూడా పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నామని.. ముఖ్య మంత్రి దిశానిర్దేశంతో త్వరలో ప్రత్యేక కార్యాచరణతో పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

**కొండపల్లి బొమ్మ మన ఆత్మ గౌరవానికి ప్రతీక: ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు**

కొండపల్లి బొమ్మ అలనాటి రాజుల సాంస్కృతిక కళా పోషణకు ప్రతీక అని.. రాచరికం పోయినా ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆ బొమ్మ వైభవం వర్ధిల్లుతోందని, ఈ వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసే లక్ష్యంతో ఈ పండగను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు తెలిపారు. త్వరలోనే ఖిల్లాపై లేజర్ షో ప్రారంభయ్యేలా కృషిచేస్తున్నట్లు తెలిపారు. కొండపల్లి బొమ్మను, కొండపల్లి ఖిల్లాను రెండింటినీ కాపాడుకోవాలనే గొప్ప సంకల్పంతో కళాకారుల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు తెలిపారు.

**గ్లోబల్ హెరిటేజ్ బ్రాండ్గా కొండపల్లి బొమ్మ: రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి కమిషన్ ఛైర్పర్సన్ తేజస్వి పొడపాటి**

కొండపల్లి బొమ్మను లోకల్ బ్రాండ్ నుంచి గ్లోబల్ హెరిటేజ్ బ్రాండ్ స్థాయికి తీసుకెళ్లేందుకు గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా చేస్తున్న కృషిలో భాగంగా ఈ పండగను నిర్వహించడం జరుగుతోందని.. ఈ బృహత్తర కార్యక్రమానికి సాంస్కృతిక శాఖ కూడా అన్ని విధాలా సహాయ సహకారాలు అందించనున్నట్లు రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి కమిషన్ ఛైర్పర్సన్ తేజస్వి పొడపాటి అన్నారు. ఎక్కడా లేని విధంగా కొండపల్లి బొమ్మల ఎక్స్పీరియన్స్ సెంటర్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంపీ, గౌరవ శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ సారథ్యంలో ఈ ప్రాంతంతో పాటు కొండపల్లి బొమ్మ ఖ్యాతి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు తేజస్వి పేర్కొన్నారు. కార్నివాల్లో కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, స్థానిక నాయకులు సీతారామయ్య, రామ్మోహనరావు (గాంధీ), రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ రేగుళ్ల మల్లికార్జునరావు, కొండపల్లి ఆరట్స్ అండ్ క్రాఫ్ట్స్ సొసైటీ ఛైర్మన్ సూర్యప్రకాశ్, సొసైటీ ప్రతినిధులు, జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, జిల్లా యువజన సంక్షేమ అధికారి డా. కొల్లేటి రమేష్, డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులు పేర్లు నమోదు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ



**గుంటూరు, ఏప్రిల్ 19 (మనం న్యూస్ ప్రతినిధి):** భవన నిర్మాణ కార్మికులు తమ పేర్లను సమీపంలోని కార్మికశాఖ కార్యాలయములో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ కోరారు.ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలు పునః ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని చెప్పారు. వివాహ కానుకగా రూ.20 వేలు, ప్రసూతి సహాయంగా రూ.20 వేలు, సహజ మరణానికి రూ.60 వేలు, అంత్య క్రియలకు రూ.20 వేలు అందించే సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతోందన్నారు.ఈ నాలుగు సంక్షేమ పథకాలను పునరుద్ధరించి భవన నిర్మాణ కార్మికులకు అమలు చేయాలని నిర్ణయించారని,' స్వర్ణ గ్రామ,స్వర్ణ వార్డు కార్యాలయాల ద్వారా నేరుగా లబ్దిదారుల ఖాతాకు డబ్బులు జమచేసే విధంగా అమలు చేయడం జరుగుతోందని వివరించారు.ఈ సంక్షేమ పథకాలకు అర్హులైన భవన నిర్మాణ రంగ కార్మికులు తమ గుర్తింపు కార్డు,ఇతర ధృవీకరణ పత్రాలతో స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు కార్యాలయం డిజిటల్ సెక్రటరీ,ఎడ్యుకేషనల్ సెక్రటరీల ద్వారా ఆర్జీ దాఖలు చేయవచ్చని సూచించారు. జిల్లాలో భవన నిర్మాణ రంగంలో పనిచేసే 18 నుంచి 60 సంవత్సరాల లోపు వయస్సు గల కార్మికులందరూ దగ్గరలోని కార్మికశాఖ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకొని గుర్తింపు కార్డు పొందాలని తెలిపారు. ప్రస్తుతం గుర్తింపు కార్డు కలిగిన భవన నిర్మాణ కార్మికులు తమ గుర్తింపు కార్డును నవీకరించుకోవాలని కోరారు.భవన నిర్మాణ సంక్షేమ బోర్డు అందజేసే సంక్షేమ పథకాలకు గుర్తింపు కార్డు కలిగిన కార్మికులు మాత్రమే అర్హులని స్పష్టం చేశారు.

# 'జన' నేతల చూపు.. జాగృతి వైపు

- కొత్తపార్టీలో పాత నాయకుల బల(గ)ం
- బూర్జువా పార్టీలను వదిలి కొత్త పార్టీలో రండి
- ఉద్యమ కారుల, యువతకు కవిత ఆహ్వానం





**హైదరాబాద్,ఏప్రిల్ 19(మనం,ప్రత్యేక ప్రతినిధి) :** ప్రజలకు సేవ చేసేందుకు కొత్త రాజకీయ శక్తిగా అవిర్భవించనున్న జాగృతిలో చేరాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. ఈ మేరకు బోథ్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు రాథోడ్ బాపూరావు ఆదివారం తన అనుచరులతో కలిసి కవిత సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆయనకు కండువా కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పని చేసిన నాయకులంతా ఇప్పుడు తెలంగాణ అభివృద్ధి కోసం ఒక్కతాటిపైకి రావాలని కోరారు. 2007లో కుటుంబంతో సహా తాను బోథ్ కు వెళ్లి అక్కడి ఆదివాసీలు, గిరిజనుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయించానని గుర్తు చేశారు. వాన పడితే ఆదివాసీ గూడాలు, మన్నెం జ్వర పీడితులతో నిండి ఉండేదని.. ఆ పరిస్థితి నుంచి మార్పు రావాలనే తెలంగాణ సాధించుకోవాలని అందరం ఐక్యంగా ఉద్యమించామన్నారు. అప్పట్లో ఏ లక్ష్యంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమించామో ఇప్పుడు కొత్త పార్టీ నిర్మాణం కోసం అదే స్ఫూర్తితో పని చేయాలన్నారు. రాథోడ్ బాపూరావు తెలంగాణ జాగృతి నుంచే బీఆర్‌ఎస్ లో చేరి రెండు సార్లు ఎమ్మెల్యే అయ్యారని.. ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేయబోయే జాగృతి పార్టీలో చేరడం శుభపరిణామమన్నారు.

**పాత బల(గ)ం :**


కొత్త పార్టీలో చేరడానికి అన్ని జిల్లాల నుంచి నాయకులు ముందుకు వస్తున్నారని కవిత తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులు, జన నేతలు జాగృతి పార్టీ వైపు చూస్తున్నారని, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కొత్త పార్టీకి ఆదరణ ఉంటుందన్నారు. సిరిసిల్ల జిల్లా నుంచి బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సహా పలువురు నాయకులు జాగృతిలో చేరారన్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన తాజా, మాజీ ఎమ్మెల్యేలు సైతం టచ్‌లో ఉన్నారని, వారిని సమయం వచ్చినప్పుడు పార్టీలోకి ఆహ్వానిస్తానని కవిత తెలిపారు. తన కొత్త పార్టీలో యువతకు, మహిళలకు పెద్దపీట వేస్తున్నామని, రాజకీయాలలో సమూలమైన మార్పు కోరుకునే యువసైన్యం కొత్తపార్టీకి బలంగా మారాలన్నారు.

**ఆదివాసీల కోసం :**

జనగణనలో ఆదివాసీల కోసం ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని కవిత డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ఆదివాసీ కానిస్ట్యూషనల్ రైట్స్ అండ్ కల్చరల్ ప్రొటెక్షన్ జేఏసీ జాతీయ అధ్యక్షుడు, ఖమ్మం జెడ్పీ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు జాగృతి కార్యాలయంలో ఆదివారం కవితతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పెసా చట్టానికి తూట్లు పొడుస్తూ ఆదివాసీల హక్కులను హరిస్తోందని అన్నారు. రాజ్యాంగంలోని 5, 6 షెడ్యూళ్లలో ఆదివాసీలకు ఉన్న రక్షణలను తొలగిస్తోందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో 3 లక్షల మంది ఆదివాసీలను అడవి నుంచి దూరం చేస్తున్నారని, తిరిగి వారికి అడవిలో అన్ని సౌకర్యాలతో కూడిన పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణనలో మతం కేటగిరిలో ఆదివాసీ అనే కాలమ్ పెట్టలేదని, ఆదివాసీలు తామ మతాన్ని సగర్వంగా చెప్పుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఇది దేశ మూలవాసులైన ఆదివాసీల సంస్కృతిని అవమానించడమేనని మండిపడ్డారు. దేశంలోని 12 కోట్ల మంది ఆదివాసీలు నిజమైన భారత దేశ సంస్కృతికి ప్రతినిధులని వారి గౌరవాన్ని కాపాడేలా తాము ఏర్పాటు చేయబోయే రాజకీయ పార్టీ ఉంటుందని ప్రకటించారు.

**కవిత సీఏం కావాలి :**

తెలంగాణ రాష్ట్రానికి కల్వకుంట్ల కవిత ముఖ్యమంత్రి కావాలని మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు అన్నారు. కవిత ఇచ్చిన ధైర్యంతోనే ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి రెండుసార్లు ఎమ్మెల్యే అయ్యానని తెలిపారు. పార్టీలోకి మధ్యలో వచ్చిన వాళ్లు మంత్రులు అయ్యారని, తనకు మూడోసారి ఎమ్మెల్యే టికెట్ కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ లో చేరినా తనకు తగిన ప్రాధాన్యత దక్కలేదన్నారు. కవిత కొత్త పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత ఇచ్చోడలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి తన అనుచరులు, కార్యకర్తలను పార్టీలో చేర్పిస్తానన్నారు. కవిత ఏర్పాటు చేసే కొత్త పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని, నాటి ఉద్యమకారులు, ప్రజా సేవ చేయాలనుకునే నేతలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.



## కాలుస్తున్న ఎండలు కాగుతున్న సముద్రాలు

ప్రచండభానుడి భగ భగలకు
నెగడులా మారుతున్న నేలతల్లి
ఉదయం నుంచే ఊపిరి సల్పని ఉక్కపోత
ఒడలను అడలగొడుతున్న వడదెబ్బ

అదృశ్యమైపోతున్న అడవిలో
పాపం పశుపక్షాదులు
గాసం దొరకక గోసపడుతున్నవి
గుక్కెడు నీళ్లులేక గొంతెండి చస్తున్నవి

ఆకాశ హర్మ్యాలకై
చెట్టు పుట్టలను చెరబడుతూ
అనంత సంపదకై
గుట్టలను గుటుక్కుమంటూ
పాశవికంగా పరిశ్రమిస్తు
గాలి మరల గదులలో
చలువ యంత్రాలు నీడలో
శీతల పానీయాలతో సేదదీరుతు
ప్రకృతిని వదిలిన మనిషి
ప్రపంచం పట్టక పరవశిస్తు
పతనమంచుకు చేరుతున్నడు

మానవుడు చేసిన విధ్వంసంతో
సముద్రాలు కాగుతున్నవి
మండే ఎండలు కాలుస్తున్నవి

- డా. ఎడ్ల కల్లేశ్
9866765126

# జానపద సాహిత్య పితామహులు 'బిరుదురాజు'



జానపద సాహిత్య రంగంలో ఆచార్య రామరాజు పేరు తెలియని వారుండరు. తెలుగు జానపద సాహిత్యం గురించి ప్రప్రథమంగా డాక్టరేటు పట్టాకోసం పరిశోధన చేసి, దేశ విశ్వ విద్యాలయాలలో జానపద సాహిత్యంపై పరిశోధనలకు ప్రవేశం కలిపించడానికి ప్రేరణ అయినారు రామరాజు. ఆయన పరిశోధన భూమికగా ఇతర విశ్వ విద్యాలయాలలో జానపద సాహిత్యం గూర్చి పరిశోధన ప్రారంభమయింది. తెలుగునాట విశ్వ విద్యాలయాల్లో జానపద సాహిత్య శాఖలను రూపొందించి, వాటిలో తమ పరిశోధనాత్మక రచనలతో, బోధనతో, మార్గ నిర్దేశనంతో ఒకతరం జానపద సాహిత్య పరిశోధకులను, అధ్యాపకులను తయారు చేసిన మార్గదర్శకులు. భారతీయ విశ్వవిద్యాలయాల్లోని పరిశోధకుల్లో ఆయన అగ్రగణ్యులు. 1955లో ప్రచురించబడిన ఆయన పరిశోధనా గ్రంథం 'జానపద గేయ సాహిత్యము' తెలుగు జానపద అధ్యయనాలకు 'విజ్ఞాన సర్వస్వం'గా అందరికీ అందుబాటులో ఉంది.

బిరుదురాజు రామరాజు 1925 ఏప్రిల్ 16వ తేదీ ఉమ్మడి వరంగల్ జిల్లా దేవనూరు గ్రామంలో లక్ష్మీదేవమ్మ, బిరుదు రాజు నారాయణరాజు దంపతులకు జన్మించాడు. ప్రాథమిక విద్యను హన్మకొండ శివార్లలోని దేవనూరు, మడికొండలలో పూర్తి చేసి, ఉన్నత చదువుల కోసం ఎనిమిదేళ్లపాటు హన్మకొండకు 14 కిలోమీటర్లు నడిచి వెళ్లాల్సి వచ్చింది. 3వ తరగతి నుండి ఇంటర్మీడియెట్ వరకు ఉర్దూ మీడియంలో చదువుకున్నాడు. మెట్రిక్ చదివేటప్పుడు 11వ ఆంధ్ర మహాసభల సందర్భంగా మహాత్మాగాంధీ వరంగల్ వచ్చినప్పుడు గాంధీజీతో కలిసి పాదయాత్ర చేశాడు.

1947లో కాంగ్రెస్ సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని జైలు పాల య్యాడు. చదువుకునే రోజుల్లో ఆర్యసమాజం ప్రభావానికి లోనైనాడు. నిజాం వ్యతిరేక రాజకీయోద్యమాలలో చురుకుగా పాల్గొన్నాడు. నిజాం కళాశాలలో బి.ఎ. చదువుతున్న సమయంలో దాశరథి కృష్ణమాచార్యతో పరిచయం ఏర్పడింది. కాళోజీ నారాయణరావు, టి.హయగ్రీవాచారి, ముదిగొండ సిద్దరాజలింగం, జమలాపురం కేశవరావు తదితర యువనాయకులతో కలిసి రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం, స్టేట్ కాంగ్రెస్ ఉద్యమాలలో పాల్గొని 1947లో మూడు నెలలపాటు కారాగార శిక్ష అనుభవించాడు.

1947-50ల మధ్యకాలంలో నిజాం కళాశాలలో తెలంగాణవిద్యార్థి సంఘానికి అధ్యక్షుడిగా పని చేశాడు. బి.ఎ.పూర్తయ్యాక న్యాయ శాస్త్రంలో పట్టా పొందాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజీలో ఎం.ఎ. చదివే రోజులలో విద్యార్థి నాయకుడిగా గుర్తింపు పొందాడు. ఆ సమయంలో సి.నారాయణరెడ్డితో కలిసి కొంతకాలం రామనారాయణ కవులు పేరుతో జంట కవులుగా కవిత్వం చెప్పారు.

మాడపాటి హనుమంతరావు ఆంధ్రసంఘం నెలకొల్పి దానికి బిరుదురాజు రామరాజును అధ్యక్షుడిగా నియమించాడు. తెలంగాణ రచయితల సంఘానికి తొలి కార్యదర్శిగా ఉన్నాడు. కాగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడ్డాక ఆంధ్ర రచయితల సంఘంగా మారింది. ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం మార్గ దర్శకత్వంలో తెలుగు జానపద గేయసాహిత్యం అనే అంశంపై పరిశోధన చేసి దక్షిణ భారత దేశంలోనే జానపద సాహిత్యంపై మొట్టమొదటి పి.హెచ్.డి ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి సంపాదించాడు. సంస్కృతంలోనూ ఎం.ఎ. చేసి అందులోనూ డాక్టరేట్ పొందాడు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో 1951లో ఉపన్యాసకుడిగా చేరి క్రమంగా పదోన్నతుల ద్వారా తెలుగుశాఖకు డీన్‌గా, అధ్యక్షుడిగా విధులు నిర్వర్తించాడు. ఆయన మార్గదర్శకత్వంలో 37 మంది పిహెచ్.డి పట్టాలు పొందారు.

రామరాజు పర్యవేక్షణలో కేతవరపు రామకోటిశాస్త్రి, కోవెల సుప్రసన్నాచార్య, ముదిగొండ వీరభద్ర శాస్త్రి, అక్కిరాజు రమాపతి రావు, అనంతలక్ష్మి, కాళిదాసు పురుషోత్తం, రవ్వా శ్రీహరి వంటి మహామహులు పరిశోధనలు చేసి డాక్టరేట్ పట్టాలను పొందడం గమనార్హం.

1994లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్, 1995లో భారత ప్రభుత్వం నుండి నేషనల్ ప్రొఫెషనల్షిప్, 2001లో సనాతన ధర్మ ఛారిటబుల్ ట్రస్ట్ వారి శివానంద ఎమినెంట్ సిటిజన్ అవార్డ్, 2003లో శ్రీ రాజాలక్ష్మీ పురస్కారం, 2006/2007లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం వారి 'విశిష్ట పురస్కారం', 2009లో సి.పి.బ్రౌన్ అకాడెమీ వారి తెలుగు భారతి పురస్కారం అందుకున్నాడు.

ప్రాచీన సంస్కృతాంధ్ర గ్రంథాల్ని పరిశీలించి, పరిష్కరించి మొదటి సారిగా వెలుగులోకి తేవడానికి విశేష కృషి చేశాడు. సంస్కృతంలో పీహెచ్‌డీ చేసి 'సంస్కృత సాహిత్యానికి ఆంధ్రుల సహకారం' అనే వ్యాసాన్ని ప్రచురించాడు. తాళపత్ర గ్రంథాల్ని సేకరించి పలు వ్యాసాల ద్వారా వాటిని పరిష్కరించి పరిచయం చేశాడు. సంస్కృత భాషా సాహిత్యాలకు ఆంధ్రులు చేసిన సేవను గూర్చి విడిగా ఒక పెద్ద పరిశోధన గ్రంథ రచనే చేశాడు. శరత్ చంద్ర ఛటర్జీ, మున్షీ ప్రేమ్‌చంద్ వంటి అగ్ర రచయితల రచనలను తొలిసారిగా తెలుగులోకి అనువదించి సాహిత్యాభి మానులకు పరిచయం చేశాడు. ఉర్దూ, హిందీ, ఆంగ్ల భాషలలో మంచి ప్రావీణ్యం ఉన్న పండితుడు రామరాజు గురు గోవింద్ సింగ్ చరిత్ర, జాతకకథలను హిందీ నుండి తెలుగులోకి అనువదించాడు. ఉర్దూ-తెలుగు నిఘంటువును కూడా రూపొందించాడు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో అనేక ఉపన్యాసాలు ఇస్తూ, అనేక పుస్తకాలు వ్రాసాడు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు యాభైకి పైగా విశ్వ విద్యాలయాలతో అనుబంధం కలిగి ఉండి, పలు యూనివర్సిటీలకు విజిటింగ్ ప్రొఫెసర్‌గా పని చేశాడు. తెలుగు జానపద అధ్యయనాల గాడ్‌ఫాదర్ గా కీర్తించబడే ఆచార్య రామరాజు, 2010, ఫిబ్రవరి 8న హైదరాబాదులో మరణించాడు.

- రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

# ఒక యోధుడి 'రక్తాక్షర' కావ్యం..!




సాహిత్యం అంటే కేవలం అక్షరాల కూర్పు కాదు. అది ఒక సామాజిక ఆయుధం. డా. కాలువ మల్లయ్య మలిచిన 'అస్పృశ్య యోధుడు' నవల చదువుతుంటే ఆ అక్షరాలు మంటలై మనల్ని తాకుతాయి. ప్రముఖ ట్రేడ్ యూనియనిస్ట్, లాల్ నీల్ వాది కామ్రేడ్ 'బొజ్జ బిక్షమయ్య' జీవితాన్ని ఇతివృత్తంగా తీసుకున్న ఈ నవల, ఒక తరం పోరాటాలకు సజీవసాక్ష్యం. ఒక జర్నలిస్టుగా, ట్రేడ్ యూనియన్‌లో పని చేసిన అనుభవం కలిగిన నాకు 'అస్పృశ్య యోధుడు' నవల చదువుతుంటే, అది కేవలం కామ్రేడ్ బొజ్జ బిక్షమయ్య జీవితంలా అనిపించలేదు. అది అంటరాని వసంతపుకాలం, సమ్మెల హోరు, సైరన్ల మోత, జైలు కటకటాల వెనుక వినిపించే స్వేచ్ఛా గీతంలా అనిపించింది. బిక్షమయ్య జీవిత ప్రయాణాన్ని కాలువ మల్లయ్య ఒక కావ్యంగా మలచడం సాహిత్య చరిత్రలో ఒక అరుదైన సందర్భంగా చెప్పాలి. సింగరేణి గనుల్లో బొగ్గును వెలికి తీయడం ఎంత కష్టమో, అణచివేతకు గురైన సామాజిక వర్గాల నుంచి ఒక నాయకుడిని వెలికి తీయడం అంతకంటే కష్టం.

వత్తిరీత్యా కార్మికుడిగా, ప్రవత్తిరీత్యా కార్మిక నాయకుడిగా బిక్షమయ్య చేసిన పోరాటం, ఆయన అంతర్మథన పోరాటం నా కళ్ళముందు కదలాడింది. ఒకప్పుడు వరంగల్ వీధుల్లో ట్రేడ్ యూనియన్ కార్యకర్తగా నేను చూసిన ఎర్రజెండా నీడ, ఈ నవలలోని ప్రతి పేజీలోనూ కనిపిస్తోంది. గని కార్మికుడు అంటే కేవలం ఉత్పత్తి చేసే యంత్రం కాదు, అతడొక మనిషి అని, అతడికి హక్కులు ఉంటాయని చాటిన బిక్షమయ్య ప్రయాణం సింగరేణి కార్మిక చరిత్రలో ఒక మైలురాయి. 'బొగ్గుల పొయ్యిలా భగభగలాడటం' అనే రచయిత ప్రయోగం, నిప్పుల మీద నడిచిన ఒక తరానికి నివాళిగా చెప్పక తప్పదు. సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగం చేసేవారు తమ పరిధి దాటి వెళ్లడానికి జంకుతారు. కానీ బిక్షమయ్య భిన్నమైన వ్యక్తి. ఆయన ఊఇఐ లో విధులు నిర్వహిస్తూనే, సింగరేణి బొగ్గు గని కార్మికుల కడగండ్లను తన భుజాల కెత్తుకున్నారు. బొగ్గు బావుల్లో ప్రాణాలకు తెగించి పని చేసే కార్మికుల హక్కుల కోసం ఆయన ఎగురవేసిన ఎర్రజెండా, నాటి నిరంకుశ యాజమాన్యాలకు నిద్ర లేకుండా చేసింది. ఒక రంగానికి పరిమితం కాకుండా, పీడిత వర్గాల గొంతుకగా మారడమే అసలైన నాయకత్వ లక్షణమని ఈ నవల చాటిచెబుతోంది.

ఈ నవలను కేవలం భావోద్వేగాలతో కాకుండా, చారిత్రక వాస్తవాలతో తీర్చిదిద్దారు. బొగ్గు గని కార్మికుల జీవితం, పల్లెల్లోని వెక్కిరింతలు, బడిలో ఎదురైన అవమానాలు ఇవన్నీ చదువుతుంటే మన కళ్లు చెమర్చుతాయి. రాజకీయ ఖైదీగా జైలు గోడల మధ్య గడిపిన క్షణాలను కాలువ మల్లయ్య ఈ నవలలో అద్భుతంగా చిత్రించారు. బయటి లోకంలో అడుగడుగునా ఎదురయ్యే కుల వివక్ష, అవమానాల కంటే, జైలులో సిద్ధాంతం కోసం శిక్ష అనుభవించడంలోనే ఒక రకమైన తప్తి ఉంటుంది. బిక్షమయ్యకి ఇల్లు కన్నా జైలు ఎందుకు మేలనిపించిందంటే, అక్కడ ఆయన అస్పృశ్యుడు కాదు. ఒక 'రాజకీయ ఖైదీ'. గౌరవం కోసం పరితపించే ఒక ఆత్మకు జైలు కటకటాలు కూడా స్వేచ్ఛా గీతాలేనని రచయిత లోతుగా చాలా సున్నితంగా విశ్లేషించారు.

ఒక 'ఉపా' బాధితునిగా ఉపా కేసు అభియోగంతో అరెస్ట్ చేయబడి 100 రోజులు అండర్ ట్రాయల్ ఖైదీగా జైలు జీవితం గడిపిన బిక్షమయ్య అంతరంగాన్ని ఈ నవలను




చదువుతూ నేను మరింత లోతుగా అర్థం చేసుకోగలిగాను. సమాజంలో 'అస్పృశ్యత' పేరుతో అనుభవించే పరాయికరణ కంటే, జైలు గోడల మధ్య సిద్ధాంతం కోసం గడిపే సమయమే గౌరవప్రదమని ఆయన భావించడం విప్లవకారుడికే సాధ్యమయ్యే అత్యున్నత సంస్కారం. 'ఊరికో జైలు, వాడకో జైలు లేకపోవడమే మంచిదైంది' అన్న ఆయన మాటల వెనుక ఉన్న సామాజిక వ్యంగ్యం నన్ను ఆలోచింపజేసింది. బయటి ప్రపంచం ఒక పెద్ద జైలుగా మారినప్పుడు, స్వేచ్ఛా భావజాలమే అసలైన విముక్తి అని ఈ నవల గుర్తుచేస్తుంది. ఈ నవలలోని అత్యంత కీలకమైన ఘట్టం బిక్షమయ్య ఆలోచనా సరళిలో వచ్చిన మార్పు.

'లాల్' ఉద్యమ పోరాట పటిమను పుణికిపుచ్చుకున్న ఆయన, కాలక్రమేణా సామాజిక విముక్తికి అంబేద్కర్ ఆత్మగౌరవ భావజాలమే అసలైన మార్గమని గుర్తించినట్లుగా ఆయన ప్రయాణం పరిశీలిస్తే అర్థమవుతోంది. కుల నిర్మూలన జరగనిదే శ్రమకు విముక్తి లేదన్న నిజాన్ని ఆయన గుర్తించిన తీరు నేటి తరానికి దిక్సూచి. 'శత్రువు లేనివాడు నంగి' అని ఆయన చెప్పే పచ్చి నిజాన్ని నేను మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నాను. ఎందుకంటే నిజాన్ని నిర్భయంగా రాసే జర్నలిస్టుకు, సమాజం కోసం పోరాడే యోధుడికి శత్రువులు ఉండటం సహజం. ఇంకా సూటిగా చెప్పాలంటే శత్రువు లేకపోతే సజీవంగా లేనట్లే.

'అస్పృశ్య యోధుడు' నవల కేవలం ఒక వ్యక్తి బయోపిక్ కాదు. అది ఒక అస్తిత్వ విస్ఫోటనం. అణచివేత ఎక్కడైతే ఉంటుందో, అక్కడ బిక్షమయ్య లాంటి యోధులు పుడుతూనే ఉంటారని ఈ నవల చెబుతుంది. ఒక జర్నలిస్టుగా, ముందు చెప్పినట్లు విద్యార్థి దశలో విద్యార్థి ఉద్యమంలో, యువకునిగా యువజన సంఘంలో ఆ తరువాత ట్రేడ్ యూనియన్‌లో దశాబ్దంన్నర కాలం పాటు వాపక్ష ఉద్యమంలో ఉన్న నేను జర్నలిస్ట్ వత్తిలో కూడా దశాబ్దంన్నర కాలంగా కొనసాగుతున్న నేను సమాజంలోని కుల ఆధిపత్యమో, కక్షసాధింపు చర్యలో ఒక రకంగా కలం గొంతును నొక్కాలని చూసే కుట్రలో భాగమో ఎలా అనుకున్నా సరే రెండోసారి నన్ను టార్గెట్ చేసి మా తమ్ముడిని కూడా టార్గెట్ చేసి కుట్రపూరితమైన కేసు నమోదై ఒకరోజు జైలు గడుపతొక్కిన మానసిక స్థితిలో ఈ నవల చదివాను.

ఈ నవలను చదివిన తర్వాత నాలో అనేకరెట్లు ఆత్మస్తైర్యాన్ని నింపంది. ఒకరకంగా ఈ నవల చదివాక నా స్థితి, మనకు ఎదురయ్యే ఘటనలు.. సమస్యలు చాలా చిన్నదిగా అనిపించింది. ఇలాంటి కుట్రలు, కక్షసాధింపు చర్యలు ఒకలెక్కే కాదన్నట్లుగా కొట్టిపారేశాను.

ఇక ఈ నవలలో బాల్యంలో చిరిగిన నిక్కరు చూసి నవ్విన వెకిలి చూపుల నుంచే, వ్యవస్థను ప్రశ్నించే చూపు పుడుతుందని రచయిత కాలువ మల్లయ్య చాలా సహజంగా చిత్రించారు. మార్క్సిజం నుంచి అంబేద్కరిజం వైపు సాగిన, సాగుతున్న లాల్ నీల్ ఐక్యత కోసం సాగుతున్న బిక్షమయ్య ప్రయాణం కేవలం సిద్ధాంత మార్పు కాదు, అది ఆత్మగౌరవ అన్వేషణ. కులం అనే కంచెను విప్లవం అనే గొడ్డలితో ఎలా నరకాలో బిక్షమయ్య జీవితం చూపిస్తుంది. బిక్షమయ్య 'అజాతశత్రువు' కాదు.. ఆయనో 'అజాత యుద్ధవీరుడు'. ముందే చెప్పినట్లుగా శత్రువు లేనివాడు బతకనేర్చినవాడు మాత్రమే అనే ఆయన సిద్ధాంతం, సమాజంలో తిరుగుబాటు జెండాను ఎప్పుడూ రెపరెపలాడిస్తూనే ఉంటుంది. సమాజం కోసం, సామాజిక న్యాయం, హక్కుల కోసం, సమానత్వం కోసం, ఐక్యత కోసం కోసం తపించే ప్రతి ఒక్కరూ తమ గుండెల్లో దాచుకోవాల్సిన పుస్తకం ఇది.


- దామెర రాజేందర్ (దారా)

# 'గులాంగిరి' సమాజ నిర్మాణానికి పునాది



చరిత్రలో కొందరు మహానుభావులు వ్యవస్థలను సవాలు చేయడానికి పుడతారు. మహాత్మా జ్యోతిరావు పూలే అలాంటి మహాయోధుడు. 1827 ఏప్రిల్ 11న పుణేలో తోటమాలి కుటుంబంలో జన్మించి పేదరికాన్ని, కులవివక్షను ఎదుర్కొంటూ విద్యనభ్యసించారు. స్కాటిష్ మిషన్ పాఠశాలలో థామస్ పెయిన్ రాసిన 'రైట్స్ ఆఫ్ మ్యాన్' చదివిన రోజు ఆయన మనసులో ఒక విప్లవం మొదలైంది. ఒక పెళ్ళిలో కుల వివక్షకు గురైన అవమానం ఆయనను యోధుడిగా మార్చింది. ఆ నొప్పి వ్యక్తిగతం కాదు, కోట్లాది మంది జీవితాల వేదన అని గ్రహించారు. 1848లో సావిత్రిబాయి పూలేతో కలిసి పుణేలో శూద్రులు, అతిశూద్రుల కోసం మొట్టమొదటి పాఠశాల స్థాపించారు. సమాజం రాళ్ళు విసిరింది, చెత్త పోసింది, బెదిరించింది కానీ, పూలే, సావిత్రిబాయి మొక్కవోని ధైర్యంతో పాఠశాల వైపే నడిచారు. ఆ అడుగే భారత స్త్రీ విద్యా విప్లవానికి తొలి మెట్టు. 1873లో సత్యశోధక సమాజం నెలకొల్పి పురోహిత మధ్యవర్తిత్వం లేని వివాహాలు, సామూహిక కుల భోజనాలు ప్రవేశపెట్టారు. తన ఇంటి బావిని అస్పృశ్యులకు తెరిచారు. ఇది ఒక సామాజిక విప్లవం. 1888లో ప్రజలు స్వచ్ఛందంగా 'మహాత్మా' బిరుదు ఇచ్చారు.పూలే జీవితం ఒక పుస్తకం కాదు, అది జ్వలించే దీపం, ఈనాటికీ వెలుతురిస్తున్న జ్యోతి.

1873 జూన్ 1న మరాఠీలో ప్రచురితమైన 'గులాంగిరి' కేవలం పుస్తకం కాదు, అది శతాబ్దాలుగా అనుభవిస్తున్న వ్యథాభరిత మౌనాన్ని బద్దలుకొట్టిన సింహగర్జన. అమెరికన్ దాస్య వ్యతిరేకవాదులకు అంకితమిచ్చిన ఈ గ్రంథంలో పూలే ఒక సాహసోపేత ప్రశ్న వేశారు.'ఈ దాస్యానికి మూలం ఏమిటి?' సాక్రటీస్ డైలాగ్ శైలిలో పూలే-ధొండిబా సంభాషణ రూపంలో




సాగిన ఈ రచన సామాన్యుల హృదయానికి నేరుగా చేరింది. శూద్రులు బానిసత్వం చేయడానికే జన్మించారని నమ్మే సమాజంలో 'ఇది జీవశాస్త్రపరంగా అసంబద్ధం, ఇది రాజకీయ కుట్ర' అని నిరూపించిన పూలే మాటలు విద్యుత్తు తరంగంలా వ్యాపించాయి.

సత్యశోధక సమాజ కార్యకర్తలు ఈ గ్రంథాన్ని గ్రామ గ్రామాన చదివి వినిపించారు. నిరక్షరాస్యులైన రైతులు కూడా. 'మా బాధకు మా పూర్వజన్మ కారణం కాదు, ఇది మనుషులు చేసిన అన్యాయం' అని గ్రహించారు. ఆ కనువిప్పు వేల కుటుంబాలను మేల్కొల్పింది. బాలికల పాఠశాలలు వ్యతిరేకించిన తండ్రులే తర్వాత తమ ఆడపిల్లలను చదివించారు. ఇదే గులాంగిరి విప్లవం. ఒక పుస్తకం సమాజాన్ని మార్చగలదా? అనే ప్రశ్నకు గులాంగిరి అవును, శాశ్వతంగా మార్చగలదు అనే జవాబు నిచ్చింది.

'గులాంగిరి' అతి పెద్ద విప్లవం. 'మీరు శూద్రులు కాదు, మీరు ఈ భూమికి అసలు వారసులు' అని చెప్పడం. శతాబ్దాల పాటు తమ దారిద్ర్యానికి, అవమానాలకు తమ పూర్వజన్మ పాపమే కారణమని నమ్మిన కోట్లాది మంది ఆత్మలు ఈ సందేశంతో మేల్కొన్నాయి. మహిళలు సావిత్రిబాయి స్ఫూర్తితో విద్యకు, స్వేచ్ఛ హక్కు తమకూ ఉందని గుర్తించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 (సమానత్వం), ఆర్టికల్ 15 (వివక్ష నిషేధం), ఆర్టికల్ 17 (అంటరానితనం రద్దు) పూలే నాటిన విత్తనాలే. పూలే దళిత,బహుజన ఉద్యమాలకు శాశ్వత పునాది వేశారు. రిజర్వేషన్లు, ప్రభుత్వ పాఠశాలలు, మహిళా విద్యావ్యాప్తి ఇవన్నీ గులాంగిరి వెలిగించిన దీపం వెలుగులే. అంతర్జాతీయంగా చూస్తే, ఫ్రెడరిక్ డగ్లస్, మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ చేసిన పోరాటాలకు సమాంతరంగా పూలే భారతదేశంలో అట్టడుగు వర్గాల గళానికి గొంతు ఇచ్చారు. నేటి భారతదేశంలో గులాంగిరి సందేశం మరింత ప్రకాశిస్తోంది.

'సబ్‌కాసాథ్, సబ్‌కావికాస్' లక్ష్యం పూలే ఆదర్శాలతో అనుసంధానమై ఉంది. కానీ ఇది పాలసీలతో పాటు ప్రజల స్వచ్ఛంద భాగస్వామ్యం ఉండాలి. హృదయాల్లో సమానత్వ సమాజం అనే భావన రావాలి. రాజ్యాంగం సమానత్వ హామీ ఇచ్చింది. అన్యాయాలను, వివక్షలను, అసమానతలను రాజ్యాంగ స్ఫూర్తితో ఎదుర్కోవడమే నేటి పూలే మార్గం. ఫ్రాన్స్ విప్లవం 'స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం' నినదించినట్లు, పూలే 150 సంవత్సరాల క్రితమే 'విద్య, ఐక్యత, సమానత్వం' అనే మూడు ఆయుధాలు భారత సమాజానికి అందించారు. గులాంగిరి గొలుసులు తెంచి, సమానత్వ,న్యాయబద్ధ భారత నిర్మాణానికి ప్రతి హృదయం సంకల్పించాలి. అదే మహాత్మా పూలేకు మనం అర్పించే నిజమైన నివాళి

- గిలకత్తుల వెంకటరమణ గౌడ్
9866878769

# మాండలిక సంతకం యశోదారెడ్డి



తెలుగు సాహిత్యంలో డా.పాకాల యశోదారెడ్డిది చెరగని సంతకం. ఆమె గొప్ప కథా,నాటక రచయిత్రి.కవయిత్రిగా, పరిశోధకులుగా, అనువాద కులుగా తెలుగు సాహిత్యంలో ఆమె విశేష కృషి చేశారు. తెలుగు సాహిత్య వికాసం,సాంస్కృతిక వైభవంతో పాటు తెలంగాణ మాండలికసోయి, పరిరక్షణకు ఎంతగానో కృషి చేశారు. సాంప్రదాయ సాహిత్య విమర్శలోనూ సహజమైన జానపదంలోనూ రచనలు చేసిన సవ్యసాచి. పాకాల యశోదారెడ్డి ఆగస్టు 8,1929న తెలంగాణలోని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని మిదినేపల్లిలో పుట్టింది. పుట్టిన నెలకే తల్లికి దూరమైన యశోదారెడ్డి ఇంటా బయటా అనుభవించిన నిరాదరణ ..లోకం మాటలు..తనవల్లే తల్లి పోయిందనే బాధ కలిగి, దాన్ని 'గంగరేగిచెట్టు'కథలో రాసి నిక్షిప్తం చేసింది.

పాకాల యశోదారెడ్డి కథలు తెలంగాణ సాంస్కృతిక విశిష్టతను, భాషా సౌరభాన్ని చాటిచెప్పే ఆణిముత్యాలు. తెలంగాణ మాండలికం, నుడికారం ఆమె సొంతం. ఆకాశవాణిలో తెలంగాణ యాసలో ప్రసంగించిన తొలి రచయిత్రిగా, మా ఊరి ముచ్చట్లు, ఎచ్చమ్మ కథలు వంటి రచనల ద్వారా తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిపోయారు. 1973లో 'మా ఊరి ముచ్చట్లు', తెలంగాణ గ్రామీణ వాతావరణాన్ని, యాసను ప్రతిబింబించే అద్భుతమైన కథా సంపుటి తెచ్చారు. 1999లో 'ఎచ్చమ్మ కథలు' పల్లెటూరి జీవితాల నేపథ్యంలో సాగే కథలు వచ్చాయి. 2000లో 'ధర్మశాల' తెలంగాణ మాండలికంలో సాగే మరో కథా సంపుటి ప్రచురించారు. అట్లాగే కవిత్వం,సాహిత్య రచనలలో 'ఉగాదికి ఉయ్యాల' కవితా సంపుటి, 'భావిక' కవితా సంపుటి రచించారు.ఇక పరిశోధన, విమర్శలో 'ద్విపద వాఙ్మయం'పేరున ప్రాచీన సాహిత్యంపై పరిశోధనాత్మక రచన,'ప్రబంధ వాఙ్మయం'లో భాగవత సుధ నారదీయం సాహిత్య విశ్లేషణలు చేశారు. భారతీయ చిత్రకళ అనువాదంలో హిందీ కవయిత్రులు సంకలనం కూడా తీసుకొచ్చిన గొప్ప రచయిత్రి ఆమె.

యశోదమ్మ బాల్యం చాలా కష్టంగా సాగింది. ఆడపిల్లలకు చదువు అవసరం లేదనే రోజులు. కానీ అదే రోజుల్లో ఆడపిల్లలకు చదువు రావాలని, దాంతోనే సమాజాభివృద్ధి జరుగుతుందని భావించి నారాయణ గూడలో మాడపాటి హన్మంతరావు ఒక బాలికల పాఠశాలను నెలకొల్పారు. అప్పటి హైదరాబాద్ నగర కోత్వాల్ పోలీస్ కమీషనర్ రాజబహద్దూర్ వెంకట్రామిరెడ్డి పల్లెల నుండి వచ్చే బాలికలకు వసతిగృహం ఏర్పాటు చేయడం గొప్ప విప్లవాత్మక చర్య. ఆయన బిజినేపల్లి వచ్చినప్పుడు యశోదారెడ్డి గురించి విని,ఆమెలోని తెలివితేటలను,విద్యాసక్తిని గ్రహించి హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. ఆ తర్వాత క్రమంగా ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 1957లో ఎం.ఏ., తెలుగు ,సంస్కృతం ఉత్తమ శ్రేణిలో పాసయ్యారు. యూనివర్సిటీ అకడమిక్ కౌన్సిల్ మెంబర్‌గా, కేంద్ర సాహిత్య అకాడమీ మెంబర్‌గా, అధికార భాషాసంఘం అధ్యక్షురాలిగా అనేక స్థాయిలో పనిచేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలోనే 'తెలుగులో హరివంశాలు'అను అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పొందింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షురాలుగా కూడా పనిచేసిన యశోదారెడ్డి డాక్టర్ ఎం.కులశేఖర రావుతో కలిసి 'కావ్యానుశీలనం', ఆళ్వార్‌స్వామి, సి.నారాయణ రెడ్డిలతో కలిసి 'చిరు గజ్జెలు'తీసుకొచ్చారు. యశోదా రెడ్డి పారిజాతాపహరణం, ఉత్తర హరివంశం, తెలుగు సామెతలు, ఆంధ్ర క్రియా స్వరూపమణి దీపిక మొదలగు పుస్తకాలకు సంపాద కత్వం వహించి, విలువైన పీఠికలను రాసి, వెలువరించింది. భారతదేశంలో స్త్రీ స్థానం, పాత్రను లోతుల్లోకి పోయి సంప్రదాయ దృక్కోణం, ఆధునిక దృక్కోణాలనుండి విశ్లేషించారు.యశోదారెడ్డి కథల్లో వస్తువు, కథనం, కథనశైలి,సంభాషణల సంగతులు అన్నీ విలక్షణమే. లోతైన పాండిత్యం, సంస్కృతంపై ఆధి పత్యం, మాండలికంపై సోయి..వెరసి.. 'తెలంగాణ సాహిత్య దర్వాజా' యశోదారెడ్డి కృషి.. సేవలు శ్లాఘనీయం.



- డా.టి. రాధాకృష్ణమాచార్యులు
9849305871

# ధర్మపురికి రా.. అభివృద్ధి ఏమిటో చూపిస్తా

- నేరేళ్లకు వస్తా కేటీఆర్.. దళితులపై జరిగిన దాడికి సమాధానం చెప్పాలి
- గుంట నక్కలు మీరే
- ప్రజా సమస్యలపై సింహాలా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- బీ ఆర్ ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావులపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఫైర్



జగిత్యాల , ఏప్రిల్ 19: ( మనం ప్రతినిధి ): బీఆర్ఎస్ పార్టీ జగిత్యాలలో నిర్వహిస్తున్న సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు జగిత్యాల వచ్చిన మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన ఆరోపణలపై రాష్ట్ర సాంఘిక సంఘటన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఫైర్ అయ్యారు. తాను ధర్మపురి నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపణ చేస్తున్నారని అభివృద్ధి అంటే ఏమిటి చూపిస్తా ధర్మపురి రావాలని కేటీఆర్ కు మంత్రి సవాల్ విసిరారు. తాను త్వరలోనే సిరిసిల్లకు వస్తానని నేరెళ్ల దళితులపై జరిగిన దాడి పై ప్రశ్నిస్తానని దీనికి అప్పుడు అధికారంలో ఉన్న కేటీఆర్ సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు.మాజీ మంత్రి కేటీఆర్ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారికి గౌరవం ఇచ్చి మాట్లాడాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ సూచించారు. ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి మంత్రి అడ్లూరి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అడ్డగోలుగా, అక్రమంగా, అవినీతి ద్వారా డబ్బులు సంపాదించి జగిత్యాల జైత్రయాత్ర పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. 2018లో కొండగట్టు ఘాట్ రోడ్ లో జరిగిన ప్రమాదంలో 60 మంది మరణిస్తే ముఖ్యమంత్రి హోదాలో ఉన్న కేసీఆర్ బాధితులను పరామర్శించలేదని మంత్రి అడ్లూరి విమర్శించారు. రెండు సంవత్సరాల నాలుగు నెలల క్రితం ఏర్పడిన ప్రజా ప్రభుత్వంపై బావ, బావమరుదులు గుంట నక్కల్లా తయారై విషం కక్కుతున్నారని మంత్రి మండిపడ్డారు. ప్రజాస్వామ్య బద్ధంగా, రాజ్యాంగం ప్రకారం ఎన్నికైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఏకవచనంతో సంభోదిస్తున్నారని మరో మారు రేవంత్ రెడ్డి గారిని ఇలా సంబోధిస్తే ఊరుకునేది లేదని మంత్రి హెచ్చరించారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్న సమయంలో ప్రతిపక్ష హోదాలో ఉన్న జానారెడ్డి, మల్లు భట్టి విక్రమార్క ఇలాగే ప్రవర్తించారా అని మంత్రి ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తప్పుడు ఆరోపణలు చేసి కాంగ్రెస్ పార్టీని, ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని కేటీఆర్, హరీష్ రావులు ప్రయత్నం చేస్తున్నారని మంత్రి ఆరోపించారు. 2023 ఎన్నికల్లో ఓటమి తర్వాత కేటీఆర్, హరీష్ రావులు ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు వీరిని విశ్వసించడం లేదని మంత్రి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో, పంచాయతీ ఎన్నికల్లో, ఉప ఎన్నికల్లో ఓటమి చెందారని వరుస ఓటములు తట్టుకోలేక ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మంత్రి అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించుకుంటూ రేవంత్ రెడ్డి గారు సింహంలా ముందుకు సాగుతున్నారని అన్నారు. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ బిల్లుపై దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని గొంతెత్తిన నాయకులు రేవంత్ రెడ్డి అని మంత్రి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సాంఘీక సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్ ఏనాడు ఆసంక్షేమం గురించి పట్టించుకోలేదని మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సంక్షేమ వసతి గృహాలకు ఒకదానికి కొప్పుల పక్కా భవనం నిర్మించలేదని మంత్రి ఆరోపించారు. జగిత్యాలలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే సభలో 10 ఏళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఏం చేశారనే వివరణ ఇవ్వాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు.

## జగిత్యాల లోప్రతి ఆదివారం అంబేద్కర్ స్మృతి

- పాల్గొన్నన్యాయవాది బాలసుబ్రమణ్యం



జగిత్యాల ఏప్రిల్ 19(మనం న్యూస్): జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రతి ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యుడు, డిక్కి జిల్లా కో - ఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి గత 33 సంవత్సరాలుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్న ఎస్పీ బాలసుబ్రమణ్యం న్యాయవాది పూలమాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, సామాజిక న్యాయం, సంస్కరణలలో వారి ఆశయాలను, ఆలోచనలను, ఆదర్శాల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందడంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ, అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం శక్తివంతంగా ఉండి పరిపాలనలో బడుగు బలహీన వర్గాల హక్కులు, న్యాయం దక్కడంలో సజీవంగా ఉందని పేర్కొన్నారు, మహిళా బిల్లు కోసం తృణప్రాయంగా తన మంత్రి పదవికి రాజీనామా చేసిన గొప్ప విలువైన మానవ వనరు అని అన్నారు. ప్రపంచంలో కీర్తింపబడు గొప్ప మేధావి అని అన్నారు, కార్యక్రమ నిర్వాహకులు నల్ల శ్యామ్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తక్కళ్ళ దేవయ్య మట్టిపూలు పత్రిక సంపాదకులు, ఆనంతుల కాంతారావు తెలంగాణ శక్తి ఎడిటర్, కాయితి శ్రీనివాస్ జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు,చిత్తారి ప్రభాకర్ మాల మహానాడు అఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు,న్యాయవాదులు రాగం రమేష్, బిరుదుల లక్ష్మణ్, శశివరన్, ముద్దమల్ల ఆనంద్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షులు జిల్లా దళిత క్రిస్టియన్ అసోసియేషన్, సుంకరిపల్లి అశోక్,బొట్ల విజయ్ రతన్, రుద్ర మనోహర్, బొల్లం ప్రభాకర్, దాసరి ప్రవీణ్, దాసండ్ల కమలాకర్, చెనల్ల సుమన్ దుమాల గంగాధర్ జిల్లా దళిత సంఘాల సీనియర్ నాయకులు, తదితర అంబేద్కర్ వాదులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఆర్వీఎన్ ఎగ్జిబిషన్ థర్డ్ సీజన్ ఘనంగా ప్రారంభం



నిజాంపేట్, ఏప్రిల్ 18 (మనంప్రతినిధి): సెలబ్రిటీ డిజైనర్ రుడావత్ వర్షా నాయక్ ఆధ్వర్యంలో ఆర్వీఎన్ ఎగ్జిబిషన్ థర్డ్ సీజన్ నిజాంపేట్లోని కోలన్ రాఘవరెడ్డి గార్డెన్లో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ జాతీయ గౌరవాధ్యక్షులు, మాజీ మంత్రి బంజారా భీష్మ అమర్ సింగ్ తిలావత్ హాజరై, తమ చేతుల మీదుగా ఎగ్జిబిషన్ను ప్రారంభించారు.ఈ సందర్భంగా తిలావత్ మాట్లాడుతూ, మహిళలను వ్యాపార రంగంలో ప్రోత్సహించడానికి ఇలాంటి ఎగ్జిబిషన్లు ఎంతో దోహదపడతాయని తెలిపారు. బంజారా సమాజానికి చెందిన ఒక మహిళ సెలబ్రిటీ డిజైనర్గా ఎదగడం గర్వకారణమని, అదే సమయంలో ఇతర మహిళలకు అవకాశాలు కల్పించడానికి వర్షా నాయక్ చేపడుతున్న ఈ కార్యక్రమం అభినందనీయమని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా వర్షా నాయక్ను ఆదర్శంగా తీసుకుని బంజారా సమాజంలోని యువత ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర మీడియా సెక్రటరీ తేజావత్ భీముడు నాయక్, జాతీయ యువ నాయకుడు వెంకట్ తిలావత్, ప్రముఖ టీవీ సీరియల్ నటీనటులు మరియు యూట్యూబ్ ఇన్ఫ్లుయెన్సర్లు పాల్గొన్నారు. ఎగ్జిబిషన్లో స్టాల్స్ ఏర్పాటు చేసిన వ్యాపారులు మాట్లాడుతూ, కార్యక్రమం చాలా సమర్థవంతంగా నిర్వహించారని, భవిష్యత్తులో కూడా ఆర్వీఎన్ ఎగ్జిబిషన్ను మరింత విస్తృత స్థాయిలో నిర్వహించాలని ఆకాంక్షించారు.

## ప్రమాదాలు జరిగితే బాధ్యులు ఎవరు...?

- మైనర్ల వాహన డ్రైవింగ్పై చర్యలేవి...?
- పోలీసుల హెచ్చరికను పెడచెవిన పెడుతున్నయువత, మైనర్లు..!





జమ్మికుంట, ఏప్రిల్ 19 (మనం న్యూస్): మైనర్లు వాహనాలు నడిపితే ఉపేక్షించే ప్రసక్తే లేదని, వాహనాలను నడిపే మైనర్లను గుర్తించి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహిస్తామని, ప్రమాదాలు చోటు చేసుకుంటే వాహన యజమానిపై కేసులు నమోదు చేస్తామని పోలీసు ఉన్నతాధికారులు పలుమార్లు హెచ్చరించినప్పటికీ వాహనాలు నడిపే మైనర్లతో పాటు వారి తల్లి దండ్రులలో మార్పు రాకపోవడం విస్మయాన్ని కలిగిస్తుంది. తల్లిదండ్రుల అతిగారాభమో, పోలీస్ శాఖ అధికారులు, పాఠశాలల యాజమాన్యం అలసత్వమో తెలియదు కాని జమ్మికుంట పట్టణంలో పలువురు మైనర్ విద్యార్థులు తాము వెళ్లే పాఠశాలకు ద్విచక్ర వాహనాలను నడుపుకుంటూ వెళ్లడమే కాకుండా ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడుపుతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. వారు పాఠశాలకు ద్విచక్ర వాహనం నడుపుకుంటూ వెళ్లేది ప్రధాన రహదారుల గుండా అయినప్పటికీ పోలీసు అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. పాఠశాలలకు వేసవి సెలవుల నేపథ్యంలో రహదారులపై మైనర్ విద్యార్థులు వాహనాలను ఎక్కువగా నడిపే అవకాశం ఉంటుంది. ఈ మధ్యకాలంలో ఎక్కువగా మైనర్లు వాహనాలు నడుపుతూ రహదారుల వెంట వెళ్తున్న వారిని ఢీ కొట్టిన సందర్భాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. గత కొన్ని రోజుల క్రితం ఎనిమిదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థి తన స్నేహితుడితో కలిసి ద్విచక్ర వాహనంపై వచ్చిన సమయంలో ఒక జర్నలిస్టునే ఢీకొట్టాడంటే తృటిలో ప్రాణాప్రాయం తప్పింది. గురువారం మధ్యాహ్నం సమయంలో నలుగురు మైనర్లు ఒకే ద్విచక్ర వాహనంపై జమ్మికుంటకు వచ్చి ప్రధాన రహదారి మీదుగా నడుచుకుంటూ వెళుతున్న ఒక వ్యక్తిని ఢీకొట్టడంతో స్థానికులు గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నప్పటికీ వారిని కట్టడి చేయడంలో పోలీస్ అధికారులు సఫలం కాలేకపోతున్నారు. మైనర్లు వాహనం నడపడంపై పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి సారించకపోవడంతో తమను అడిగే వారే లేరని ధైర్యంతో పలువురు విద్యార్థులే ద్విచక్ర వాహనాలను నడుపుకుంటూ పాఠశాలలకు వెళుతున్నారంటే జమ్మికుంటలో పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అనుకొని ప్రమాదాలు సంభవించినప్పుడు పరిస్థితి ఏంటో అది మైనర్ల తల్లిదండ్రులకే తెలియాల్సిన అవసరం ఉంది. రహదారి ప్రమాదాలను నివారించాలంటే అతివేగంగా వాహనా లను నడిపే వారితో పాటు ద్విచక్ర వాహనాలను నడిపే మైనర్లను గుర్తించి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సి లింగ్ నిర్వహిస్తే కొంతలో కొంతైనా మార్పు వచ్చేందుకు అవకాశం ఉంటుంది. ఈ మధ్య జమ్మికుంట పట్టణంలో త్రిబుల్ రైడింగ్ తో పాటు అధిక శబ్దాలను చేసే సైలెన్సర్లను అమర్చుకొని వాహనాలు నడుపుతున్న యువత సంఖ్య ఎక్కువగా కనిపిస్తుంది. ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడ్ తో వెళ్లడమే కాకుండా ఎదురుగా వస్తున్న వాహన దారులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా వారు డ్రైవింగ్ చేస్తున్న తీరుపై పట్టణంలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధిక శబ్దాన్ని ఇచ్చే సైలెన్సర్లను వాడుతున్నప్పటికీ పోలీసులు వాటిని నియంత్రించడంపై దృష్టి సారించకపోవడం పట్ల పట్టణ ప్రజలు తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పందించి పట్టణంలో అతి వేగంగా వెళుతున్న వాహనదారులను, త్రిబుల్ రైడ్ చేసే వారిని, ద్విచక్ర వాహనాలు నడుపుతు న్న మైనర్లను గుర్తించి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తాం: జమ్మికుంట సీఐ రామకృష్ణ గౌడ్ జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ల వాహన డ్రైవింగ్, త్రిబుల్ రైడ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తాం. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహనం స్వాధీనం చేసుకోవడంతోపాటు వాహన యజమాని పై కేసు నమోదు చేస్తాం. ఈ విషయంలో ఎవరిని ఉపేక్షించే ప్రసక్తే లేదు.

## రైతన్నలు ఆందోళన వద్దు...చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

- మంత్రి శ్రీధర్ బాబు కృషితో వేగంగా ధాన్యం కొనుగోళ్లు
- మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న..



మంథని,ఏప్రిల్19 (మనం న్యూస్) అన్నదాతలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న స్పష్టం చేశారు. ఆదివారం మంథని వ్యవసాయ మార్కెట్ యార్డ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని వెంకన్న కొనియాడారు.రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మంత్రి ఇప్పటికే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని, కలెక్టర్ ఆధ్వర్యంలో కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో మిల్లుల వద్ద తరుగు పేరుతో జరిగిన దోపిడీకి ఈ ప్రభుత్వం అడ్డుకట్ట వేసిందని, మిల్లుల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఊరటనిచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుంటే,ఓర్వలేక ప్రతిపక్షాలు అర్థం లేని విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమం కోసం పెట్టుబడి సహాయం,రైతు బీమా వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. సోమవారం కాటారంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభకు మంథని నియోజకవర్గం నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ విలేకరులసమావేశంలోమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముస్కుల ప్రశాంత్ రెడ్డి,డైరెక్టర్లు మంథని సదానందం, కనబోయిన ఓదెలు, ఎండీ అంకుస్,రేగల్ల రామ్మోహన్ రావు, ఉదరి శంకర్,రావికంటి వెంకటేష్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీపతి భనయ్య, కాంగ్రెస్ పార్టీ ౨ ముబ్బ తిరుపతి, గొల్లపల్లి శ్రీనివాస్, అక్కపాక సదయ్య, రైతులుశీలం.సత్య నారాయణ రెడ్డి బొట్ల సత్తయ్య, శీలం రాజిరెడ్డి,బొడ్డురాధా, బందెలశ్రీనివాస్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మిక సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరపాలి



మంథని, ఏప్రిల్19 (మనం న్యూస్): ఆర్టీసీ కార్మిక సంఘాలతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ డిమాండ్ చేశారు.ఆదివారంస్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మంథనిలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి మంథనిలోని అన్ని కార్మిక సంఘాలను ఆహ్వానించారు.ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన మహాలక్ష్మి స్కీంను ఆర్టీసీ కార్మికులు విజయవంతం చేస్తున్నారని,ఈ క్రమంలో వారు అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటున్నారన్నారు.కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనేపరిష్కరించాలని ఆయన కోరారు.సమ్మె కార్మికుల హక్కు అని,దానిని నిర్వీర్యం చేసే చర్యలు ప్రభుత్వం విడనాడాలని అన్నారు.విద్యుత్ బస్సుల పేరుతో కార్మికులను ఇతర రీజియన్లకు పంపే చర్యలను మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఆర్టీసీ కార్మికుల ఉద్యమానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గొర్రెంకల సురేష్,కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగన్న,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి వేల్పుల సురేష్,కార్మిక సంఘం నాయకులు సర్వర్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష ప్రశాంతం


జగిత్యాల, ఏప్రిల్ 19(మనం న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ మోడల్ స్కూల్లో 6వ తరగతి నుండి 10వ తరగతుల్లో అడ్మిషన్ల కొరకు నిర్వహించిన ప్రవేశ పరీక్ష (ఎంట్రన్స్ టెస్టు)లో జగిత్యాల జిల్లాలో మొత్తం 2,972 విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా (14) పరీక్ష కేంద్రాలో ఆదివారం రోజున పరీక్ష నిర్వహించడం జరిగింది. మొత్తంగా హాజరు శాతం 90.8% గా నమోదయింది. 273 మంది గైర్హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగ( 14 )సెంటర్లలో నిర్వహించినటువంటి పరీక్షలు ప్రశాంతంగా, పగడ్బందీగా జరిగినవి .ఇట్టి పరీక్షల కేంద్రాల పర్యవేక్షణలో భాగంగా డిఇఓ కే రాము జగిత్యాల లోని కండ్ల పెల్లి మోడల్ స్కూల్ పాఠశాలను తనిఖీ చేసి పరీక్ష నిర్వాహణ తీరును, విద్యార్థుల హాజరు పట్టిని ,వసతుల ఏర్పాటును పరిశీలించారు.

## యువంష్కు జన్మదిన వేడుకలో పాల్గొన్న ముఖ్య నాయకులు



హైదరాబాద్, ఏప్రిల్ 19(మనంన్యూస్): హైదరాబాద్ జిల్లా ఉప్పల్ ఎన్ ఎస్ ఎల్ బి ప్లాట్ నెంబర్ 503 ఉప్పల్ స్టేడియం దగ్గర లో జాటోత్ సుగుణ జుమ్మిలాల్ బ్యాంక్ మేనేజర్ పెద్ద కుమారుడు కోడలు జాటోత్ దివ్య నితీష్ ముద్దుల కుమారుడు యువంష్ (త్విషిజి) మొదటి జన్మదిన వేడుకలలో ఘనంగా నిర్వహించడం జరిగింది . జన్మదిన వేడుకలలో ముఖ్య నాయకులు బంధుమిత్రులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన లంబాడీల ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, పోరిక సుజాత గులాబ్ సింగ్, వనిత రవి నాథ్, ధన్ రాజ్ నాథ్, కోర్ర భారతి ధరమ్ సింగ్, నాగార్జున, లత వెంకటేష్, రామకృష్ణ, జయశ్రీ చిట్టి, భారతి చంద్రశేఖర్, పోరిక సునీత వేణు, ఉదయ్ శ్రీ గోపి సింగ్ రైల్వే డిపార్ట్మెంట్, రాంజీ నాయక్, సుశీల తిరుపతి నాయక్, రాజేశ్వరి బాలాజీ, జాటోత్ సమ్మయ్య నాయక్, పార్వతి, సరస్వతి, భీమా నాయక్, అమెరికా నుండి పోరిక రజిత సమ్మయ్య నాయక్, రాజస్థాన్ నుండి ప్రణీత సర్దార్ సింగ్ శుభాకాంక్షలు తెలిపారు. వివిధ కుల సంఘాల నాయకులు, వివిధ ఉద్యోగస్తులు, రాజకీయ నాయకులు బంధుమిత్రులు జన్మదిన వేడుకలలో పాల్గొని యువంష్ కు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## సభను విజయవంతం చేయాలి



పెద్దపల్లి, మనంప్రతినిధి: చంద్రశేఖర్ రావు నేడు సాయంత్రం జగిత్యాలలో నిర్వహించబడే ప్రజా సభకు, పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ కార్యకర్తలు, నాయకులు, యువకులు, మహిళలు, అభిమానులు అందరూ భారీగా హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.జగిత్యాలలో జరిగే ఈ సభను విజయవంతం చేసి, దాన్ని జగిత్యాల జైత్రయాత్ర గా మార్చాలని, రాబోయే ఎన్నికల సంగ్రామానికి ఇది నాంది కావాలని ఆయన పేర్కొన్నారు. అదే రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాటారంలో సభ ఏర్పాటు చేయడం శోచనీయమని ఆయన విమర్శించారు. ఒకే రోజు పూర్వ కరీంనగర్ జిల్లాలో రెండు సభలు నిర్వహించడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని అన్నారు. ప్రజలకు వాస్తవాలు చేరనీయకుండా తప్పుడు ప్రచారం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, అనేక హామీలు ఇప్పటివరకు అమలు కాలేదని, ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. మళ్లీ అదే విధంగా ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమే ఈ సభల ద్వారా జరుగుతోందని అన్నారు. తెలంగాణ ప్రజలు నిజం-అబద్ధం తేడాను ఇప్పటికే గ్రహించారని, బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున జగిత్యాల సభకు తరలివచ్చి తమ ఐక్యతను చాటాలని, కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ ప్రమాణాలు, మోసపు హామీలను బహిర్గతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పెద్దపల్లి బిఆర్ఎస్ పట్టణ మండల నాయకులు హాజరయ్యారు.

## ప్రకాష్ రాజ్ వాక్యాల్ని ఖండించిన భారత్ సురక్ష సమితి

జగిత్యాల ఏప్రిల్ 19(మనం న్యూస్): ఇటీవల ఒక కార్యక్రమంలో ప్రసంగిస్తూ ప్రకాష్ రాజ్ అనే సినీ నటుడు మతం మారిన క్రైస్తవుడు ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది దైవంగా పూజించే శ్రీరాముడిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సహించలేనిదని, శ్రీరాముడు ఉత్తర భారతదేశానికి చెందిన వాడని రావణుడు దక్షిణ భారతదేశానికి చెందిన రాజని రావణుని తోటలోని పండ్లను శ్రీరాముడు దొంగలించడం వల్లనే వీరి మధ్య యుద్ధం జరిగిందని నీచంగా మాట్లాడాడని గతంలో కూడా హిందూ ధర్మం ఈ కార్యక్రమంలో భారత్ సురక్ష సమితి ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం, కార్యదర్శి సింగం గంగాధర్, ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు, 22వ వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మి, నరేందుల శ్రీనివాస్, నాయిని సంజీవరావు, దొనకంటి రాజేశ్వరరావు, కొత్తకొండ బాలన్న, భాశెట్టి దుబ్బరాజం, సిరిపురం గంగారం తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి ఓపెన్ స్కూల్ ఎస్ఎస్సి ఇంటర్ పరీక్షలు

- పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం
- డిఇఓ రమేష్ కుమార్



ఉమ్మడి మహబూబ్ నగర్ ఏప్రిల్ 29 (మనం బ్యూరో): తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (ఖీఖిఖీ) ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎస్ఎస్సి (పదో తరగతి) ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు నాగర్ కర్నూల్ జిల్లాలో ఏప్రిల్ 20వ. తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ పరీక్షలు ఏప్రిల్ 27వ. తేదీ వరకు కొనసాగనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఆదివారం డిఈఓ రమేష్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా పరీక్షల వివరాలను వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా మండలం విద్యాధికారులు ఇతర శాఖల అధికారుల సమన్వయంతో పనిచేయాలని డిఈఓ ఆదేశించారు. ముఖ్యంగా పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, శుభ్రత వంటి మౌలిక సదుపాయాలను సమృద్ధిగా ఏర్పాటు చేసినట్లు వివరించారు. పరీక్షల సమయాల విషయానికి వస్తే, ఓపెన్ స్కూల్ పదో తరగతి పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిర్వహించబడతాయి. ఇంటర్మీడియట్ పరీక్షలు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు కొనసాగుతాయని తెలిపారు. విద్యార్థులు కనీసం పరీక్ష ప్రారంభానికి అరగంట ముందుగా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ఆలస్యంగా వచ్చే వారికి ప్రవేశం ఉండదని డిఇఓ స్పష్టం చేశారు. జిల్లాలోని నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట పట్టణ కేంద్రాల్లో మొత్తం 11 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రతి కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లను నియమించి పర్యవేక్షణను కట్టుదిట్టం చేశామన్నారు. పరీక్షలు పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు ప్రత్యేక స్క్వాడ్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లను కూడా ఏర్పాటు చేసినట్లు డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. ఈ ఏడాది జిల్లావ్యాప్తంగా ఓపెన్ స్కూల్ ఎస్ఎస్సి పరీక్షలకు మొత్తం 492 మంది విద్యార్థులు హాజరుకానుండగా, ఇంటర్మీడియట్ పరీక్షలకు 1097 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నరాన్నరు. వీరందరికీ హాల్ టికెట్లు ఇప్పటికే జారీ చేయబడినట్లు, విద్యార్థులు తప్పనిసరిగా హాల్ టికెట్తో పాటు గుర్తింపు కార్డును తీసుకురావాలని డిఇఓ సూచించారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ ఫోన్లకు అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. అలాగే కాపీ కేసులను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) సౌకర్యాలను ప్రతి కేంద్రంలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సౌకర్యాలను సమృద్ధిగా కల్పించామని స్పష్టం చేశారు.

అవసరమైతే వైద్య సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీఈవో విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా ఉండాలన్నారు. అదేవిదంగా సమయపాలన పాటించాలని, ప్రశ్నపత్రాన్ని జాగ్రత్తగా చదివి సమాధానాలు రాయాలని సూచించారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రాలకు తీసుకురావద్దని హెచ్చరించారు. మొత్తానికి, నాగర్ కర్నూల్ జిల్లాలో ఖీఖిఖీ పరీక్షలు సజావుగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ అన్ని విధాలుగా సిద్ధమైందని అధికారులు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని డిఇఓ రమేష్ కుమార్ ఆకాంక్షించారు.

## సేవకు ప్రతిరూపం ఆర్యవైశ్య మహాసభ అమరవాది లక్ష్మీ నారాయణ



గజ్వేల్, ఏప్రిల్19(మనంన్యూస్)ః సేవకు ప్రతిరూపం ఆర్యవైశ్య మహాసభలు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం నాడు గజ్వేల్ పట్టణానికి వచ్చిన సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ పట్టణ,మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు అండగా ఆర్యవైశ్య మహాసభ ఉంటుందని, ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి,నాచారం దేవస్థానం డైరెక్టర్,ఆర్యవైశ్య మహాసభ మండల అద్యక్షులు జగ్గాయగారి శేఖర్,పట్టణ అధ్యక్షులు అత్తెల్లి శ్రీనివాస్,గోలి సంతోష్,మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికై మొదటిసారి గజ్వేల్ వచ్చిన సందర్భంగా వారికి చిరు సన్మానం చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గంప శ్రీనివాస్,అయిత రత్నాకర్,జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు,జిల్లా ప్రధాన కార్యదర్శి సముద్రాల హరినాథ్, నవీన్ కుమార్,కొమరవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్లు మహంకాళి శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్, కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు సిద్ధి బిక్షపతి, అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షులు గంగిశెట్టి వెంకటేశం, కొమరవెల్లి శంకరయ్య, సూర ఆంజనేయులు,ఉప్పల కృష్ణమూర్తి,ఉమేష్,కైలాస ప్రశాంత్, కాశీనాథ్, నేతి సంతోష్ , ప్రసాద్,నితీష్, సంతోష్,ఆర్యవైశ్య నాయకులు,యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సింహాచలం అప్పన్న స్వామిని దర్శించుకున్న హోం మంత్రి అనిత

- చందనోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి
- అధికారులకు పలు సూచనలు చేసిన మంత్రి



సింహాచలం ఏప్రిల్ 19 మనం న్యూస్ సింహాచలం సింహాద్రి అప్పన్న స్వామిని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆమెకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం పండితులు వేద ఆశీర్వచనం అందించారు. రేపు జరిగే అప్పన్న స్వామివారి చందనోత్సవం నేపథ్యంలో సింహగిరిపై ఏర్పాట్లను హోం మంత్రి అనిత పరిశీలించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలంటూ అధికారులకు పలు సూచనలు చేశారు. మౌలిక వసతులు, పార్కింగ్ ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు ఆలయం వద్ద సిద్ధంగా ఉండాలని సూచించారు. ఏర్పాటు పరిశీలనలో ఎండోమెంట్ కమిషనర్ రామచంద్ర మోహన్, సింహాచలం ఆలయ ఈవో వెంకటరావు, డీసీపీ 2 మేరీ ప్రశాంతి తదితర అధికారులు పాల్గొన్నారు. గత ఏడాది చందనోత్సవానికి సుమారు 1.20 లక్షల మంది భక్తులు హాజరుకాగా, ఈ సంవత్సరం దాదాపు 2 లక్షల మంది వచ్చే అవకాశముందని అంచనా వేస్తున్నామన్నారు. తెల్లవారుజామున 3 గంటల నుంచే స్వామివారి దర్శనాలు ప్రారంభమవుతాయని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం పలు ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు, తాగునీరు, మజ్జిగ వంటి ఏర్పాట్లు చేసినట్లు హోం మంత్రి అనిత వెల్లడించారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లు వ్యతిరేకించడం దుర్మార్గమైన చర్య

- 50% పెంపుతో డీలిమిటేషన్ వల్ల ఎవరికి నష్టం లేదు
- మంత్రి నిమ్మల రామానాయుడు



పాలకొల్లు, ఏప్రిల్ 19,మనం ప్రతినిధి మహిళా రిజర్వేషన్ బిల్లు కాంగ్రెస్ ఇండియా కూటమి పార్టీలు వ్యతిరేకించడం దుర్మార్గమైన చర్యని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు లో ఆదివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజంలో సగభాగం ఉన్న మహిళలు ఆర్థిక, సామాజిక, రంగంలో అభివృద్ధి చెందాలని పీఎం నరేంద్ర మోడీ, ఎన్డీఏ పార్టీలు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని బిల్లు పార్లమెంట్ లో ప్రతిపాదిస్తే దానికి విరుద్ధంగా బిల్లును ఇండియా కూటమి పార్టీలు వ్యతిరేకించి మహిళలకు తీరని ద్రోహం చేసిందని మంత్రి రామానాయుడు అన్నారు. అదేవిధంగా ఎవరికి నష్టం లేని విధంగా 50 శాతం నియోజకవర్గం లు పెంపుతో డీలిమిటేషన్ బిల్లు పెడితే దాన్ని కూడా వ్యతిరేకించడం దారుణమన్నారు. మహిళా సాధికారత కోసం సీఎం చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలు, దీపం పథకం, తల్లికి వందనం, ఉచిత బస్సు పథకం పెట్టిన ఘనత ఉన్నదని చెప్పారు. మహిళా బిల్లులను వ్యతిరేకించిన విపక్షాలు మహిళా ద్రోహులుగా మిగిలిపోతారని రామానాయుడు అన్నారు. అదేవిధంగా ప్రతిపక్ష హోదా కూడా లేని వైసిపి నాయకులు చంపేస్తాం, నరికేస్తాం అని అంటున్నారని అదే అధికారం ఉంటే ఇంకా ఎలా ఉండేదో ఊహించుకోవాలని అటువంటి గొడ్డలి పార్టీ రాజకీయాల్లో ఉండే అర్హత ఉందా అని అన్నారు. తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ మహిళలకు రాజకీయాల్లో గౌరవప్రదమైన స్థానం ఇవ్వాలని 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఎన్డీఏ కూటమి ప్రవేశపెడితే స్వలాభం కోసం ఇండియా కూటమి దాని వ్యతిరేకించిన దుశ్చర్య ను పూర్తిగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఉత్తర, దక్షిణ భారతదేశంలో తగాదాలు పెట్టిందుకు కాంగ్రెస్ కుట్ర పన్నుతోందని విమర్శించారు. జిల్లా టిడిపి అధ్యక్షులు మంతెన రామరాజు మాట్లాడుతూ మహిళలు రాజకీయాల్లో ఎక్కువమంది వస్తే తన ఉనికి కోల్పోతామని భయంతోటే మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఇండియా కూటమి వ్యతిరేకంగా ఓటు వేశారని అన్నారు. రాబోయే కాలంలో ఈ బిల్లు కచ్చితంగా విజయం సాధిస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, పి చంద్రమౌళి, బాబ్జి, పొత్తూరు రామరాజు, ఏఎంసి చైర్మన్ కోడి విజయభాస్కర్, టిడిపి నాయకులు కర్నెన గవురు నాయుడు, పెచ్చెట్టి బాబు, జీవి, పెన్మెత్స రాంబద్ర రాజు, ఇంటి శ్రీరాముడు, బోనం నాని, పి రజిని కుమార్, మామిడి శెట్టి పెద్దిరాజు,కామిశెట్టి అయ్యప నాయుడు,కడలి గోపి, ఎల్లపు లోకేష్, మీసాల రామచంద్రరావు, చెరుకూరి అంజిబాబు, కోటి రాంబాబు, పీతల శ్రీనివాస్, పాల్గొన్నారు.




# కేంద్ర మంత్రి చొరవతో కేంద్ర పథకాలు

- కేంద్ర మంత్రి పెమ్మసానికి పలువురు ప్రశంసలు

గుంటూరు, ఏప్రిల్19,(మనం ప్రతినిధి) కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని,ప్రజా అంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న కేంద్ర మంత్రికి ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చొరవతో కేంద్ర ప్రభుత్వ పథకమైన దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన (U & GK) ద్వారా తెనాలి మండలం, బుర్రిపాలెంలోని ఆ.ఉ.్ర కళాశాలలో గత మూడు నెలలుగా అందించిన నైపుణ్య శిక్షణను 105 మంది యువతులు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తో కలిసి కేంద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ ఆ అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను ఆదివారం అందజేశారు.₹ విద్యార్థులకు సహజ సిద్ధంగా ఉన్న కళకు నైపుణ్యాన్ని జోడిస్తే భవిష్యత్తును అందంగా తీర్చిదిద్దుకునే అవకాశం లభిస్తుంది.అలాంటి అవకాశాన్ని అందించిన పెమ్మసాని చంద్రశేఖర్ కి ఈ విద్యార్థులు, వారి కుటుంబాలు ఎప్పటికీ రుణపడి ఉంటాయి. పెమ్మసాని .అందించిన ఈ అవకాశాన్ని మిమ్మల్ని మీరు జీవితంలో నిలబెట్టుకునే పునాదులుగా ఉపయోగించుకోవాలి.జీవితం ఎప్పుడూ ఎత్తుపల్లాలు ఎదురవుతూ ఉంటాయి. వాటిని అధిగమించినప్పుడే జీవితం విలువ తెలుస్తుంది.ఇక్కడ మాట్లాడిన విద్యార్థులను చూస్తుంటే మిమ్మల్ని మీరు ఆవిష్కరించుకోవడానికి చేస్తున్న ప్రయత్నం నిజంగా అభినందనీయం.జీవితంలో వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోండి - డాక్టర్ పెమ్మసాని శ్రీరత్న .ఇక్కడ శిక్షణ ఇచ్చేందుకు కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కో విద్యార్థిని పైన రూ. 72 వేలను ఖర్చు చేస్తుంది.అంటే మీకోసం ఎంతో నైపుణ్యం కలిగిన ప్రొఫెసర్లతో శిక్షణ ఇప్పిస్తున్నారు. ఇలాంటి అవకాశాన్ని జీవితంలో ఎదగడానికి ఉపయోగించుకోండి.ఇక్కడ కేవలం శిక్షణ ఇచ్చి పంపించడమే కాదు, మీరు జీవితంలో ఎదగడానికి ఒక ఉన్నతమైన మార్గాన్ని కూడా అందిస్తోంది.జీవితంలో ఆటుపోట్లు ఎదుర్కొన్న రోజునే భవిష్యత్తులో బలంగా నిలబడతారు. జీవితంలో సెకండ్ ఛాన్స్ అందరికీ రాదు,అలా వచ్చిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు కచ్చితంగా ఉపయోగించుకుంటారని శిస్తున్నాను.విద్యార్థినులు - తల్లిదండ్రులు.నా బిడ్డకు ఉద్యోగం అందించిన పెమ్మసాని గారికి మా కుటుంబం రుణపడి ఉంటుంది - నాగలక్ష్మి, విద్యార్థిని దివ్య తల్లి, కోపల్లె గుడివాడ.నేను,నా భర్త పెద్దగా చదువుకోలేదు నా ఇద్దరు ఆడపిల్లల్ని ఇంటర్ వరకు చదివించుకున్నాను. మా పెద్దమ్మాయి ఇంటర్లో ఫెయిల్ అయితే,కొందరు పెళ్లి చేసేయమన్నారు.నేను అందుకు ఒప్పుకోలేదు నా పిల్లలిద్దరిని చదివించాను.ఇప్పుడు నా బిడ్డల చదువే వారికి దారి చూపిస్తుంది.నా బిడ్డలకు ఉద్యోగం, జీవితానికి మార్గం చూపించిన పెమ్మసాని చంద్రశేఖర్ గారికి మా కుటుంబం రుణపడి ఉంటుంది.ఇక్కడ మాకు ధైర్యాన్ని నేర్పించారు.గ్రేస్, తూములూరు.నేను ఇక్కడికి వచ్చేముందు మూడు నెలలలో అసలేం నేర్పిస్తారు చూద్దామని వచ్చాను.కానీ ఇక్కడకు వచ్చాక మూడు నెలల్లో ఇంత నేర్చుకోవచ్చు అని తెలిసింది. చాలాచోట్ల మహిళలను ధైర్యంగా ఉండండి ధైర్యంగా ఉండండి అని చెప్తారే తప్ప ఎలా ధైర్యంగా ఉండాలో చెప్పరు.కానీ ఇక్కడ ధైర్యంతో పాటు మాపైన మాకు నమ్మకం కూడా కలిగించారు.అలాగే మాజీ స్కిల్ ట్రైనింగ్ తో పాటు మరెన్నో రిలేటెడ్ అంశాల పైన శిక్షణ ఇవ్వడం నిజంగా మమ్మల్ని మాకు జీవితంలో ఎంతో ఉపయోగపడుతుంది.3.ఈ శిక్షణా అనుభవంతో పోటీ పరీక్షలు కూడా రాస్తాను - అనూష, డిగ్రీ. మాకు ట్రైనింగ్ ఇచ్చే సమయంలోనే ఎక్కడ జాబ్ చేయాలనుకుంటున్నారు అనే అంశంపై స్పష్టమైన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అందుకు అనుకూనంగానే మాకు శిక్షణ పూర్తయ్యాక విజయవాడకు దగ్గరలో మణిపాల్ హాస్పిటల్ లో నాకు ఉద్యోగం కల్పించారు. నేను గ్రూప్స్ రాయాలని ప్రయత్నించి ఆర్థిక ఇబ్బందులు వల్ల రాయలేకపోయాను.కానీ ఈ అనుభవంతో నేను మరిన్ని పోటీ పరీక్షలకు అటెండ్ అవుతాను.4.ఈ అవకాశాన్ని కచ్చితంగా ఉపయోగించుకుంటాను - ధనలక్ష్మీ, బ్రాహ్మణ కోడూరు. నేను జీవితంలో చేసిన ఒక చిన్న పొరపాటు వల్ల నా తల్లిదండ్రుల ఆదరణ నేను కోల్పోయాను.ఆ సమయంలో నాకు ఆసరాగా పెమ్మసాని చంద్రశేఖర్.చేపట్టిన డి డి యు - జి కే పై పథకం ద్వారా శిక్షణ అందించడం నాకు చాలా ఉపయోగపడింది.ఈ అవకాశాన్ని నేను చక్కగా ఉపయోగించుకుంటాను అని ధైర్యంగా చెప్పగలుగుతున్నాను.ఈ కార్యక్రమంలో ఖిఉఢ్రుఅ్క ఇఉ_నారాయణస్వామి, ఇంచార్జ్ సబ్ కలెక్టర్ లక్ష్మీ కుమారి , డిఆర్డిఏ ్క్ర విజయలక్ష్మి , ఖిఉఢ్రు అ్క ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్యాం ప్రసాద్, ఋ్ఖజ్టు టౌజ్ట కంపెనీ ఫౌండర్ ప్రెసిడెంట్ సునీల్ ముసులూరి తదితరులు పాల్గొన్నారు.

## కష్టజీవుల మధ్య మమేకమైన మంత్రి సత్యకుమార్ యాదవ్



- కూలీలతో నేలపై కూర్చుని భోజనం నిరాడంబరతకు నిదర్శనం
- కష్టజీవుల కంచంలో ఆప్యాయత వడ్డించిన జననేత

అనంతపురం, ఏప్రిల్ 19 (మనం బ్యూరో)ః ప్రజల మధ్యే జీవించే నిజమైన నాయకుడిగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామంత్రి ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు. ముదిగుబ్బ మండలం బూదనంపల్లి గ్రామంలో పర్యటించిన సందర్భంగా మంత్రి కేవలం అభివృద్ధి పనులకే పరిమితం కాకుండా, అక్కడ కష్టపడుతున్న రైతు కూలీలతో మమేకమై అందరినీ ఆకట్టుకున్నాడు. ఫీడర్ (లింక్) ఛానల్ నిర్మాణ పనులు జరుగుతున్న ప్రదేశంలో కూలీలు ఎండను లెక్కచేయకుండా కష్టపడుతుండటం గమనించిన మంత్రి, వెంటనే వారితో కలిసిపోయి నేలపై కూర్చుని వారితో కలిసి భోజనం చేశారు. కూలీలు తెచ్చుకున్న సాధారణ చద్దన్నాన్ని ఎంతో ఆప్యాయంగా స్వీకరించి, వారితో కలిసి ఆరగించడం ద్వారా తనలోని వినయాన్ని, నిరాడంబరతను ప్రతిబింబించాడు. సాధారణంగా రాజకీయ నాయకులు అంటే కాన్వాయ్లు, భద్రతా ఏర్పాట్లు, ప్రత్యేక సదుపాయాలు గుర్తుకు వస్తాయి. కానీ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాత్రం ఆ హోదాను పక్కన పెట్టి, సామాన్యుల్లో సామాన్యుడిగా కలిసిపోవడం ద్వారా ప్రజల మనసులు గెలుచుకుంటున్నాడు.

కష్టజీవుల మధ్య కూర్చుని వారి కష్టాలను అర్థం చేసుకోవడం, వారి జీవన విధానాన్ని పంచుకోవడం ద్వారా ఆయన నిజమైన ప్రజానాయకుడిగా నిలుస్తున్నాడు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రైతు, కూలీ సంతోషంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. వారి కష్టం విలువైనది. వారి జీవితాల్లో మార్పు తీసుకురావడమే మా ప్రభుత్వ ధ్యేయం అని పేర్కొన్నాడు. మంత్రి నిరాడంబరత, కష్టజీవుల పట్ల చూపిన ఆప్యాయత స్థానిక ప్రజల్లో మంచి స్పందనను తెచ్చింది. మంత్రి మా మధ్యలో భోం చేయడం మాకు ఎంతో ఆనందంగా ఉందని రైతులు తెలిపారు.

## ఎమ్మెల్యే పై దుష్ప్రచారం చేస్తుంటే పోలీసులు పట్టించుకోరా..?

- అసలు డిఎస్పి ఎవరికి వత్తాసు పలుకుతున్నాడు ..?
- వైసీపీ నాయకులకు కొమ్ముకాస్తున్న డీఎస్పీ
- అనంతపురం అర్బన్ టిడిపి నాయకుల ఆగ్రహం
- 24 ఫిర్యాదులు ఇచ్చినా పట్టించుకోలేదంటూ ఆందోళన
- అధికార పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తలుగా మౌనంగా ఉన్నామన్న నాయకులు



అనంతపురం ఏప్రిల్ 19 (మనం బ్యూరో )ః ఒక ఎమ్మెల్యే పై గత కొన్ని నెలలుగా సోషల్ మీడియాతో పాటు పలు వేదికల మీద దుష్ప్రచారం చేస్తుంటే డిఎస్పితో పాటు పోలీసులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని... అనంతపురం అర్బన్ టిడిపి నాయకులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి రోజు ఒక వ్యక్తి తనను ఎమ్మెల్యే బెదిరించారంటూ... సోషల్ మీడియాలో విడుదల చేసిన వీడియో పట్ల వారు తీవ్ర స్థాయిలో స్పందించారు. ఎమ్మెల్యే పై జరుగుతున్న దుష్ప్రచారం మీద అర్బన్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదివారం డిఎస్పి కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. డిఎస్పి కార్యాలయానికి వచ్చిన అర్బన్ టిడిపి నాయకులు గత కొన్ని నెలలుగా ఎమ్మెల్యే పై ఇచ్చిన ఫిర్యాదుల గురించి ప్రస్తావించారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని 4 పోలీస్ స్టేషన్లు, డిఎస్పితో సహా ఇప్పటివరకు 22 సార్లు ఫిర్యాదు చేశామన్నారు. వీటిలో ఏ ఒక్క దానిపై కూడా పోలీసులు సరిగా స్పందించలేదన్నారు. మీరే స్పందించి ఉంటే పరిస్థితి ఇక్కడ దాకా వచ్చేది కాదని.. ఇవి పదేపదే కొనసాగేవి కావని... టిడిపి నాయకులు అన్నారు. తాము కూడా వారి తరహాలోనే సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయవచ్చని కానీ ఎమ్మెల్యే దగ్గుపాటి తమను వారించారని చెప్పారు. ఇది ఒక అధికార పార్టీలో ఉన్నాం కాబట్టి బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నామనిఇలా దుష్ప్రచారం చేసే వైసీపీ నాయకులతోపాటు ఇతరులపై డీఎస్పీ ఎందుకు ప్రేమ కనబరుస్తున్నాడో తమకు అర్థం కావడం లేదని,ఒక ఎమ్మెల్యేపై ఇలా సోషల్ మీడియా వేదికగా దాడి చేస్తుంటే స్పందన లేకపోతే ఇక సామాన్యులకు ఏం రక్షణ కల్పిస్తారని వారు నిలదీశారు. ఇప్పటికైనా తాము ఇచ్చిన ఫిర్యాదులపై స్పందించాలని... ఈ పోస్టులు పెడుతున్న వారితోపాటు దుష్ప్రచారం చేస్తున్న వారి మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు రంగాచారి, బెస్త పవన్ కుమార్, పరమేశ్వర్, బొమ్మినేని శివ, క్లస్టర్ ఇంచార్జ లు సరిపూటి రమణ, డిష్ నాగరాజు, సాకే లక్ష్మీనరసింహ, రాజా రావు, కాయగూరల శ్రీధర్, వన్నురప్ప, దళవాయి వెంకటనారాయణ, పొట్లూరి కేశవ నాయుడు, గోపాల్ గౌడ్, కృష్ణం రఘు, చేపల హరి, యూనిట్ ఇంచార్జ్ లు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చర్చి నిర్మాణాలకు రూ. 60వేల ఆర్థిక సాయం అందించిన జక్కయ్య

మంత్రాలయం, ఏప్రిల్ 19,మనం న్యూస్ః నందవరం మండల కేంద్రం ఎస్సీ కాలనీలో నిర్మిస్తున్న ఇండియన్ ఎంబి చర్చ్ నిర్మాణానికి అలాగే ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నిర్మిస్తున్న యెహోషువ, తండ్రి కుమార పరిశుద్ధాత్మ చర్చి నిర్మాణానికి, బూదురు గ్రామ వైసిపి నాయకుడు మీనిగి జక్కయ్య, ఒక్కో చర్చికి రూ. 20 వేల చొప్పున రెండు చర్చిలకు రూ. 40వేల ఆర్థిక సహాయం చేశారు. మంత్రాలయం మండలం బూదూరు గ్రామంలోజక్కయ్య స్వగృహం నందు సంఘ పెద్దలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జక్కయ్యకు షాలువ కప్పి పూలవమాలతో సన్మానించారు. సంఘపెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.సంఘు పెద్దలు ప్రభుదాస్ ,దేవ సహాయం,కిషోర్,నరసన్న, లాజరు,బుడ్డన్న, దేవదాస్, తదితరులు పాల్గొన్నారు





# అశ్వారావుపేటలో మరో ఉద్యాన కళాశాల

**మంత్రి తుమ్మల ఆదేశాలతో ఏర్పాటు కానున్న కళాశాల**

**తుమ్మలకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఆలపాటి, పైడి, కోయ్యల**

దమ్మపేట, ఏప్రిల్ 19 (మనం న్యూస్): అశ్వారావుపేటలో ఉద్యాన కళా శాల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది .రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ఆదేశాలు సూచనలతో ఈ ఉద్యాన కళాశాల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది రాష్ట్రంలో ప్రస్తుతం హైదరాబాద్ సమీపంలోని రాజేంద్రనగర్, సిద్దిపేట, ములుగు, వనపర్తి జిల్లాలో ఈ ఉద్యాన కళాశాలలు ఇప్పటికే ఉన్నాయి. ఉద్యాన పంటలకు అనువైన జిల్లాగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ సాగు విస్తీర్ణాన్ని పెంచే ఉద్దేశంలో ఉన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వారావుపేటలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ ఉద్యాన కళాశాలను ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో శనివారం ఆచార్య జయశంకర్ వ్యవసాయ కొండా లక్ష్మణ్ ఉద్యాన యూనివర్సిటీ అధికారులను అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల అధికారులు కలిసి ఈ ఉద్యాన కళాశాల ఏర్పాటుపై చర్చించారు. ఈ నేపథ్యంలో వచ్చే విద్యా సంవత్సరం నుండి అశ్వరావుపేటలో మరో ఉద్యాన కళాశాల ఏర్పాటు కానుంది. అశ్వరావుపేట కల నెరవేరిన వేళ ఆయిల్ ఫామ్ రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి రామ చంద్ర ప్రసాద్, మాజీ జడ్పీ టీసీ పైడి వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కోయ్యల అచ్యుతరావు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా అంతోటి పాల్ నియామకం

## ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అభినందనలు



చుంచుపల్లి, ఏప్రిల్ 19(మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా నూతనంగా నియమితులైన చుంచుపల్లి హౌసింగ్ బోర్డ్ కి చెందిన సీనియర్ నాయకులు అంతోటి పాల్‌ను వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదివారం అభినందించారు. కొత్తగూడెం ఎదురుగడ్డలోని ఎమ్మెల్యే స్వగృహంలో నిర్వహించిన కార్యక్రమంలో అంతోటి పాల్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో సహనం, సంయమనం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పార్టీకి ఎన్ని కష్టాలు ఎదురైనా దాన్ని విడిచిపెట్టకుండా దీర్ఘకాలంగా నిబద్ధతతో పనిచేసిన అంతోటి పాల్‌కు ఈ పదవి దక్కడం ఆయన సేవలకు లభించిన గౌరవమని తెలిపారు. కష్టపడి పనిచేసే నాయకులకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ సముచిత స్థానం కల్పిస్తుందని, అంతోటి పాల్ నియామకం ఇందుకు నిదర్శనమని చెప్పారు. ఈ బాధ్యతను వినియోగించుకుని సామాజిక చైతన్యం పెంపొందించడంలో, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ పార్టీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఏఐసీసీ బచావ్ సంవిధాన్ సభ్యులు ఏనుగుల అర్జునరావు, భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, గిన్నిస్ బుక్ రికార్డు హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుగులోత్ కృష్ణ, ఐఎన్టీయూసీ విద్యుత్ రంగ నాయకులు జానీ మియా, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుమంత్, జనార్ధన్, రాజేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యలో అశాస్త్రీయమైన కోర్సులు తొలగించాలి

- జెవివి విద్యా సదస్సులో వక్తల డిమాండ్
- కామన్ స్కూల్ విదానాన్ని ప్రవేశపెట్టాలని ప్రతిపాదన



ఖమ్మం, ఏప్రిల్ 19(మనం న్యూస్): ఉన్నత విద్యలో అశాస్త్రీయమైన కోర్సులు ప్రవేశపెట్టడాన్ని పూర్తిగా తొలగించాలని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసదస్సు డిమాండ్ చేసింది. ఖమ్మంలోని డిపిఆర్సి భవన్‌లో జెవివి రాష్ట్ర అధ్యక్షులు చెలిమల రాజేశ్వర్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన విద్యాసదస్సులో ఎన్ఈపి-2020- ఉన్నత విద్య-తీరుతెన్నులు అంశంపై ప్రముఖ విశ్లేషకులు డాక్టర్ అందె సత్యం, ఎన్సిఎఫ్ -2023-పాఠ్యాంశాల్లో మార్పులు అంశంపై విశ్రాంత ఆచార్యులు కోయ కోటేశ్వరరావు, తెలంగాణ పాఠశాల విద్య-సవాళ్లు అనే అంశంపై సొసైటీ ఫర్ ఛేంజ్ ఇన్ ఎడ్యుకేషన్, తెలంగాణ ప్రధాన కార్యదర్శి ఎడమ శ్రీనివాసరెడ్డి ప్రసంగించారు. విశ్వవిద్యాలయాలే స్వయంగా నిధులు సమకూర్చుకుని నడపడం వల్ల వాటిలో కేవలం ధనిక విద్యార్థులు మాత్రమే అభ్యసించగలుగుతారని, ఇది సరైన విధానం కాదని అన్నారు. అలాగే గ్రేడింగ్ సిస్టం ద్వారా డిగ్రీని నాలుగేళ్లు చదువాల్సిన అవసరం ఉండడదని, దీని వల్ల డిగ్రీ చదివే వారి సంఖ్య తగ్గిపోతుందని అభిప్రాయపడ్డారు. ఎన్సిఈఆర్టి పుస్తకాల్లో డార్విన్ సిద్ధాంతం, పిరియాడిక్ టేబుల్, జెనటిక్స్ వంటి బేసిక్ సైన్స్ పాఠాలు తీసివేయడం, చరిత్రలో మధ్య యుగాల నాటి ముస్లిం చరిత్రను పూర్తిగా తొలగించడం, అశాస్త్రీయమైన అంశాలను, రుజువు కాని అంశాలను చేర్చడం వంటి మార్పులు తీసుకొచ్చారన్నారు. ఇప్పటికీ దేశంలో 34 కోట్ల మంది నిరక్షరాస్యులు ఉన్నారని, వీరిని అక్షరాస్యులుగా చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపట్టడం లేదని అన్నారు. వాళ్లను అక్షరాస్యులుగా చేయాలంటే 1990లో ప్రజల భాగస్వామ్యంతో అక్షరాస్యతా ఉద్యమాన్ని నడిపినట్లుగా ఇప్పుడూ నిర్వహించాలన్నారు. ప్రీ ప్రైమరి ఎడ్యుకేషన్ పిల్లల మనోవికాసాన్ని పెంచేలా ఉండాలే తప్ప చదువు అనే అంశాన్ని ఆ స్థాయిలో ఉంచువద్దని సూచించారు. ఇంటర్ స్థాయిలో పోటీ తత్వం వల్ల స్పర్ధలు పెరిగి ఒకరినొకరిపై ద్వేష భావం పెరిగే అవకాశాలుంటాయని, ప్రేమతత్వం లేకుండా పోతుందని అన్నారు.

**విద్యాసదస్సు ప్రతిపాదనలు :**

విద్యాసదస్సులో ప్రతిపాదనలు చేశారు. బాల్య దశ నుండి ఉన్నత విద్య వరకు అందరికీ ఉచిత-నాణ్యమైన ప్రభుత్వ విద్యను అందించాలి. విద్యలో ప్రవేయివేటీకరణ-వ్యాపారీకరణ నిలిపివేయాలి. జిడిపిలో కనీసం 6 శాతం నిధులు కేటాయించాలి. కేంద్రీకరణను ప్రోత్సహించే ఎన్ఈపి-2020 రద్దు చేసి రాష్ట్రాల హక్కులను పరిరక్షించాలి. ఎన్సిఈఆర్టి పాఠ్య పుస్తకాలను స్వతంత్ర్యంగా ఉన్న విద్యావేత్తల ద్వారా తిరిగి రాయించాలి. ఉపాధ్యాయుల నియామకాలను పెంచడం, ఉపాధ్యాయులపై పడుతున్న అదనపు భారం తగ్గించాలి. సమాజ ఆధారిత అక్షరాస్యతా కార్యక్రమాలను చేపట్టాలి. ఉన్నత విద్య-పరిశోధనల నిధుల నియంత్రణ వ్యవస్థ మార్చి రాష్ట్రాలకు ఎక్కువ పాత్ర ఇవ్వడం, సమానత్వం, సామాజిక న్యాయం, శాస్త్రీయ దృక్పథం, ప్రజాస్వామిక సమాఖ్య సూత్రాలపై ఆధారపడిన ప్రజానుకూల విద్యావిధానం ప్రవేశపెట్టాలి. కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని సదస్సు ప్రతిపాదించింది. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజా సమన్వయ కర్తగా వ్యవహించిన సదస్సులో రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు శివన్నారాయణ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎల్‌వి రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణశ్రీ, జెవివి గౌరవ అధ్యక్షులు మల్లెంపాటి వీరభద్రరావు, వంజాకు లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు వి.మోహన్, ప్రధాన కార్యదర్శి కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ ఉద్యోగాలకు మైనారిటీలు దరఖాస్తు చేసుకోండి

- మైనారిటీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యండి. యాకుబ్ పాషా



ఖమ్మం, ఏప్రిల్ 19(మనం న్యూస్): రాష్ట్రంలోని మైనారిటీ నిరుద్యోగ యువత, విదేశీ ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మైనారిటీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యండి. యాకుబ్ పాషా ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. తెలంగాణ ఓవర్సీస్ మాన్పవర్ కంపెనీ (టి.ఓ.ఎం.కాం) ఆధ్వర్యంలో గల్ఫ్ తో పాటు ఇతర దేశాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఖతార్, దోహా, గ్రీస్ , సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూ.ఏ.ఈ) వంటి దేశాల్లో నర్సింగ్, టెక్నికల్, డ్రైవింగ్, హాస్పిటల్ స్టాఫ్ విభాగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయని ఐటిఐ, డిప్లొమా, ఇంజనీరింగ్, జీఎన్ ఎం/ బీఎస్సీ నర్సింగ్ ఉత్తీర్ణత కలిగి అనుభవం కలిగిన వారికి అవకాశం ఉంటుందని అన్నారు. పైన తెలుపబడిన ఉద్యోగాలకు అభ్యర్థులలో ఎంపికైన వారికి ఆకర్షణీయమైన వేతనంతో పాటు ఉచిత వసతి, మెడికల్ ఇన్సూరెన్స్ వంటి సదుపాయాలు కల్పించబడతాయని వివరించారు.

నర్సింగ్ జి.ఎన్.ఎం, బి.ఎస్సి, ల్యాబ్ టెక్నీషియన్, ఎలక్ట్రిషియన్, ప్లంబర్, డ్రైవర్, హాస్పిటల్ సపోర్ట్ స్టాఫ్ వంటి ఉద్యోగాలకు డిమాండ్ ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. విదేశీ ఉద్యోగాలకు దరఖాస్తు చేసే అభ్యర్థుల వయస్సు సాధారణంగా 21 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలని, కొన్ని టెక్నికల్ పోస్టులకు గరిష్ట వయస్సు 40 సంవత్సరాల వరకు సడలింపు ఉంటుందని తెలిపారు. అర్హత కలిగిన మైనారిటీ యువత వెంటనే తమ బయోడేటా, విద్యార్హత సర్టిఫికెట్లు సిద్ధం చేసుకుని ఈమెయిల్లకు పంపించాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 8520860785 నంబర్లను సంప్రదించాలని యండి. యాకూబ్ పాషా తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను మైనారిటీ నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ప్రతి రైతుకు ఫార్మర్ ఐడి కేటాయింపు

## కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ పిడమర్తి రవి

- జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 19 (మనంప్రతినిధి): జిల్లాలోని ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ఆదివారం వ్యవసాయ శాఖ ఏడీఏలు, ఏవోలు, ఏఈవోలు మరియు మీ సేవ కేంద్రాల మేనేజర్లతో గూగుల్ మీట్ ద్వారా ఫార్మర్ రిజిస్ట్రేష్ప సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆధార్ ద్వారా దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు కల్పించినట్లుగానే ప్రతి రైతుకు 14 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య (ఫార్మర్ ఐడి) కేటాయించే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.ఇది కేవలం ప్రభుత్వ రికార్డులలో ఉన్న భూ వివరాలను ప్రామాణికంగా తీసుకొని రైతులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను అందించడానికి మాత్రమే ఉపయోగపడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ను అనుసంధానం చేయడం జరుగుతుందని, ముఖ్యంగా పీఎం కిసాన్ పథకం తదుపరి విడతల లబ్ధి పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరిగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. రాబోయే వర్షాకాలం సీజన్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అయిన రైతు భరోసా, రుణమాఫీ, మొక్కజొన్న, పత్తి, ధాన్యం కొనుగోలు, యూరియా మరియు ఇతర ఎరువుల పంపిణీకి ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అవుతుందని స్పష్టం చేశారు. రైతులు తమ ఆధార్ కార్డు, భూ యాజమాన్య పాస్బుక్, ఆధార్కు అనుసంధానమైన మొబైల్ నంబర్తో సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించవచ్చని, లేక సమీప మీ సేవ కేంద్రాలను సంప్రదించి వెంటనే ఫార్మర్ ఐడీ నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు, మీసేవ కేంద్రాల వారు తమ పరిధిలోని ప్రతి రైతుకు అవగాహన కల్పించి, రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# మాదిగలకు 11% రిజర్వేషన్ ప్రకారం పదవులు కేటాయించాలి

## కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ పిడమర్తి రవి



ఖమ్మం, ఏప్రిల్ 19(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కులగణన లెక్కల ప్రకారం మాదిగ జనాభా అతిపెద్దది అని, దాదాపు 37 లక్షల జనాభా ఉందని, 11% ఉన్నటువంటి మాదిగలకు అన్ని విషయాల్లో అంతే శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. ఖమ్మంలోని ప్రెస్ క్లబ్‌లో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నుండి మాదిగలు ఐదు మంది మాత్రమే ఉన్నారని, ఎంపీలు, ఎమ్మెల్సీ లేరని, నామినేటర్ పోస్టుల్లో ఒకే ఒక మాదిగ ఉన్నాడని పేర్కొన్నారు. ప్రభుత్వం చెప్పిన లెక్కలకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి అవకాశాలకు పొంతన లేకుండా పోయిందన్నారు. ఇకపై ప్రభుత్వం ఇచ్చే ఏ నియమకాలవైనా మాదిగలకు 11% వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న నామినేటెడ్ పోస్టులలో, జిల్లా పరిషత్ ఎన్నికలలో జిల్లా పరిషత్ చైర్మన్గా మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోరుతున్నామన్నారు.

**మధిర మా మాదిగల ఆత్మ గౌరవం : టిపిసిసి మాజీ కార్యదర్శి వక్కలగడ్డ చంద్ర శేఖర్**

మధిర మా మాదిగల ఆత్మగౌరవమని టిపిసిసి మాజీ కార్యదర్శి వక్కలగడ్డ చంద్రశేఖర్ పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనగణన చేయించి ఆ నివేదిక నివేదికను పబ్లిక్ డొమైన్ ద్వారా ప్రజలందరికీ అందుబాటులో తెచ్చి అందరి జాతకాలను బయటపెట్టిన మాదిగల పెద్దన్న, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగ జాతి పక్షాన కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నానన్నారు. రాష్ట్రంలోనే మాదిగ జాతి 37 లక్షలకు పైచిలుకు ఉందని, ఖమ్మం జిల్లాలో 2 లక్షలకు పైగా అతిపెద్ద కులంగా ఉందని అన్నారు. జిల్లాలో రెండు ఎస్సీ సీట్లలో మధిర మాల దాసరి 0.01 శాతం, సత్తుపల్లిలో మాల సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేగా ఉన్నారన్నారు. జిల్లాలో ఎస్సీలలో మూడింటి రెండువంతులు ఉన్న మాదిగలకు కనీసం ఏదులాపురం మున్సిపల్ చైర్మన్ కూడా దక్కకుండా కుట్రలు చేశారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే మధిరలో అత్యధిక మాదిగలు 60 వేల వరకు ఉన్నారని, అటువంటి చోట కూడా మాదిగ గాని, కనీసం మాల గాని లేరని, ఎస్సీ ఉపకులానికి చెందిన వారు ఎమ్మెల్యేగా ఉన్నారన్నారు. దీనిపై పార్టీ పెద్దలు రాహుల్ గాంధీని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వాస్తవాలు తెలియజేస్తామన్నారు. మధిర నియోజవర్గం మాదిగల ఆత్మగౌరవమని, ఈసారి కచ్చితంగా మధిరను సాధించి తీరుతామన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న రెండు ఎస్సీ సీట్లను మాదిగలకే సాధించి తీరుతామన్నారు. జిల్లాలో మాదిగలు ఎప్పుడూ కాంగ్రెస్ పక్షానే నిలబడి గెలుపులో కీలకపాత్ర పోషించారని, అటువంటి వారికి కనీసం ప్రాతినిధ్యం లేకపోవడమనేది అత్యంత దురదృష్టకరమని అన్నారు. మాదిగలకు జరిగిన ఈ అన్యాయాన్ని వెంటనే భర్తీ చేయాలని, ప్రస్తుతం జరుగుతున్న కార్పొరేషన్ చైర్మన్ పదవులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పదవుల్లో ఖమ్మం జిల్లా మాదిగలకు కేటాయించి న్యాయం చేయాలని కోరారు. ఖమ్మం జిల్లాలో మాదిగలకు జరిగిన అన్యాయాన్ని గురించి ముఖ్యమంత్రికి, టిపిసిసి అధ్యక్షులు దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే న్యాయం జరిగే విధంగా వారు సిఫార్సు చేయాలని కోరుతున్నామన్నారు. అదేవిధంగా బీసీ కులాలకు చెందిన వారు ఖమ్మం జిల్లాలో 50% పైగా ఉన్నారని, వారికి కూడా ఎంతో అన్యాయం జరిగిందని, రాబోయే ఎన్నికల్లో వారికి కూడా ఒక ఎమ్మెల్యే సీటు, ఖమ్మం లోక్‌సభ సీటును కేటాయించి ఆయా వర్గాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ బొబ్బిలి భరత్ చంద్ర, కూసుమంచి మాజీ ఎంపీపీ ఎడవల్లి ముత్తయ్య, కనకం మైసయ్య, కోటమర్తి భాస్కర్, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు తొల రాకేష్, జిల్లా విజయకుమార్, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంఎంటీఎస్ రైళ్లలోనూ ఉచిత ప్రయాణం

## జూన్ 2 నుంచి అందుబాటులోకి

హైదరాబాద్, ఏప్రిల్ 19 : హైదరాబాద్ మహానగరంలో పెరిగిపోతున్న ట్రాఫిక్ రద్దీ, కాలుష్య సమస్యలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రణాళికతో ముందుకు వచ్చింది. ప్రజారవాణా వ్యవస్థను ప్రోత్సహించడంలో భాగంగా ఎంఎంటీఎస్ రైళ్లలో మహిళలు, పురుషులు సహా అందరికీ ఉచిత ప్రయాణం అందించేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. దీనివల్ల రవాణా ఖర్చులు తగ్గి ప్రజలకు ఆర్థికంగా ఉపయోగపడుతుంది. తెలంగాణ ఆవిర్భావ దినమైన జూన్ 2 నుంచి ఈ పథకాన్ని అమలుచేసేందుకు సిద్ధం అవుతోంది. ఇదే విషయాన్ని వివరిస్తూ దక్షిణ మధ్య రైల్వేకు లేఖ రాసింది.

**గ్రీన్ సిగ్నలిచ్చిన రేవంత్ రెడ్డి**

ఎంఎంటీఎస్ లో ఉచిత ప్రయాణ పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో సీఎస్ రామకృష్ణారావు తదితరులు ఇటీవల ద.మ.రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవతో సమావేశమై చర్చించారు. జూన్ 2 నుంచి ఏడాది పాటు ఈ పథకాన్ని అమలుచేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఫలితాన్ని బట్టి కొనసాగింపుపై నిర్ణయం తీసుకోవాలని యోచిస్తోంది. ప్రస్తుతం ఎంఎంటీఎస్ రైళ్ల ప్రయాణికుల సంఖ్య ఆధారంగా ఏడాదికి ద.మ.రైల్వేకు రూ.10 కోట్ల ఆదాయం వస్తున్నట్లు అంచనా. ఉచిత ప్రయాణ పథకం అమల్లోకి వచ్చాక పెరిగే ప్రయాణికుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రస్తుత ఆదాయాన్ని తాము ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

**దమ రైల్వే జీఎంకు జయేశ్ రంజన్ లేఖ**

ఎంఎంటీఎస్ రైళ్లలో అందరికి ఉచిత ప్రయాణం అమలుచేయాలని కోరుతూ హైదరాబాద్ మెట్రోపాలిటన్ ఏరియా, పురపాలక అభివృద్ధి శాఖ స్పెషల్ సీఎస్ జయేశ్రంజన్.. ద.మ.రైల్వే జీఎంకు లేఖ రాశారు. ముఖ్యమంత్రి మార్చి 26న ఎంఎంటీఎస్ సర్వీసులపై సమీక్షించారని అందులో పేర్కొన్నారు. రద్దీ వేళ్లలో ఎంఎంటీఎస్ ట్రిప్పుల సంఖ్య పెంచాలి, సమయపాలనను మెరుగుపరచాలి, ఎంఎంటీఎస్ స్టేషన్లలో సౌకర్యాల్ని మెరుగుపరచాలి, ప్రయాణికుల కోసం ఇంటి నుంచి స్టేషన్కు... స్టేషన్ నుంచి ఇంటికి వెళ్లేందుకు వీలుగా ఆర్టీసీ షటిల్ బస్సులు నడుపుతాం. వాటికి రైల్వేస్టేషన్ల ప్రాంగణాల్లో స్థలాల్ని కేటాయించాలి' అంటూ సీఎం సూచించారని.. వాటిని అమలు చేయాలంటూ ఆయన ఆ లేఖలో రాశారు.

**దమ రైల్వే స్పందన..**

ఎంఎంటీఎస్లో ఉచిత ప్రయాణ పథకానికి సంబంధించి ముసాయిదా ఎంవోయూను పంపాలని ద.మ.రైల్వే తెలంగాణ ప్రభుత్వాన్ని కోరింది. జయేశ్ లేఖకు ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఐటీపై పాండే ప్రత్యుత్తరం ఇచ్చారు. ముసాయిదా ఎంవోయూను పరిశీలించి రైల్వేబోర్డు అనుమతి తీసుకుంటామని ద.మ.రైల్వే తెలిపింది. ఎన్ని రైళ్లు నడపాలి, ఏయే సమయాల్లో నడపాలన్నది ద.మ.రైల్వే నిర్ణయిస్తుందని పేర్కొంది. రైల్వేబోర్డు నిబంధనల ప్రకారం స్టేషన్లలో సౌకర్యాలు కల్పిస్తామని వివరించింది. ఎంఎంటీఎస్-2వ దశకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం రైల్వేశాఖకు రూ.491.45 కోట్లు ఇవ్వాల్సి ఉందని, ఆ మొత్తాన్ని చెల్లించాలని కోరింది.

# ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమ్మె డిమాండ్లను పరిష్కరించాలి

- ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- ఎస్‌డబ్ల్యూఎఫ్ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్



ఖమ్మం, ఏప్రిల్ 19(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను విస్మరించి, కార్మికులపై పనిభారాలు పెంచి, ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో ఆర్టీసీని కార్పొరేట్లకు అప్పజెప్పే కుట్రలు చేస్తున్నారని, వెంటనే ఆర్టీసీ జేఏసీ నాయకులతో చర్చలు జరిపి సమ్మె డిమాండ్లను పరిష్కరించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం మంచికంటి భవనంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మిక సంఘాలు, కేంద్ర, రాష్ట్ర కార్మిక,ప్రజాసంఘాల నాయకులతో గుండు మాధవరావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగమూర్తి మాట్లాడుతూ సంక్లిష్ట పరిస్థితుల్లో ఆర్టీసీలో సమ్మె జరుగుతుందని ఆర్టీసీ కార్మికులంతా విశాల ఐక్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం లేబర్ కోడ్ ల అమలు విషయంలో స్పష్టతనీయడం లేదని, 2017 వేతన ఎరియర్స్ చెల్లింపుల్లోనూ, 2021 మరియు 2025 వేతన సవరణల విషయంలోనూ ప్రభుత్వం పట్టనట్లుగా వ్యవహరిస్తూ ఉందని ఆక్షేపించారు. ప్రజల్లో భాగమైన ఆర్టీసీ కార్మికులకు అండగా ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు సమ్మెకు మద్దతునీయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం రీజియన్ గౌరవాధ్యక్షులు బీవీ రెడ్డి మాట్లాడుతూ అనేక రకాల విజ్ఞప్తులు, వినతి పత్రాలు ఇచ్చిన తర్వాతనే ప్రభుత్వ మొండి వైఖరి కారణంగా నే సమ్మె లోకి నెట్టి వేయబడ్డామన్నారు.

వామపక్ష కార్మిక సంఘమైన సిఐటియు సమ్మెలో ప్రత్యక్ష పోరాటం లోకి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో గుండు మాధవరావు సమావేశపు నోటు ప్రవేశపెడితూ ఆర్టీసీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ సమ్మె నోటీస్ ఇచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కనీసం చర్చలు జరపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని సమావేశం తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమ్మె డిమాండ్లు పరిష్కరించాలని, సమ్మెను విచ్ఛిన్నం చేసే చర్యలు విడనాడాలని, విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేసి ఆర్టీసీ కార్మికుల ఉద్యోగానికి వస్తున్న ప్రమాదాన్ని నివారించాలని వక్తలు డిమాండ్ చేశారు. ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, టియుసిఐ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంఘీభావ సందేశం ప్రకటించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు షేక్ బషీరుద్దీన్, ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎస్. నవీన్ రెడ్డి భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు మెరుగు వెంకటరమణ, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం డిపో కార్యదర్శి బేతంపూడి బుచ్చిబాబు, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ కోశాధికారి పగిళ్ళపల్లి నరసింహారావు, ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య, డిపో కమిటీ నాయకులు బుగ్గవీటి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సేవా భావంతో పనిచేస్తున్నా




- 9వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు అందజేసిన మంత్రి నిమ్మల.
- తొలి విడతలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిఎస్ఆర్ నిధులతో 550 సైకిళ్లు.

పాలకొల్లు, ఏప్రిల్ 19,మనం ప్రతినిధిః పాలకొల్లు నియోజకవర్గం ప్రజల రుణం తీర్చుకునేలా సేవా భావంతో పనిచేస్తున్నానని, అందులో భాగంగానే తొమ్మిదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా సైకిల్ అందిస్తున్నామని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. యలమంచిలి మండలం కొంతేరు గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రాంగణంలో ఆదివారం మంత్రి నిమ్మల ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిఎస్ఆర్ నిధులతో కొంతేరు, కాజ జడ్పీ ఉన్నత పాఠశాలలకు చెందిన 100 మంది 9వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు ఆయన ఉచితంగా సైకిళ్లను అందజేశారు. విద్యార్థిని విద్యార్థులతో మంత్రి మమేకమై సరదాగా కొద్దిసేపు గడిపారు. సైకిల్ పై బాలికను వెనకాల కూర్చోబెట్టుకొని హుషారుగా సైకిల్ తొక్కారు. పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పాల్గొని మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ నాకున్న అవకాశాలను స్వార్థం కోసం, వ్యక్తిగతంగా కాకుండా మీకు మేలు జరిగేలా కృషి చేస్తున్నానన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిఎస్ఆర్ నిధుల నుంచి రూ 50 లక్షలు ఇచ్చేందుకు ముందుకు వచ్చి తొలి విడతగా రూ 25 లక్షలు మంజూరు చేయగా 550 సైకిళ్లు అందజేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు ఉచిత సైకిళ్లు ఇప్పించవలసిందిగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విజయవాడ జోనల్ హెడ్ సివిఎన్ భాస్కరరావును కోరగా సేవా భావంతో అంగీకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నూజివీడు సీడ్స్ సిఎస్ఆర్ నిధుల నుంచి 213, సీసీఎల్ ప్రొడక్ట్స్ ఇండియా సిఎస్ఆర్ నిధుల నుంచి 264, చెట్ నాడు సిమెంట్ సిఎస్ఆర్ నిధుల నుంచి 142 సైకిళ్లను అందించారు.యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా భీమవరం రీజనల్ హెడ్ ఉదయగిరి సుబ్రహ్మణ్యం, సత్యనారాయణ, శ్రీధర్ లను మంత్రి రామానాయుడు సత్కరించారు. ముందుగా మంత్రి నిమ్మలకు పాఠశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఘన స్వాగతం పలికారు.సభలో ఏ ఎం సి చైర్మన్ కోడి విజయ్ భాస్కర్,పి రంభద్రరాజు, బోనం నాని,యూ కబర్ది,మామిడి శెట్టి పెద్దిరాజు, చిలు కూరి బాలాజీ, కడలి గోపి,ప్రేమ్ కుమార్,పీతల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బండారు



నరసాపురం, ఏప్రిల్ 19 (మనం న్యూస్)ః షిర్డీ సాయి సేవా సత్సంగం ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ మంచిలి దుర్గాప్రసాద్ శర్మ జ్ఞాపకార్థం పట్టణంలోని శివాలయం సెంటర్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆదివారం నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాధవ నాయుడు మాట్లాడుతూ గురువుగారుగా పేరుగాంచిన దుర్గాప్రసాద్ శర్మ ఆధ్యాత్మికంగా ఎంతో మంచి పేరు తెచ్చుకున్నారని ఎంతో మందిని ధర్మ మార్గంలో నడిపించారని అన్నారు. ఆయన జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటుచేసి బాటసారులకు దాహార్తిని తీర్చేందుకు కృషి చేస్తున్న షిరిడి సాయి సేవా సత్సంగం సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిలి వెంకట సాయిశ్వర శర్మ, షిర్డీ సాయి సేవా సత్సంగం సభ్యులు, బండారు పటేల్ రాజానాయుడు, కొండేటి శ్రీను, నడిపూడి కృష్ణ, రెడ్డిం శ్రీను, పులపర్తి శ్రీధర్, గునిశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కన్యకా పరమేశ్వరి జయంతి కరపత్రాల ఆవిష్కరణ

- టీటీడీ పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి
- ఆలయ ప్రధాన కార్యదర్శి నిండుకుర్తి నరసింహులు



తిరుపతి ఏప్రిల్ 19 మనం న్యూస్ : శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం నందు అమ్మవారి జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని కరపత్ర ఆవిష్కరణ ను టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి చేతుల మీద ఆలయ పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలోఅమ్మవారి పాదాల దగ్గర పూజించి ఆదివారం ఆవిష్కరించడం జరిగినది. 25వ తేదీ శనివారం శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో వాసవి వ్రతం నిర్వహణ ఉంటుంది. 26వ తేదీ ఉదయం అమ్మవారికి మంచినీళ్ళ కుంట నుంచి గంగా జలం తీసుకొచ్చి కార్యక్రమంతో అమ్మవారికి నాంది పూజ వాసవి హోమం తదుపరి అమ్మవారికి ప్రత్యేక అభిషేకం తదుపరి కన్యకులకు పూజ 108 మంది పెళ్ళికాని కన్యకులకు పూజ అనంతరం అమ్మవారికి మహామంగ తదుపరి అలంకారం హారతి నైవేద్యంతో మధ్యాహ్నం వరకు కార్యక్రమాలు ముగిస్తాయి సాయంకాలం పూజల్లో భాగంగా ఆరు గంటలకి అమ్మవారికి గ్రామోత్సవం మెరవని తిరుపతిలో మాడవీధుల్లో నిర్వహణ ఏర్పాట్లు పాలకమండలి అత్యంత శోభాయమనంగా చేయడానికి పాలకమండలి ఏర్పాటు చేస్తోంది ప్రత్యేకంగా 324 మంది కంటే ఎక్కువ మంది మహిళల చేత అమ్మవారికి వివిధ ప్రాంతాల్లో పుష్పాభిషేకం ప్రత్యేక కార్యక్రమం గా నిర్వహణ ఏర్పాట్లు జరుగుతున్నాయి ఆర్యవైశ్యులు శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి భక్తులు అందరూ కూడా ఆరోజు అమ్మవారి దర్శించి ధరించవలసిందిగా పేరుపేరునా తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి నిండుకుర్తి నరసింహులు కోశాధికారి శిరీష మంజునాథ్ అలాగే వేషాలమ్మ పాలక మండలి సభ్యులు శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ పాలకమండలి సభ్యులు దిండుకుర్తిసుకుమార్ , కామిశెట్టి శ్రీధర్, ద్రాక్షసుబ్రమణ్యం , సురేష్, మహేష్, రామ్మూర్తి, మధు, వాసు, శ్రీలక్ష్మి,, అన్నం సురేష్, కామిశెట్టి కృష్ణమూర్తి, మిట్ట హేమచంద్ర కుమార్, జనార్ధన్, హిమకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామసుబ్బమ్మ.

- మహిళా నాయకురాళ్ళతో కలిసి వెంకటాపురంలో ఎమ్మెల్యేతో మర్యాద పూర్వక భేటీ
- పార్టీ కోసం మరింత బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన



అనంతపురం. ఏప్రిల్ 19 మనం న్యూస్ ప్రతినిధి. ఇటీవల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన పాళ్యం రామసుబ్బమ్మ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో ఆదివారం భేటీ అయ్యారు. రామగిరి మండలం వెంకటాపురంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునీతను మండల నాయకులు, నియోజకవర్గం మహిళా నాయకురాళ్లతో కలసి వెళ్లి ఎమ్మెల్యే సునీతమ్మను ప్రత్యేకంగా కలిశారు. చెన్నేకొత్తపల్లి మండలం ప్యాదిండి పంచాయితీ నామాల గ్రామానికి చెందిన పాళ్యం రామసుబ్బమ్మ తెలుగుదేశం పార్టీ మహిళా విభాగంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. గతంలో ప్రశాంతి జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా, హిందూపురం పార్లమెంటు నియోజకవర్గం మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. తాజాగా ఆమె రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన నేపథ్యంలో మహిళా నాయకులు, మండల నియోజకవర్గ నాయకులతో పాటు వెంకటాపురం వచ్చి ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తనకు పదవి వచ్చేలా చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీలో మరింత కీలకంగా వ్యవహరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్ని జనంలోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఈ పదవి పార్టీ ఎంతో నమ్మకంతో ఇచ్చిందని... దానిని నిలబెట్టుకునేలా పనిచేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు.

## ఎమ్మెల్యే నాయకర్‌ను కలిసిన డిఎస్పీ

నరసాపురం, ఏప్రిల్ 19 (మనం న్యూస్)ః నరసాపురం నూతన డీఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన మేక సుధాకర్ ఆదివారం స్థానిక నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ సుధాకర్ కు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ నరసాపురం నియోజక వర్గంలో శాంతి భద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.



## నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ఈ ఏడాది మాచర్ల కేంద్రీయ విద్యాలయాన్ని ప్రారంభించబోతున్నాం
- అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేశాం
- ఏడాదిలో వాటర్ గ్రిడ్, జలజీవన్ పనులు పూర్తి చేసి ప్రతి ఇంటికి నీరందిస్తాం
- నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు



నరసరావుపేట, ఏప్రిల్, 19,(మనం న్యూస్)ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద విద్యార్థి కి నాణ్యమైన,కార్పొరేట్ విద్య అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని ఎంపి లావు శ్రీ కృష్ణదేవరాయలు అన్నారు. మాచర్ల నియోజకవర్గంలో, తాళ్లపల్లికి మంజూరైన కేంద్రీయ విద్యాలయ నిర్మాణం కోసం మాచర్లకు సమీపంలో రహదారి పక్కన అనువుగా 4.56 ఎకరాల స్థలాన్ని కేటాయించగా..ఆదివారం నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి , స్థానిక నేతలు కలిసి పరిశీలించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీ కృష్ణ దేవరాయలు మాట్లాడుతూ.. ఈ ఏడాది మాచర్లలో కేంద్రీయ విద్యాలయాన్ని ప్రారంభించబోతున్నాం. ఇందుకోసం పాఠశాల శాశ్వత భవన నిర్మాణానికి స్థలాన్ని చూపించాల్సి ఉండగా.. అనువైన స్థలం కేటాయించడం పూర్తయింది. తాత్కాలిక తరగతులు ప్రారంభించేందుకు మాచర్లలోని జిల్లా పరిషత్ బాయ్స్ హైస్కూల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నాం. ఈ పాఠశాల ద్వారా ఈ ప్రాంత ప్రజలకు నాణ్యమైన విద్యను అంచబోతున్నాం.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. అలాగే మాచర్లకు మణిహారంగా జాతీయ రహదారులను నిర్మించుకున్నాం. జలజీవన్ మిషన్ పథకం కింద ఏపీకి రూ. 26000 కోట్లు మంజూరయితే... 2019- 24 మధ్య గత ప్రభుత్వంలో రూ. 4వేల కోట్లు కూడా ఖర్చు పెట్టలేని దుస్థితి ఉంది. ఈ పనులకు ఊపందించి, ప్రతి ఇంటికి నీరందించాలని కూటమి ప్రభుత్వం సంకల్పించింది. అందులో భాగంగా పల్నాడులో వాటర్ గ్రిడ్ పనులు వేగంగా జరుగుతున్నాయి, ఏడాదిలోపు గురజాల, మాచర్ల నియోజకవర్గాల్లో.. ప్రతి ఇంటికి నీరందించబోతున్నాం, సాగర్ నుండి నీటిని పైప్ లైన్ల ద్వారా నీటిని తీసుకుని ట్యాంక్ లను నిర్మించి, నీరందిస్తాం. అలాగే మిగతా 5 నియోజకవర్గాల్లో కూడా జలజీవన్ మిషన్ ద్వారా నీటి సమస్య తీర్చబోతున్నాం. అలాగే పల్నాడులో వైద్య సేవలు మెరుగుపడుతున్నాయి, అందుకు నిదర్శనం మాచర్లలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందటం. అలాగే పల్నాడు జలకళ వరికపూడిసెల ప్రాజెక్టును పూర్తి చేయాలన్న బలమైన సంకల్పంతో పనిచేస్తున్నాం, ఇందుకు సీఎం చంద్రబాబు నాయుడు కూడా సంపూర్ణ సహకారం అందిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు కావాల్సి ఉండగా.. పక్కా ప్రణాళికలతో నివేదికలు రూపొందిస్తూ.. ఈ ప్రాజెక్టు కోసం కృషి చేస్తున్నాం అని అన్నారు.

## 177 మంది హజ్ యాత్రకు జెండా ఊపిన మంత్రి ఫరూక్



అమరావతి, ఏప్రిల్ 19 (మనం ప్రత్యేక ప్రతినిధి) రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి గత ప్రభుత్వం తూట్లు పొడిచిందని రాష్ట్ర మైనారిటీ, న్యాయశాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ ద్వజమెత్తారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి రెండవ విడతలో హజ్ యాత్రకు వెళ్తున్న 177 మంది యాత్రికుల బృందానికి మంత్రి ఫరూక్ సారధ్యంలో వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు.మంత్రి ఫరూక్ తోపాటు మైనారిటీ వ్యవహారాల సలహాదారుడు ఎంఏ షరీఫ్, ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూక్ షుబ్లీ, హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాషా, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ మౌలానా హజ్ కమిటీ సీఈవో గౌస్ పీర్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ యాకూబ్ భాషా, విజయవాడ లా అండ్ ఆర్డర్ డీసీపీ మురళీ కృష్ణ తదితరులు రెండవ దశలో వెళ్తున్న హజ్ యాత్రికులకు జెండా ఊపి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ ప్రసంగిస్తూ ఐదేళ్ల పాలనలో గత ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపులతో అన్ని వర్గాల ప్రజా సంక్షేమాన్ని,రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసిందని విమర్శించారు.మైనారిటీల పట్ల గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించిందన్నారు. 2014-2019లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలోని ప్రభుత్వం కడపలో హజ్ భవన్ ను నిర్మించేందుకు నిధులు కేటాయించి దాదాపుగా పూర్తిచేయడం జరిగిందన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం సొంత జిల్లాలో హజ్ భవన్ చివరి దశలో ఉన్న పెండింగ్ పనులను కూడా పూర్తి చేయలేదని, ముఖ్యమంత్రి హోదాలో సొంత జిల్లాలో కూడా అభివృద్ధిని నిలిపివేసిన ఘనత గత ముఖ్యమంత్రి దేనని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ కక్ష సాధింపు చర్యలతో స్వయం ఉపాధి రుణాలను , మసీదులు, షాదీఖానాల నిధులను కూడా రద్దు చేసి మైనారిటీల అభివృద్ధిని గత ప్రభుత్వ పాలకులు అడ్డుకున్నారని మంత్రి ఫరూక్ దుయ్యబట్టారు. భవిష్యత్ ప్రణాళికలో అమరావతిలో హజ్ భవన్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు స్థలాన్ని కేటాయించారని, త్వరలోనే అక్కడ పనులు ప్రారంభిస్తామని మంత్రి ఫరూక్ హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. హజ్ యాత్ర విజయవంతం కోసం కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు సహకారంతో, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో విజయవాడ ఎంబర్కేషన్ కేంద్రానికి సౌదీ అరేబియా విమాన సర్వీసుల్లో ప్రాధాన్యత లభించిందని అన్నారు. గన్నవరం నుంచి వెళ్తున్న వారికి రూ.లక్ష ఆర్థిక సహాయం, ప్రత్యేకంగా విడిది క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుండి యాత్రికుల సంఖ్యను రానున్న కాలంలో భారీగా పెంచేందుకు కార్యాచరణ ప్రణాళిక అమలు చేసేందుకు నిర్ణయించడం జరిగిందని పేర్కొన్నారు. అందుకు కావాల్సిన అన్ని చర్యలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం శ్రీకారం చుడుతుందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. హైదరాబాద్, బెంగళూరు తదితర ఎంబార్కేషన్ కేంద్రాల నుంచి వెళ్లే వారికి కూడా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేస్తూ రాష్ట్ర మైనారిటీ మంత్రిత్వ శాఖ అన్ని చర్యలను చేపట్టిందని మంత్రి ఫరూక్ వెల్లడించారు.

# బస్సు డ్రైవర్ దాడి

పిచ్చాటూరు, ఏప్రిల్ 19 మనం న్యూస్: ఆర్టీసీ బస్సు డ్రైవర్ పై దాడి చేసిన ఇద్దరు పై నాగలాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.తాము కోరినచోట బస్సు ఆపలేదని ఆర్టీసీ బస్సు డ్రైవర్ పై దాడికి పాల్పడి, గాయ పర్చిన సంఘటన నాగలాపురంలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఇద్దరిపై కేసు నమోదు చేశారు. నాగలాపురం ఎస్ఐ సునీల్ తెలిపిన వివరాల మేరకు నాగలాపురం మండలం అనామత్తు కండ్రిగకు చెందిన న కె. బాబు (40) సత్యవేడు ఏపీఎస్ఆర్టీసీ డిపోలో కాంట్రాక్ట్ డ్రైవర్గా పనిచేస్తున్నాడు. విధులలో భాగంగా ఈనెల 18వ తేదీ మధ్యాహ్నం సత్యవేడు నుంది తిరుపతి కి వెళుతుండగా ఊత్తుకోట అంబేద్కర్ సర్కిల్ వద్ద బస్సు ఆపే విషయంలో నాగలాపురంకు చెందిన కొంతమంది వ్యక్తులతో డ్రైవర్ బాబుకు వాగ్వివాదం జరిగింది. అనంతరం అదే రోజు రాత్రి తిరుగు ప్రయాణంలో 9 గంటలకు నాగలాపురం టిఆర్ఆర్ కళ్యాణ మండపం సమీపంలో నాగలాపురం ఈస్ట్ హరిజనవాడకు చెందిన కాళియప్పన్ మరొక వ్యక్తి బస్సును అడ్డగించి డ్రైవర్,కండక్టర్ను దుర్భాషలాడి బస్సులోనికి ప్రవేశించి డ్రైవ్వ దాడి చేసి గాయపరిచారని తెలిపారు డ్రైవర్,కండక్టర్ మొబైల్ ఫోన్లు, బస్సు తాళాలు బలవంతంగా తీసుకొని, భవిష్యత్తులో తాము చెప్పిన చోట బస్సు ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరించారు. ఈ ఘటన కారణంగా డ్రైవర్ ప్రభుత్వ విధుల్లో అంతరాయం కలగడంతో పాటు బస్సులో ఉన్న ప్రయాణికులకు అసౌకర్యం కలిగింది. అనంతరం నిందితులు మొబైల్ ఫోన్లు మరియు బస్సు తాళాలు తిరిగి ఇచ్చి అక్కడి నుండి వెళ్లిపోయారు. గాయపడిన డ్రైవర్ బాబును డిపో యూనియన్ నాయకులు సత్యవేడు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. డ్రైవర్ బాబు ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన కాళియప్పన్ , వేలుమురుగన్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సునీల్ స్పష్టం చేశారు.

## టీవీ మెకానిక్ శిక్షణ నైపుణ్యం తరగతులు నిర్వహణ



భీమవరం, ఏప్రిల్ 19,మనం బ్యూరోః ఆంధ్రప్రదేశ్ టీవీ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో ఎస్ ఆర్ ఏం యూనివర్సిటీ సహకారంతో పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు బండి దుర్గ ప్రసాద్ అధ్యక్షతన టీవీ మెకానిక్ శిక్షణ నైపుణ్యం క్లాసులు 18వ తేదీ 19 ఆదివారం భీమవరం వీరమ్మ చెరువు దగ్గర అంబేద్కర్ భవన్ లో జరిగినవి. దీనికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర టీవీ మెకానిక్ ట్రేడ్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ట్రైనర్ ధర్మవరపు రవికుమార్ ,నూతన అధ్యక్షులు బొడ్డు నరసింహారావు , మాజీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు చెరుకూరి దుర్గాప్రసాద్ , కుటుంబ సంక్షేమ ట్రస్ట్ వైస్ చైర్మన్ మానేం బసవరాజు , బాపట్ల సుభాని , పాల్గొని ఆంధ్రప్రదేశ్ లో ఉన్న పదివేల మంది టీవీ మెకానిక్లు సమస్యలను స్టేట్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో రాష్ట్ర నారా చంద్రబాబు నాయుడు ని మరియు లోకేష్ బాబు ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుని వెళ్ళుటకు కార్యచరణ చేయుచున్నాము అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లి బ్రహ్మాజీ నాయుడు, గుబ్బల శ్రీను, జామితర చంద్రశేఖర్,కొట్టోజు భాస్కర్ , సన్నీ బుజ్జి , గుండి గోయిల రాంబాబు , ఆకివీడు రవి , నల్ల శివకుమార్ , పామర్తి సత్యనారాయణ ,శ్రీకాకుళం ఉమా శంకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ హంగులతో సూర్యాలంక బీచ్

- రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ




బాపట్ల, ఏప్రిల్ 19 (మనం న్యూస్)ః పర్యాటక కేంద్రమైన సూర్యాలంక సముద్ర తీరాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ 'స్వదేశీ దర్శన్ 2.0' పథకం కింద రూ.97.52 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులను ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సూర్యాలంక తీర ప్రాంతంలోని కాటేజీలు, పర్యాటకులు సేదతీరే ప్రదేశాలు, మౌలిక వసతులను స్వయంగా పరిశీలించిన ఆయన, ఏపీటీడీసీ ఆధ్వర్యంలో నడుస్తున్న హరిత రిసార్ట్సు సందర్శించి గదుల లభ్యత, సేవల నాణ్యత, రెస్టారెంట్ ఆహార ప్రమాణాలపై ఆరా తీశారు. బీచ్ పరిసరాల్లో పరిశుభ్రత నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. పర్యాటకుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని, సముద్ర స్నానాలకు వచ్చే సందర్శకుల రక్షణ కోసం లైఫ్ గార్డులు, హెచ్చరిక బోర్డులు, నిఘా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని అధికారులను ఆదేశించారు. సూర్యాలంక బీచ్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారని, అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బాపట్ల జిల్లాను పర్యాటక హబ్గా అభివృద్ధి చేసే దిశగా ఈ ప్రాజెక్టులు కీలకమని, రాబోయే రోజుల్లో మరిన్ని వినోద కార్యక్రమాలు, ఆధునిక వసతులు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.

స్వదేశీ దర్శన్ 2.0 పనుల పురోగతిని సీఎం ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీవీఎం చైతన్య, మేనేజర్లు సతీష్, నాగభూషణం, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, కాంట్రాక్టర్ సతీష్, డివిజన్ కార్యాలయ సిబ్బంది, యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐపీఎల్ మందు పిచికారీ క్షణాల్లో పంట బూడిద రైతు కన్నీటి గాథ

- పంట కాపాడాలనుకున్న రైతుల గుండెల్లో గాయం
- ఐపీఎల్ పురుగుమందుతో ఎకరాక్కు 35 వేల నష్ట రైతుల ఆర్తనాదం




పెనుగొండ ఏప్రిల్ 19 మనం న్యూస్ : ఆరుగాలం ఎండనక, వాననక రాత్రింబవులు పొలాల్లో చెమటోడ్చి కష్టపడే రైతు జీవితం ఒక్కరోజులో కూలిపోవడం ఎంత వేదనకరమో ఈ ఘటన చూపిస్తోంది. తన కడుపు నింపుకోవడానికే కాదు దేశానికి అన్నం పెడదామనే ఆశతో పంటను పెంచిన రైతు, చివరికి పంట చేతికొచ్చే సమయంలోనే ఆ పంట నాశనమైపోతే అతని హృదయం ఎలా విరిగిపోతుందో చెప్పలేనిది. ఇప్పుడు అదే దుస్థితి పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గంలోని వాసవి పెనుగొండ శివారు చెరుకువాడ రైతులది. చేను పొట్ట దశలో ఉండగా పొడ తెగులు నియంత్రణ కోసం రైతులు ఐపీఎల్ పురుగుమందు కంపెనీకి చెందిన సోలిడ్ మందును పిచికారి చేశారు. అయితే పంటను కాపాడాల్సిన ఆ ఐపీఎల్ పురుగుమందే పంటను కాల్చేసినట్టు మారింది. పిచికారి చేసిన తదనంతరం వరి చేలు మాడిపోవడంతో రైతులు షాక్కు గురయ్యారు. సుమారు 12 ఎకరాల్లో పంట పూర్తిగా నాశనం కావడంతో రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. పంట చేతికి వచ్చే సమయంలో ఇలా జరిగిందంటే మా కుటుంబాల పరిస్థితి ఏంటి? అంటూ రైతులు వేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాక్కు 35 వేల వరకు పెట్టుబడి పెట్టామని, ఇప్పుడు అప్పుల బారిన పడే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐపీఎల్ పురుగుమందు వాడిన తర్వాతే ఈ నష్టం జరిగిందని రైతులు స్పష్టంగా చెబుతున్నారు. ప్రభుత్వ ప్రజాప్రతినిధులు అధికారులు రైతులకు కంటి తుడుపు మాటలు కాకుండా చేతలతో సంబంధిత ఐపీఎల్ పురుగు మందుల కంపెనీ యజమానులతో సంప్రదింపులు జరిపి ఆర్థికంగా చితకపోయిన రైతులను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## 'అన్న క్యాంటీన్' లలో అందరికీ ఒక రోజు ఉచితంగా ఆహారం పంపిణి



అనంతపురం ఏప్రిల్ 19 (మనం బ్యూరో ) నేడు ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి 269 అన్న క్యాంటీన్ల లో నేడు పూర్తి ఉచితంగా భోజనం అందిచాలని అన్న కాంటీన్ సిఈఓ కు రూ. 76 లక్షల చెక్ ను నారా భువనేశ్వరి అందించి తన గొప్ప మనసును చాటుకున్నారని అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసి జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు పేర్కొన్నారు.ప్రతి పేదవాడి కడుపు నింపాలనే మహోన్నత ఆలోచనతో అన్న క్యాంటీన్లు ప్రారంభించిన విధానాన్ని, ఎంతో గౌరవంగా, పరిశుభ్రమైన ప్రదేశంలో, పౌష్టికాహారాన్ని అందిస్తున్న విధానాన్ని ప్రజలకు వివరించాలి. ఇప్పటి వరకు అన్న క్యాంటీర్ల ద్వారా 8.80 కోట్ల మంది భోజనాలు చేశారు. అంటే రోజుకు సరిసరి 2.70 లక్షల మంది రూ.5 లకే కడుపు నింపుకుంటున్నారు. శ్రీమతి భువనేశ్వరి ఇచ్చే విరాళం ద్వారా ఇన్ని లక్షల మందికి మూడు పూటలా ఉచితంగా ఆహారం అందిస్తున్నారు. విరాళాలు ఇచ్చేందుకు ప్రజలను ప్రోత్సహించే విధంగా, మంచి దాతృత్వ కార్యక్రమంగా దీన్ని ప్రచారం చేయాలని ఆయన టిడిపి నేతలకు తెలిపాడు.

## సునీల్‌కుమార్‌ని పరామర్శించిన తమ్మిర్చి



కొయ్యలగూడెం,ఏప్రిల్ 19 మనం ప్రతినిధిః ఐపీఎస్ అధికారి పి.వి సునీల్ కుమార్ కుటుంబంలో జరిగిన విషాదం పట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి,మాజీ ఎంపీటీసీ తమ్మిర్చి బ్రాహ్మయ్య గాఢ సంతాపం వ్యక్తం చేశారు. పి.వి సునీల్ కుమార్ తండ్రి గంగరాజు ఇటీవల మరణించడం తమను తీవ్రంగా కలచివేసిందని ఆయన పేర్కొన్నారు.సమాజంలో మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తిగా గంగరాజును గుర్తు చేసుకుంటూ, ఆయన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ విషాద ఘటన పట్ల స్థానిక నాయకులు,కార్యకర్తలు కూడా సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు మానసిక ధైర్యం చెప్పారు.

# బోణీ కొట్టిన కేకేఆర్

## కేకేఆర్‌ను గెలిపించిన రింకు సింగ్



ఐపీఎల్ 2026లో కోల్ కతా నైట్ రైడర్స్ ఎట్టకేలకు బోణీ కొట్టింది. సొంతగడ్డపై రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన మ్యాచ్ లో కేకేఆర్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 155 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో ఆరంభంలో తడబడిన కేకేఆర్.. తర్వాత పుంజుకుని 19.4 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి టార్గెట్ ని పూర్తి చేసింది. రింకు సింగ్ (53*; 34 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్ లు) కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టును విజయతీరాలకు చేర్చాడు. అనుకుల్ రాయ్ (29*; 16 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్స్ లు) రాణించాడు. 86 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి కోల్ కతా ఓటమి దిశగా సాగింది. ఈ దశలో రింకు, అనుకుల్ రాయ్ కేకేఆర్ ను ఆదుకున్నారు. ఈ జోడీ 37 బంతుల్లోనే 76 పరుగులు చేసింది. కామెరూన్ గ్రీన్ 27, రొవ్మన్ పావెల్ 23 పరుగులు చేశారు. ఏడు మ్యాచ్ ల్లో కోల్ కతాకు ఇది తొలి విజయం. ఐదు మ్యాచ్ ల్లో ఓటమిపాలవ్వగా ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది.

తొలుత రాజస్థాన్ బ్యాటర్లలో ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ (46; 28 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సు) టాప్ స్కోరర్ గా నిలిచాడు. మరో ఓపెనర్ యశస్వి జైస్వాల్ (39; 29 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్ లు) రాణించాడు. హెట్ మయర్ 15, రియాన్ పరాగ్ 12 పరుగులు చేశారు. ధ్రువ్ జురెల్ (5), డొనావన్ ఫెరీరా (7), రవీంద్ర జడేజా (9) సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. కోల్ కతా బౌలర్లలో వరుణ్ చక్రవర్తి 3, సునీల్ నరైన్ 2 వికెట్లు తీశారు. కార్తిక్ త్యాగి 19 ఓవర్లో ఏకంగా మూడు వికెట్లు పడగొట్టాడు.

## క్యాచ్‌లు జారవిడవడం మా కొంపముంచింది

ఐపీఎల్ 2026 సీజన్ లో రాజస్తాన్ రాయల్స్ వరుసగా రెండో పరాజయాన్ని మూటగట్టుకుంది. ఆదివారం కేకేఆర్ చేతిలో రాజస్తాన్ రాయల్స్ 4 వికెట్ల తేడాతో పరాజయం చవిచూసింది. మ్యాచ్ ఓటమిపై పరాగ్ స్పందించాడు. క్యాచ్లు జారవిడవడం తమ కొంప ముంచిందని



రాజస్తాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ తెలిపాడు.

మ్యాచ్ ముగిసిన అనంతరం పరాగ్ మాట్లాడుతూ.. 'బ్యాటింగ్ చేస్తున్న సమయంలో తొలి నాలుగు ఓవర్లు ముగిసేసరికి ఈ పిచ్ పై 170 పరుగులు చేస్తే విజయం సాధించొచ్చు అని భావించాం. కానీ 10 పరుగులు వెనుకబడ్డాం. మా బౌలర్లు కష్టపడ్డారు. కానీ ఫీల్డింగ్ లో కొన్ని తప్పులు చేశాం. క్యాచ్ లు జారవిడవడం మా కొంపముంచింది. అయితే ఈడెన్ గార్డెన్స్ పిచ్ స్పిన్నర్లకు అనుకూలంగా ఉంది.

కానీ మా జట్టులో ఇవాళ పేసర్లు ఎక్కువగా ఉండడం, బిష్ణోయ్ మాత్రమే రెగ్యులర్ స్పిన్నర్ గా ఉండడం మాకు ప్రతికూలంగా మారింది. బ్రిజేశ్ శర్మ ఇవాళ చాలా బాగా బౌలింగ్ వేశాడు. 14, 16వ ఓవర్లో అతను సూపర్ గా బౌలింగ్ చేశాడు. బిష్ణోయ్ బౌలింగ్ పూర్తైన తర్వాత క్రీజులో ఇద్దరు ఎడమచేతి బ్యాటర్లు ఉండడం, ఆ సమయంలో మా వద్ద స్పిన్ బౌలర్ లేకపోవడం కూడా ఓటమికి దారి వేసిందని చెప్పొచ్చు.

ఇవాళ బ్యాటింగ్ లో కూడా ఆశించినంత స్థాయిలో రాణించలేకపోయాం. రెండు ఓటములు వచ్చినంత మాత్రాన వెనక్కి తగ్గినట్లు కాదు. మళ్లీ పుంజుకుంటాం. ఇక ' అని చెప్పుకొచ్చాడు. మ్యాచ్ విషయానికొస్తే తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్తాన్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 155 పరుగులు చేసింది. అనంతరం కేకేఆర్ 19.4 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 161 పరుగులు చేసి విజయం సాధించింది.

## రేసింగ్‌లో విషాదం.. తృటిలో తప్పించుకున్న వెర్ స్టాపెన్!

ఫార్ములావన్ రేసింగ్ లో విషాదం చోటుచేసుకుంది. శనివారం జర్మనీలోని నుర్బుర్గ్ రింగ్ లో జరిగిన నుర్బుర్గ్ రింగ్ లాంగ్ స్రెకెన్ సిరీస్ (ఎన్ఎస్ఎల్) క్వాలిఫయింగ్ రేసు విషాదాంతమైంది. ఏడు రేసింగ్ కార్లు ఒకదానితో ఒకటి ఢీకొట్టడంతో వెటరన్ రేసింగ్ డ్రైవర్ 66 ఏళ్ల జుహా మియెట్టినెన్ ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం జుహా మియెట్టియెన్ బీఎండబ్ల్యూ 325ఐ రేసింగ్ కారుకు డ్రైవర్ గా ఉన్నాడు. ఇక ఇదే రేసులో పాల్గొన్న నాలుగుసార్లు ఫార్ములా వన్ చాంపియన్ మాక్స్ వెర్ స్టాపెన్ సహా మిగతా డ్రైవర్లు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. నాలుగు గంటలపాటు జరగాల్సిన ఈవెంట్ లో రేస్ ప్రారంభమైన 25 నిమిషాలకే ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ట్రాక్ లోని క్లోస్టర్ టాల్ వద్ద ఎత్తులో ఉన్నప్పుడు సెకన్ల వ్యవధిలో ఏడు కార్లు ఒకదానితో ఒకటి ఢీకొట్టాయి.

దీంతో అప్రమత్తమైన సిబ్బంది వెంటనే రేసును నిలిపేశారు. సంఘటనా




స్థలానికి చేరుకున్న పారా మెడికల్ సిబ్బంది జుహా మియెట్టియెన్ ను కారులో నుంచి బయటికి తీసినప్పటికీ అప్పటికే అతడు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. మిగతా వారిని ఆసుపత్రికి తరలించారు. ఇందులో వెర్ స్టాపెన్ కూడా ఉన్నాడు. కాగా మియెట్టియెన్ మరణంపై ఎన్ఎస్ఎల్ నిర్వాహకులు విచారం వ్యక్తం చేశారు. ఇక మోటార్ స్పోర్ట్స్ నియంత్రణ సంస్థ (ఎఫ్ఐఏ) విచారం వ్యక్తం చేసింది. మియెట్టియెన్ మృతికి సంతాపం తెలిపిన ఎఫ్ఐఏ అతని కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపింది. ఇక షెడ్యూల్ ప్రకారం ఆదివారం రేస్ జరుగుతుందని ఎన్ఎస్ఎల్ తెలిపింది.

## అజింక్య రహానే చెత్త రికార్డు..



ఐపీఎల్-2026లో కోల్ కతా నైట్ రైడర్స్ కెప్టెన్ అజింక్య రహానే తన పేలవ ఫామ్ ను కొనసాగిస్తున్నాడు. ఈ ధనాధన్ లీగ్ లో భాగంగా ఈడెన్ గార్డెన్స్ వేదికగా రాజస్తాన్ రాయల్స్ తో జరిగిన మ్యాచ్ లో రహానే ఖాతా తెవకుండానే పెవిలియన్ కు చేరాడు. రాజస్తాన్ పేసర్ నంద్రీ బర్గర్ బౌలింగ్ లో వికెట్ కీపర్ కు క్యాచ్ ఇచ్చి రహానే ఔటయ్యాడు.

అంతకుముందు గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచ్ లో కూడా రహానే గోల్డెన్ డక్ గా వెనుదిరిగాడు. తద్వారా ఈ వెటరన్ ఆటగాడు ఓ అవాంఛనీయ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సార్లు డకౌట్ అయిన ఓపెనర్ గా రహానే నిలిచాడు. రహానే ఇప్పటివరకు 12 సార్లు ఖాతా తెరవకుండానే ఔటయ్యాడు. ఇంతకుముందు ఈ రికార్డు మాజీ వికెట్ కీపర్ బ్యాటర్ పార్థివ్ పటేల్(11) పేరిట ఉండేది. తాజా మ్యాచ్ తో పార్థివ్ ను రహానే అధిగమించాడు.

## పవన్ ఆరోగ్యంపై అన్నయ్య అప్డేట్..

రెండు తెలుగు రాష్ట్రాలకి పవర్ స్టార్ అలాగే ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోసం ఊహించని విధంగా సినీ, రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్న సంగతి తెలిసిందే. అయితే పవన్ కి ఇటీవల ఓ మీటింగ్ సమయంలో జరిగిన అస్వస్థత నిమిత్తం ట్రీట్మెంట్ జరిగింది. దీనితో దేశ ప్రధాని నరేంద్ర మోడీ నుంచి మన టాలీవుడ్ సహా పొలిటికల్ లీడర్స్ కూడా తమ స్పందన తెలియజేసి పవన్ త్వరగా కోలుకోవాలని ఎన్నడూ లేని విధంగా స్పందించారు. మన తెలుగు నుంచి అయితే ఎన్టీఆర్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, రామ్ చరణ్ అలాగే ఇతర బిగ్ స్టార్స్ పోస్ట్ చేశారు. అయితే పవన్ ఆరోగ్యానికి సంబంధించి మెగాస్టార్ చిరంజీవి అప్డేట్ అందించడం జరిగింది. పవన్ కి మెడికల్ ప్రొసీజర్ విజయవంతంగా జరిగింది. ఇప్పుడు తన ఆరోగ్యం నిలకడగా ఉంది. కోలుకుంటున్నాడు. వైద్యులు ఒక వారం పాటు విశ్రాంతి సూచించారు. అప్పుడు మళ్ళీ సాధారణ స్థితికి తాను వస్తాడని తెలిపినట్టు చిరు తెలిపారు. అలాగే అలాగే తన తమ్ముడు ఆరోగ్యంపై ఇంతమంది చూపిస్తున్న ప్రేమకి, ఆప్యాయతకి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని చిరంజీవి తెలిపి ముగించారు.

## వివాదంపై ప్రకాశ్ రాజ్ క్లారిటీ!

నటుడు ప్రకాశ్ రాజ్ శ్రీరాముడిపై చేసిన కామెంట్స్ వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. అయితే, తాజాగా ప్రకాశ్ రాజ్ తాను చేసిన కామెంట్స్ పై స్పందించారు. సోషల్ మీడియా వేదికగా ప్రకాశ్ రాజ్ మాట్లాడుతూ.. 'ఇటీవల నేను ఓ సాహితీ కార్యక్రమంలో ఇచ్చిన ప్రసంగంలోని కొన్ని మాటలను మాత్రమే తీసుకుని కొందరు వక్రీకరించారు. నేనేదో



అవతారపురుషుడు శ్రీరాముడి గురించి తప్పుగా మాట్లాడానని, హిందువుల మనోభావాలను గాయపరిచానని నా పై ప్రచారం చేస్తున్నారు.

కానీ, ఆ ప్రచారాల్లో ఎలాంటి వాస్తవం లేదు. అయినా, అన్ని ధర్మాలను, అందరినీ ప్రేమించే నాకు ఆ అవసరం లేదు. కొందరు రాజకీయ నాయకులు నేను అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక.. నన్ను హిందూ వ్యతిరేకిగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారు. అలాంటి వాటిని నేను పట్టించుకోను. నాకు న్యాయం అనిపించిన ప్రతి అంశం పై నేను పోరాడతాను' అని ప్రకాశ్ రాజ్ చెప్పుకొచ్చారు.

## దీపికా, రణ్వీర్‌ల గుడ్ న్యూస్ వారికి టెన్షన్ తీసుకొస్తుందా!

బాలీవుడ్ స్టార్ కపుల్ రణ్వీర్ సింగ్ అలాగే దీపికా పదుకోణ్ లు ఇప్పుడు పలు భారీ సినిమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. రణ్వీర్ సింగ్ ఇండియన్ సినిమా దగ్గర బిగ్గెస్ట్ హిట్ ని కొట్టాడు. కానీ దీనిపై ఎలాంటి స్పందన అందించలేదు అని సొంత భర్త సక్సెస్ ని కూడా ఆమె ఓర్వలేదా అంటూ అనేక ట్రోల్స్, కామెంట్స్ వచ్చాయి. కానీ అనూహ్యంగా ఈ కామెంట్స్ మధ్యలో దీపికా, రణ్వీర్ లు మరో ప్రెగ్నెన్సీ అనౌన్స్ చేయడం స్ప్రజింగ్ గా మారింది. దీనితో వీరి నడుమ ఎలాంటి గ్యాప్ లేదని ఒక క్లారిటీ వచ్చింది. కానీ ఈ గుడ్ న్యూస్



మాత్రం కొందరిలో కొంచెం టెన్సన్ తెచ్చింది. వర్క్ పరంగా దీపికా ఎంత పక్కాగా ఉంటుంది అనేది అందరికీ తెలిసిందే. దీనితో ఇపుడు ఆమె చేస్తున్న సినిమాల పరిస్థితి ఏంటి? చేయనున్న సినిమాల సంగతి ఏంటి అనేది ఇప్పుడు నుంచే ప్రశ్నగా మారింది. మెయిన్ గా రాకా, ఇతర బాలీవుడ్ సినిమాలలో దీపికా ఇప్పుడు నటిస్తుంది. మరి వాటిని ఆమె పూర్తి చేస్తుందా లేక.. ఆలస్యం చేస్తుందా అనేది ఒకింత టెన్షన్ గా మారింది. సో వీటిని దీపికా ఎలా హ్యాండిల్ చేస్తుందో అనేది చూడాలి.



## మెగాస్టార్ సినిమాలో మరో స్పెషల్ రోల్?

మెగాస్టార్ చిరంజీవి-బాబీ కొల్లి కాంబినేషన్ లో ఓ సినిమా రాబోతుంది. చిరంజీవి కెరీర్ లో 158వ చిత్రంగా తెరకెక్కనున్న ఈ సినిమా పై ఓ క్రేజీ అప్ డేట్ వినిపిస్తోంది. ఈ సినిమాలో ఓ స్పెషల్ రోల్ ఉందని.. ఈ కీలక పాత్ర క్లైమాక్స్ లో వస్తోందని తెలుస్తోంది. ఈ పాత్రలో బాలీవుడ్ సీనియర్ హీరో అనిల్ కపూర్ కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సినిమా సెకండ్ హాఫ్ లో వచ్చే ఫ్లాష్ బ్యాక్ కోసం మెగాస్టార్ సరికొత్త లుక్ లో కనిపించబోతున్నాడు.

పైగా ఈ సినిమాలో ఫ్యామిలీ ఎమోషన్స్ ప్రధానంగా ఉంటాయని తెలుస్తోంది. స్టోరీ కూడా ప్రత్యేకంగా ఉంటుందట. చిరును కొత్తగా చూపించాలనే ఉద్దేశ్యంతో ఈ కథ రాసుకున్నారట బాబీ. కాగా ఈ సినిమాని KVN ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మాతలు వెంకట్ కె నారాయణ, లోహిత్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. కాగా గతంలో చిరు, బాబీ కాంబినేషన్లో వచ్చిన వాల్తేరు వీరయ్య మంచి విజయం సాధించింది.



## 'పెద్ది'లో సంయుక్త?

రామ్ చరణ్ 'పెద్ది' సినిమాకు మామూలు కష్టాలు లేవు. మార్చి, ఏప్రిల్ లో రిలీజ్ అనుకుంటే రెండుసార్లు వాయిదా పడింది. జూన్ లో కచ్చితంగా వస్తుందని నిర్మాత ప్రకటించారు కానీ తేదీ ఎప్పుడు అనేది ఇంకా స్పష్టత ఇవ్వలేదు. మరోవైపు 'పెద్ది'తో కాలు కదిపేందుకు ఐటమ్ సాంగ్ హీరోయిన్ దొరకట్లేదు. మృణాల్, మానస అని పలువురు బ్యూటీస్ పేర్లు గతంలో వినిపించగా ఇప్పుడు ఊహించని భామ పేరు తెరపైకి వచ్చింది. మలయాళ భామ సంయుక్తని ప్రస్తుతం 'పెద్ది' ఐటమ్ కోసం పరిశీలిస్తున్నారట. ఈమె అయినా ఫిక్సవుతుందా లేదా అనేది పక్కనబెడితే సంయుక్త పేరు మాత్రం ఎవరూ ఊహించి ఉండరు. కెరీర్ ప్రారంభం నుంచి పెద్దగా గ్లామర్ చూపించని ఈమె.. గత చిత్రం 'అఖండ 2'లో జాజికాయ అంటూ సాగే పాటలో మాత్రం అందాలన్ని ఆరబోసింది. అటు డ్యాన్స్, ఇటు అందంతో ఆకట్టుకుంది. బహుశా ఆ సాంగ్ చూసి 'పెద్ది' కోసం అడిగారేమో అనిపిస్తుంది. సంయుక్త హీరోయిన్ గా చేసిన 'స్వయంభు'.. పాన్ ఇండియా విడుదలకు సిద్ధమవుతోంది. మరోవైపు 'బ్లాక్ గోల్డ్' అనే లేడీ ఓరియెంటెడ్ తెలుగు మూవీ చేస్తోంది. విజయ్ సేతుపతితో చేసిన 'స్లమ్ డాగ్' కూడా రిలీజ్ కావాల్సి ఉంది. హిందీ, తమిళ, మలయాళంలో తలో చిత్రం చేస్తోంది. భీమ్లా నాయక్, బింబిసార, సర్, విరూపాక్ష, నారీ నారీ నడుమ మురారీ తదితర చిత్రాలతో సక్సెస్ లు అందుకున్న సంయుక్త.. 'పెద్ది'లో ఐటమ్ సాంగ్ చేస్తే మాత్రం కచ్చితంగా ఇంట్రెస్టింగ్ కాంబినేషన్ అవుతుంది.

# తెలంగాణ సత్తెమ్మకు కన్నీటి వీడ్కోలు

## పాడె మోసి నివాళులర్పించిన కేటీఆర్



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 19 (మనం ప్రతినిధి): తెలంగాణ మలిదశ ఉద్యమకారురాలు, వేములవాడ నియోజకవర్గం అగ్రహారానికి చెందిన తెలంగాణ సత్తెమ్మ మృతి పట్ల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించిన కేటీఆర్, స్వయంగా పాడె మోసి తన గౌరవాన్ని చాటుకున్నారు. ఉద్యమ కెరటం సత్తెమ్మ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మలిదశ ఉద్యమంలో సత్తెమ్మది చెరగని ముద్ర. ఉద్యమ సమయంలో ప్రతిరోజూ చురుగ్గా పాల్గొంటూ, 'జై తెలంగాణ' నినాదాన్నే తన ఊపిరిగా మార్చుకున్న ధీరవనితగా ఆమె గుర్తింపు పొందారు. 'స్వరాష్ట్ర సాధన కోసం సత్తెమ్మ చేసిన పోరాటం, ఆమె అంకితభావం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకం. ఆమె మరణం తెలంగాణ ఉద్యమకారుల లోకానికి తీరని లోటు.: కేటీఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అంతిమ యాత్రలో పాల్గొన్న నేతలు సత్తెమ్మ అంతిమ యాత్రలో కేటీఆర్తో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొని నివాళులర్పించారు: వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహ రావు మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమ రాష్ట్ర నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు, స్థానికులు పాల్గొని సత్తెమ్మకు కన్నీటి వీడ్కోలు పలికారు. ఆమె సేవలను స్మరించుకుంటూ అగ్రహారం గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది.

# హిందూ ధర్మం అతి ప్రాచీనమైనది

- హిందూ సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడం మన అందరి బాధ్యత
- ఆకట్టుకున్న భారీ ర్యాలీ విజయవంతమైన హిందూ సమ్మేళనం
- ధర్మరక్షణ పీఠం జగిత్యాల పీఠాధిపతి డాక్టర్ లక్ష్మీనారాయణ స్వామీజీ




నేరేడుచర్ల ఏప్రిల్ 19 మనం న్యూస్: మానవ మనుగడలో హిందూ ధర్మం అతి ప్రాచీనమైనదని మన సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడం మన అందరి బాధ్యత అని జగిత్యాల ధర్మరక్షణ పీఠాధిపతి డాక్టర్ లక్ష్మీనారాయణ స్వామి జి అన్నారు. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో ఆదివారం హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం స్థానిక ఎస్కెఎస్ ఫంక్షన్ హాల్ నందు వైభవంగా ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిర్వహించబడింది. హిందూ పరిరక్షణ సమితి స్థానిక హిందూ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమ్మేళనం ప్రజల నుంచి విశేష స్పందన పొందింది. నేరేడుచర్ల గరిడేపల్లి పాలకవీడు మండలాల నుండి వేలాదిగా హిందూ బంధువులు యువత మహిళలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఉదయం పాత నేరేడుచర్ల అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం శ్రీ రాముడి విగ్రహం ఆంజనేయస్వామి విగ్రహాల తో ఊరేగింపు నిర్వహిస్తూ బైక్ ర్యాలీ తో ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు. సభాధ్యక్షులు గా పులిజాల వెంకట వెంకటరమణ రావు ఆధ్వర్యంలో దీప ప్రజ్వలన చేసి సభని ప్రారంభించారు. హిందూ సమ్మేళన ముఖ్య అతిథి డాక్టర్ లక్ష్మీనారాయణ స్వామీజీ మాట్లాడుతూ హిందూ ధర్మం మన జీవన విధానమని నేటి ఆధునిక యుగంలో సైతం కుటుంబానికి తొలి ప్రాధాన్యతనిస్తూ కుటుంబ విలువలు సాంప్రదాయాలు కాపాడుకుంటూ దేశం కోసం ధర్మం కోసం పని చేయాలన్నారు. ముఖ్య వక్త ఆలే శ్యాం కుమార్ జి మాట్లాడుతూ నేటి ప్రపంచంలో అనేక సంఘటనలు జరుగుతున్నాయని భారతదేశం సురక్షితమని భారతదేశంలో జన్మించడం మనందరి పుణ్యమని శక్తివంతమైన యువత దేశానికి రక్షణగా అవసరమని నేటి ప్రపంచంలో అనేక సంఘటన జరుగుతున్నాయని దేశ రక్షణలో యువత ప్రధాన భూమిక పోషించాలని యువతకు పిలుపునిచ్చారు. కేశవ్ మెమోరియల్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ కళ్లెం స్వప్న మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలపై అవగాహన కలిగి ఉండాలని గాలి భూమి నీరు నేడు కలుషితం అవుతున్నాయని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా వాటిని రక్షించుకోవాలని భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాటిని అందించాలని మన దేశంలో ప్రపంచ దేశాలతో పోలిస్తే భారతదేశం మానవ విలువలతో కూడుకున్నదని కుటుంబ వ్యవస్థ బలంగా ఉండటానికి మన సంస్కృతి సాంప్రదాయాలు నిదర్శనమని అటువంటి కుటుంబ వ్యవస్థను మనం కాపాడుకుంటూ సమాజంతో మమేకమై ఉండాలన్నారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. ఎండను సైతం లెక్కచేయకుండా వేలాదిగా యువత మహిళలు పాల్గొన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పాల్గొన్న మిత్రులందరికీ భోజన వసతిని కల్పించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొనతం చిన్న వెంకటరెడ్డి, దొండపాటి అప్పిరెడ్డి చల్లా శ్రీలత రెడ్డి మెట్టు వేణుగోపాల్ రెడ్డి రాచకొండ రామన్న మాశెట్టి మోహన్ తాటికొండ శ్రీనివాస్ రెడ్డి గెల్లి శ్రీనివాస్ చామకూరి వీరయ్య గౌడ్ సపావత్ రాము, వీరవెల్లి కోటేశ్వరరావు బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పమ్మి రాంబాబు శేఖర్ చారి కొత్త లక్ష్మణ్ వెంపటి వెంకన్న వీరవిల్లి శ్రీలత కొనతం సీతారాం రెడ్డి కొనతం కృష్ణారెడ్డి నాగండ్ల శ్రీధర్ కట్టా గణేష్ రెడ్డి రాచకొండ శేఖర్ కొనతం నాగిరెడ్డి తాళ్ల నరేందర్ రెడ్డి శంకర్ రెడ్డి నీలా శ్రీనివాస్ నటరాజ్ పుల్లయ్య పివిటి జగిని సురేష్ వీరమల్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి



- అగ్నిమాపక అధికారి డాక్టర్ కే బాబు

కోదాడ, ఏప్రిల్ 19(మనం న్యూస్): అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా గుడిబండ రోడ్డులో గల డీమార్ట్ నందు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్ని ప్రమాదాలు జరిగినపుడు ఎలా ఆర్పాలో తగు జాగ్రత్తలు గురించి అగ్నిమాపక అధికారి డాక్టర్ కే బాబు డీ మార్ట్ సిబ్బందితో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు మీరు ఉద్యోగాలు చేస్తున్న ప్రాంతాల్లోనే జరిగినప్పుడు కాకుండా మీరు నివాసం ఉంటున్న గ్రామాలలో జరిగినప్పుడు మీరు ఆ ప్రమాదాన్ని నివారించడానికి కూడా సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిమార్ట్ మేనేజ్మెంట్, ఫైర్ సిబ్బంది ఎం శ్రీనివాస్, లీడింగ్ ఫైర్ ఫైటర్ డి ప్రకాష్, ఫైర్ ఫైటర్ జి శ్రీనివాసరావు, ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాల మినీ స్టేడియంలోలో రేపు జరగనున్న గులాబీ గర్జన



- కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ
- గులాభిమయంగా మారిన జగిత్యాల పట్టణం


జగిత్యాల ఏప్రిల్ 19 ( మనం ప్రతినిధి ): బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు బహిరంగ సభకు సర్వం సిద్ధమైంది. దాదాపు ఏడాది కాలం తర్వాత కేసీఆర్ ప్రజల ముందుకు వస్తుండటంతో, ఈ ప్రజా ఆశీర్వాద సభ పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. జగిత్యాల నియోజకవర్గ రాజకీయ సమీకరణాల్లో పలు మార్పులు చోటు చేసుకోబోతున్న ఈ సభ కేవలం రాజకీయ ప్రసంగాలకే పరిమితం కాకుండా, కీలక చేరికలకు వేదిక కానుంది. సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అధికారికంగా బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోనున్నారు. కేసీఆర్ స్వయంగా ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించనున్నారు. ఇది ఉత్తర తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులకు సంకేతంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే సభ ఏర్పాట్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, ఎమ్మెల్యేలు సంజయ్, కౌశిక్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి తదితరులు తో కలిసి రెండు సార్లు పర్యవేక్షించారు., సభకు వచ్చే కార్యకర్తలకు, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు సమకూర్చారు

**రేపు జరిగే సభలో కేసీఆర్ ఏం మాట్లాడబోతున్నారు?**

చాలా కాలం తర్వాత మైక్ పట్టనున్న కేసీఆర్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎలాంటి విమర్శలు చేస్తారు? హామీల అమలుపై సర్కారును ఎలా నిలదీస్తారు? అన్నది ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్గా మారింది. ముఖ్యంగా రైతాంగ సమస్యలు, సాగునీటి ప్రాజెక్టుల స్థితిగతులపై కేసీఆర్ ఘాటుగా స్పందించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# బైకు ట్రాక్టర్ డీ

## ఒకరు మృతి, మరొకరి పరిస్థితి విషమం



సూర్యాపేట, ఏప్రిల్ 19, మనం న్యూస్: బైకు, ట్రాక్టర్ లు డీకొన్న సంఘటన ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా, మరొకరి పరిస్థితి విషమంగా మారిన సంఘటన సూర్యాపేట మండల పరిధిలోని కుసుమవారిగుడెం సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట మండలం కాసరాబాద గ్రామానికి చెందిన కల్లు సందీప్ తన మిత్రునితో కలిసి సూర్యాపేట వైపు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ను ఒక్కసారిగా ఢీకొట్టడంతో సందీప్ తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. మిత్రుని పరిస్థితి విషమంగా ఉండటంతో, విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వారిరువురిని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు.


# ఎంపీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన పీక కిరణ్

- తెలంగాణ ఆత్మగౌరవంపై దాడి బీజేపీ ఎంపీ



మల్హర్, ఏప్రిల్. 19(మనం న్యూస్): మల్హార్ మండలం కొయ్యూరు గ్రామంలోని పత్రిక విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన బాధ్యతారహిత మరియు అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ఏర్పాటును తక్కువ చేసి చూపే ఈ వ్యాఖ్యలు, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంపై నేరుగా దాడి అని కిరణ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం పాలక వర్గాల దయతో లభించిందేమీ కాదని, విద్యార్థులు, యువత, కార్మికులు, రైతులు మరియు ప్రగతిశీల శక్తుల దశాబ్దాల పోరాట ఫలితమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వేలాది యువకులు ప్రాణత్యాగం చేశారని, ఆ చారిత్రక పోరాటాన్ని తక్కువ చేసి చూపడం అమరవీరులకు మరియు ప్రజల ప్రజాస్వామ్య ఆశయాలకు అవమానమని అన్నారు.అలాంటి వ్యాఖ్యలు ప్రాంతీయ ఆశయాలను మరియు ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తాయని, విభజనాత్మక మరియు ఫెడరల్ వ్యతిరేక ధోరణిని ప్రతిబింబిస్తాయని తెలిపారు. తెలంగాణ బీజేపీ నాయకుల మౌనం పట్ల కూడా ఆందోళన వ్యక్తం చేశారు.ఇలాంటి వ్యాఖ్యలను ప్రజలు గట్టిగా ప్రతిఘటిస్తారని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఏ ప్రయత్నాన్నీ సహించబోమని కిరణ్ హెచ్చరించారు.

# ఘోర రోడ్డు ప్రమాదం ఒకరు మృతి



భీమదేవరపల్లి ఏప్రిల్ 19 మనం న్యూస్: భీమదేవరపల్లి క్రాస్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం ఒకరు మృతి చెందారు. స్థానిక ఎస్సై ఎం రాజు తెలిపిన వివరాల ప్రకారం భీమదేవరపల్లి గ్రామ బస్టాండ్ సమీపంలో హుస్నాబాద్ నుండి హనుమకొండ వైపు వెళ్లే ప్రధాన రహదారి వెంబడి ఇండియన్ పెట్రోల్ పంపు సమీప వద్ద మూలమలుపులో టీఎస్ 02 ఎఫ్జి 0398 గల కారులో ముగ్గురు వ్యక్తులు ప్రయాణిస్తుండగా అదుపుతప్పి ఘోర ప్రమాదానికి గురికాగా ఛీరుమల్ల భాస్కర్ అక్కడికక్కడే బలిసింది మిగతా ఇద్దరు తీవ్ర గాయాలతో విషమ పరిస్థితుల్లో ఉండగా వరంగల్ ఎంజిఎం ఆస్పత్రికి తరలించారు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నావని ఎస్ఐ రాజుతెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదు

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 19, మనం న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు మహిళా రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని 18 వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ ఊర రామ్మూర్తి తెలిపారు. ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బీసీ మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తుందని, అందుకు బిజెపి ఒప్పుకోలేదన్నారు. 30 ఏళ్ల నుంచి ఈ బిల్లు పెండింగ్ లో ఉందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందని బిజెపి దుష్ప్రచారం చేస్తుందని ఆయన అన్నారు. బిసి మహిళకు రిజర్వేషన్ కల్పిస్తేనే తాము ఒప్పుకుంటామని 2023 లో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధి తెలియజేశారని గుర్తు చేశారు. బిజెపికి చిత్తశుద్ధి ఉంటే మహిళా రిజర్వేషన్లలో బీసీల వాటా తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు బయ్య మల్లికార్జున్, హమీద్ ఖాన్ పాల్గొన్నారు.

# 'సర్వజ్ఞ'లో ఘనంగా 'లిటిల్ స్టార్స్' గ్రాడ్యుయేషన్ డే



ఖమ్మం, ఏప్రిల్ 19(మనం న్యూస్): ఖమ్మం పట్టణం వీడీవోస్ కాలనీలోని సర్వజ్ఞ స్కూల్లో 'ప్రీ-ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే' వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది, ఖమ్మం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ప్రతినిధి పి. సంధ్యారాణి, సర్వజ్ఞ విద్యా సంస్థల ఛైర్మన్ ఆర్.వి.నాగేంద్ర కుమార్, డైరెక్టర్ నీలిమ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం పి. సంధ్యారాణి మాట్లాడుతూ అమెరికా, ఇండియా విద్యా విధానాల మధ్య తేడాలను వివరించారు. విద్యార్థులు స్వయం ప్రతిపత్తితో ఎదిగేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, చదువుతో పాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలని సూచించారు. బేసిక్ ఎడ్యుకేషన్ అనేది ఒక చక్కని విలువలు తెలిపే.ది ఈ స్థాయినుంచే పిల్లల భవిష్యత్తు అనేది ఆదారపడి ఉంటుందని వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను నిరంతరం గమనించాలని కోరారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ, లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని చేరుకోవడానికి కృషి చేయాలని సందేశమిచ్చారు. 'సర్వజ్ఞ' విద్యాసంస్థలు విద్యారంగంలో విశేష అనుభవం కలిగిన అధ్యాపకులచే మొదలయి నేడు కాలేజీ స్థాయివరకు ఎదగడం ఖమ్మం పట్టణంలో ఎంతో గర్వకారణం అని కొనియాడారు.ఛైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ చదువే అతిపెద్ద ఆస్తి అని, చిన్న వయస్సు నుండే సరైన విద్యను అందించడం ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోగలరని తెలిపారు. సర్వజ్ఞ స్కూల్ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తోందని, ఉత్తమమైన విద్యను అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. డైరెక్టర్ ఆర్.వి. నీలిమ మాట్లాడుతూ విద్యార్థుల ఎదుగుదలను చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు, ఇతర ప్రదర్శనలు ఆహూతులను మంత్రముగ్ధులను చేశాయి.

# ప్రథమ భూదాత సేవలు చిరస్మరణీయం

## భూదాన ఉద్యమం స్ఫూర్తి పాదయాత్రను ప్రారంభించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం







హైదరాబాద్, ఏప్రిల్ 19 : ప్రథమ భూదాత వెదిరె రామచంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయమని, భూదానోద్యమం స్ఫూర్తితో నిర్వహించే వజ్రోత్సవాల పాదయాత్ర ద్వారా యువతలో సామాజిక స్పృహ పెంపొందించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. భూదానోద్యమానికి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా రంగారెడ్డి జిల్లా శివరాంపల్లిలోని కస్తూర్బా ప్రకృతి చికిత్సాలయం నుంచి 'భూదాన ఉద్యమం స్ఫూర్తి పాదయాత్ర'ను గురువారం పోచంపల్లి మునిసిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లుతో కలిసి ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. భూదానోద్యమం సమాజంలో సమానత్వం, సేవాభావం పెంపొందించడంలో కీలకపాత్ర పోషించిందన్నారు. పాదయాత్ర ద్వారా యువతలో సామాజిక స్పృహ పెంపొందించాలని కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, సంఘమిత్ర సంస్థ చైర్మన్, ప్రొఫెసర్ తడక యాదగిరి, పట్నం కృష్ణకుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, పాదయాత్రికులు తడక నర్సింహ, కొయ్యడ నర్సింహగౌడ్, గుజ్జ సత్యనారాయణ, పట్నం పారిజాత, చక్రాల నర్సింహ, పిల్లలమర్రి దేవేందర్, రాపోలు జ్ఞానేశ్వర్, చింతకింది రమేష్ సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

**భూదాన్ వజ్రోత్సవాల పాదయాత్ర..**

1951లో వినోబాభావే సేవాగ్రామ్ నుంచి పోచంపల్లి వరకు పాదయాత్రన వచ్చి భూదాన్పోచంపల్లిలో భూదానోద్యమానికి ఏప్రిల్ 18న అంకురార్పణ చేశారని అన్నారు. భూదాన యజ్ఞానికి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ నెల 18న నిర్వహించే వజ్రోత్సవం పురస్కరించుకుని శివరాంపల్లి నుంచి పోచంపల్లి వరకు పాదయాత్రను పోచంపల్లి మునిసిపాలిటీ, సంఘమిత్ర సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్నారు.

గురువారం నుంచి 18 వ తేదీ వరకు పాదయాత్ర సాగనుంది. గురువారం రంగారెడ్డి జిల్లా శివరాంపల్లిలోని కస్తూర్బా ప్రకృతి చికిత్సాలయం నుంచి ఉదయం 9 గంటలకు పాదయాత్ర ప్రారంభమైంది. రాత్రికి పెద్ద అంబర్పేటకు చేరుకుంటుంది. రాత్రి అక్కడే సత్యం టెక్నో స్కూల్లో బస చేసిన అనంతరం శుక్రవారం ఉదయం పెద్దఅంబర్పేట నుంచి పాదయాత్ర మొదలై బాటసింగారం మీదుగా పోచంపల్లి మండలం జలాల్పురంలోని స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థ (ఎస్ఆర్టీఆర్ఐ) వరకు కొనసాగుతుంది. తిరిగి శనివారం ఉదయం ఎస్ఆర్టీఆర్ఐ నుంచి ప్రారంభమై జలాల్పురం నుంచి పోచంపల్లి చేరుకుంటుంది. పోచంపల్లి పట్టణంలోని చౌటుప్పల్ చౌరస్తాలోని ప్రథమ భూదాత వెదిరె రామచంద్రారెడ్డి విగ్రహావిష్కరణ అనంతరం వినోబామందిరం వరకు చేరుకుటుందని పాదయాత్ర నిర్వాహకులు తడక యాదగిరి, పట్నం కృష్ణకుమార్ తెలిపారు.

# ఘనంగా హిందూ కుటుంబాల మహాసమ్మేళం



ములుగు, ఏప్రిల్ 19(మనంన్యూస్): ఘనంగా హిందూములుగు మండలంలోని క్షీరసాగర్లో హిందూ కుటుంబాల మహా సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేటజిల్లా సర్పంచ్ల ఫక్షరం అధ్యక్షుడు కొన్యాల బాల్రెడ్డి మట్లాడుతూ ప్రపంచంలో అత్యంత గొప్ప నాగరికత భారతదేశానిది అని అన్నారు. భారతదేశంలో ఉన్న సనాతన హిందూ ధర్మం గొప్పదనం ప్రపంచానికే తెలిసిందన్నారు. అయితే ఇంత గొప్పదేశంలో పుట్టిన మనకు దేశ ఔనత్యం గురించి తెలియదన్నారు. ప్రపంచం బాగుండాలని, అన్ని దేశాలు బాగుండాలని, మన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనం దరిపై ఉందని గుర్తు చేశారు. మహాభారత, భగవద్గితను చదివి అహింసను వదలాలన్నారు.

# నెరవేరిన రైతన్నల దశాబ్దాల కల

- మంత్రి సత్యకుమార్ చొరవ, కృషితో వందలాది ఎకరాలకు అందనున్నసాగునీరు
- బూదలమ్మ చెరువు నుండి చింతకుంట చెరువుకు
- ఫీడర్ (లింక్) ఛానల్ నిర్మాణ పనులకు శ్రీకారం
- రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది మంత్రి సత్య కుమార్



ముదిగుబ్బ, ఏప్రిల్ 19 (మనం బ్యూరో) : రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కృషితో రైతన్నల దశాబ్దాల కల నెరవేరనుంది. ముదిగుబ్బ మండలం బూదనంపల్లి గ్రామంలోని బూదలమ్మ చెరువు నుండి చింతకుంట చెరువుకు ఆదివారం నిర్వహించిన వీబీజీ - రామ్జీ మరియు జలధార (తాగునీరు భూగర్భ జలాల పెంపుదల) ఫీడర్ (లింక్) ఛానల్ నిర్మాణ పనుల కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామంత్రి, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బుదలమ్మ చెరువు (బుదనంపల్లి) నుండి చింతకుంట చెరువుకు ఫీడర్ (లింక్) ఛానల్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతంలోని వందలాది ఎకరాలకు సాగునీరు అందడమే కాకుండా చెరువు పరిసర ప్రాంతాల్లోని బోర్లలో నీటిమట్టం కూడా పెరిగి రైతులకు లబ్ధి చేకూరనుంది. యోగి వేమన రిజర్వాయర్ ద్వారా బుదనంపల్లి చెరువుకు వచ్చే జలాలను ఈ ఫీడర్ ఛానల్ ద్వారా చింతకుంట చెరువుకు మళ్లించడం ద్వారా ప్రాంతంలోని నీటి కొరతను తగ్గించడమే లక్ష్యమని తెలిపాడు.

**బుదలమ్మ చెరువు ప్రాముఖ్యత ప్రస్తుత పరిస్థితి:** శ్రీ సత్యసాయి జిల్లాలోని ముదిగుబ్బ మండలం బుదనంపల్లి గ్రామ పరిసర ప్రాంతంలో ఉన్న బుదలమ్మ చెరువు రెండు కొండల మధ్య లోతైన ప్రాంతంలో నిర్మించబడింది. సుమారు 80 మీటర్ల పొడవు గల మట్టి కట్టతో నిర్మించబడిన ఈ చెరువుకు 14.39 ఎం.సి.ఎఫ్. టి.నీటి నిల్వ సామర్థ్యం ఉండగా, 15 ఎకరాల ఆయకట్టు ఉంది. గతంలో తూము ద్వారా నీటిని విడుదల చేసి తడి పంటలు సాగు చేసేవారు. చెరువుకు ఉన్న ఎడమ, కుడి ఫీల్ ఛానెల్స్ ద్వారా ఆయకట్టు భూములకు నీరు చేరేది. అదనంగా, మిగిలిన నీరు చింతకుంట చెరువుకు చేరి అక్కడి సాగునీటి అవసరాలను కూడా తీర్చేది. అయితే, భూగర్భ జలాల పెంపుదల మరియు మెట్టిపంటల అభివృద్ధి దృష్ట్యా గతంలో తూమును పూర్తిగా మూసివేయడంతో ప్రస్తుతం ఆయకట్టు సాగు తగ్గిపోయింది. ప్రస్తుతం చెరువులో సుమారు 50% నీటి నిల్వ మాత్రమే ఉన్నప్పటికీ, ఫీల్ ఛానెల్స్ వినియోగంలో లేవు.ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో సూర్యనారాయణ రెడ్డి, ఏపీడి చలపతి, ఎమ్మార్వో మహేశ్వరరెడ్డి, ఎంపీడీవో శకుంతల, వీబీజీ - రామ్జీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఆలయంలో ఘనంగా సీతారాములకు ప్రత్యేక పూజలు

కనేకల్ ఏప్రిల్ 19 మనం న్యూస్ః మండల కేంద్రంలో రామ్ నగర్ నందు నూతనంగా వెలసిన శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయం ప్రారంభమై నేటికి అనగా 19 ఏప్రిల్ 2026 వ తేదీ ఆదివారము కు నలభై ఒక్క(41) రోజులు పూర్తి అయిన సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆ ఆలయం లో సీతారాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,మండల పూజా నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో భాగంగా ఉదయం నుండి స్వామి వారికి అభిషేక, పూజా కార్యక్రమాలు నిర్వహించి గణపతి, వాస్తు, సుదర్శన, హోమములు నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదముల,అన్న సంతర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల హక్కుల పరిరక్షణే మా లక్ష్యం

- ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్



తిరుపతి, ఏప్రిల్ 19 మనం న్యూస్ః ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమమే మా ప్రధాన లక్ష్యమని ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ అన్నారు.ఆదివారం తిరుపతిలో తిరుపతి పట్టణ ఎన్జిజిఓ భవన పునర్నిర్మాణానికి నరసింహ తీర్థం రోడ్డులో భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఎన్జిజీవో భవన పునర్నిర్మాణానికి రాష్ట్ర సంఘం తరపున ఐదు లక్షల విరాళాన్ని ఇస్తున్నామన్నారు. ఉద్యోగ సంఘ నాయకులుగా తాము వేసే ప్రతి అడుగు సమస్యల పరిష్కారం, ఉద్యోగుల ప్రయోజనాల దిశగా వేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వేతన సవరణ కమిటీని నియమించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. పెరుగుతున్న ధరల దృష్ట్యా వేతన సవరణ కమిటీని ఆలస్యం చేయకుండా వెంటనే నియమించి ఉద్యోగుల వేతనాలను సవరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులకు సంబంధించి ప్రభుత్వంనుంచి రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలతో పాటు డిమాండ్ల సాధనలో వెనకడుగు ఉండబోదన్నారు. డీఏ అరియర్స్, సీపీఎస్ ఉద్యోగుల బకాయిల చెల్లింపులో కొంత పురోగతి ఉందన్నారు. ప్రధానంగా 2023 జూలై నెలలో నియమించాల్సిన వేతన సవరణ కమిటీ (పి.ఆర్.సి.) చైర్మన్ నియామకంలో జాప్యం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి నిరంతరం తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన 33 వేల కోట్ల రూపాయల పైచిలుకు బకాయిలలో ప్రస్తుత ప్రభుత్వం 22 వేల కోట్ల రూపాయలు దశలవారీగా చెల్లించిందని గుర్తు చేశారు. ఈ నెలలో 7000 కోట్ల రూపాయల బకాయిలను ప్రభుత్వం చెల్లించడం సంతోషిదాయకమని తెలిపారు. సర్వీస్ లో ఉన్న ఉద్యోగులకు సరెండర్ లీవ్ బకాయిల మీద ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు.

ప్రభుత్వ రంగ సంస్థలు గురుకుల సొసైటీ ఉద్యోగులకు పదవీ విరమణ వయసు 62 పెంచే విషయమై, 57 మేము ప్రకారం 2004 ముందు నోట్5 అయినా 11,000 మంది ఉద్యోగులను సిపిఎస్ లో నుంచి ఓపిఎస్ లోకి తీసుకొచ్చే అంశం, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే అంశం, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్స్ అంశం, పెన్షనర్లకు ఎడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ పునరుద్ధరించే అంశం, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పదవి విరమణ పెంపు ప్రభుత్వ పథకాల వర్తింపు వంటి అంశాలలో ఏపీ ఎన్జిజీవో సంఘం నిరంతరం తన ప్రయత్నాన్ని కొనసాగిస్తుందని తెలిపారు. సంఘం ప్రధాన కార్యదర్శి డి.వి రమణ మాట్లాడుతూ ఎంతో ఘనమైన ఆధ్యాత్మిక వైభవం కలిగిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం భవనం నిర్మించటం ఎంతో ఆనందకరమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇతర జిల్లాలతో పోలిస్తే తిరుపతికి పురాణ కాలం నుంచి ఉన్న ఘనమైన చరిత్ర కారణంగా రాష్ట్రంలోనే ఒక ప్రత్యేకమైన ప్రాంతంగా ప్రసిద్ధి చెందిందన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఉన్న ఏపీ ఎన్జిజిఓ భవనం ఉద్యోగులకు దేవాలయంతో సమానమన్నారు. ప్రస్తుత అధ్యక్షులు విద్యాసాగర్ నాయకత్వంలో తమ సంఘం తాలూకా స్థాయి నుంచి చాలా బలోపేతంగా తయారైందని గుర్తు చేశారు. నిరంతరం ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఆలోచించే ఒక గొప్ప నాయకుని దార్శనిక ఆలోచనలతో తమ సంఘం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్. సురేష్ బాబు, కార్యదర్శి సురేంద్ర, కోశాధికారి కోటేశ్వరరావు, సహాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి మోహన్ రెడ్డి, తిరుపతి నగర అధ్యక్షులు బొప్పన లలిత కుమార్, జేఏసీ సంఘాల నాయకులు, ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## హిందూ మతాన్ని, సంస్కృతిని అగౌరవపరచిన సినీ నటుడి పై కఠిన చర్యలు తీసుకోవాలి



రాయదుర్గం ఏప్రిల్ 19 మనం న్యూస్ః హిందువుల ఆరాధ్య దైవం శ్రీరాముడి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన సినీ నటుడు ప్రకాష్ రాజ్ ఉద్దేశపూర్వకంగా హిందువులను అవమానించేలా వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ హిందూ దేవి దేవతలను పదేపదే విమర్శిస్తూ హిందువులు దేవుళ్ళుగా కొలిచే శ్రీరామ లక్ష్మణ సీత మొదలగు వారిపై అనుచిత వ్యాఖ్యలు చేసి, హిందూ మతాన్ని సంస్క ృతిని అవమానించి అగౌరవపరిచిన సినీ నటుడు ప్రకాష్ రాజ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివారం విశ్వ హిందూ పరిషత్ మరియు సనాతన హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ రాయదుర్గం పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ధర్మం లో అత్యంత పవిత్రంగా భావించే రామాయణాన్ని,భగవంతుడైన శ్రీరాముడి పై సంచలన వ్యాఖ్యలు సినీనటుడు ప్రకాష్ రాజ్ పై చర్యలు తీసుకోవాలి అలాగే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఇది యావత్ హిందువుల మనోభావాలను దెబ్బ తీసే వ్యాఖ్యలు చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు దేవరెడ్డిపల్లి రాజేష్ రాయదుర్గం ప్రఖండ అధ్యక్షులు మద్దిలేటి సత్యనారాయణ సనాతన, బజరంగ్దళ్ అధ్యక్షులు వగ్గ ఆంజనేయులు, హిందూ సేవా సమితి కార్యదర్శి ఎం నాగరాజు, హిందూ నాయకులు పేర్మి శ్రీనివాసులు, గౌర శ్రీనివాసులు, జింక వసుంధర, అంబాజీరావు, నాని, ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నాగల్లి రాజుగారు, జయంతి సురేష్, బీస శ్రీనివాసులు, డిష్ గోవిందు, వన్నూరప్ప, సిరుమాలు ప్రకాష్ సోమా రవి, వగ్గ అంజన్ కుమార్, ఆరట్స్ నాగరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామరెడ్డి తాగునీటి పథకంలో పనిచేస్తున్నకార్మికుల సమ్మె విరమణ

- జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో కార్మికుల ఖాతాలలోకి రెండు నెలల జీతాలు జమ



అనంతపురం, ఏప్రిల్ 19 (మనం బ్యూరో) : శ్రీరామరెడ్డి తాగునీటి పథకంలో పనిచేస్తున్న కార్మికులు సమ్మె విరమించి విధుల్లోకి చేరారు. జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ప్రత్యేక చొరవతో కార్మికుల ఖాతాలలోకి రెండు నెలల జీతాలు జమ చేయడంతో వారు సమ్మె విరమించారు. కొద్ది రోజులుగా శ్రీరామరెడ్డి తాగునీటి పథకంలో పనిచేస్తున్న కార్మికులు సమ్మె చేస్తుండగా, ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు, కార్మికులు తీసుకువచ్చారు. దీనిపై సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నామని, కొన్ని నెలలకు సంబంధించి పేమెంట్ ఇచ్చే ఏర్పాట్లు చేయిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ చొరవతో కార్మికుల ఖాతాలలోకి రెండు నెలల జీతాలు జమ అయ్యాయి. దీనితో కార్మికులు సమ్మెను విరమించారు. రెండు నెలల జీతాలను జమ చేయడం పట్ల జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ కు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్ కు కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉమ్మడి అనంత జిల్లా టీడీపీకి పెద్దన్నయ్య లాంటి వ్యక్తి హనుమంతురాయ చౌదరి

- మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



పుట్టపర్తి ఏప్రిల్ 19 (మనం బ్యూరో) : ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడు సీనియర్ నాయకుడు కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పెద్దన్నయ్య లాంటి వ్యక్తి అని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కొనియాడారు. కళ్యాణదుర్గం మండలంలోని ఎర్రంపల్లి గ్రామంలో ఆదివారం ఉన్నం హనుమంతరాయ చౌదరికి నిర్వహించిన సంతాప సభకు మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై ఉన్నం హనుమంతరాయ చౌదరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఉన్నం హనుమంతరాయ చౌదరి ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిన నిజాయితీ గల నాయకుడని పేర్కొన్నారు. రాజకీయాలలో ఆయనకు ఉన్న విశ్వసనీయత, ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. ఆయన సేవలు, సిద్ధాంతాలు యువతకు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు టిడిపికి ,కార్యకర్తలకు కష్టకాలంలో ఉమ్మడి అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ఎంతో అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. ఉమ్మడి జిల్లా తెలుగుదేశం పార్టీలో పెద్దన్నలా పాత్ర పోషించి అందరితో ఎంతో సమన్వయంతో పార్టీని ముందుకు తీసుకుని వెళ్ళాడని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ గా మండల కన్వీనర్ ఎంపీపీగా సహకార సొసైటీ ప్రెసిడెంట్ , ఒక ఎమ్మెల్యేగా అన్ని పదవులు పొందారని క్షేత్రస్థాయి నుంచి ఉన్నత స్థానానికి ఎదిగిన ఒకే ఒక వ్యక్తి హనుమంతరాయ చౌదరి అని కొనియాడారు. ఆయన మన మధ్య లేకపోయినా ఆయన జ్ఞాపకాలు మనకు ఎప్పుడు గుర్తుంటాయని, మనం ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఉన్నం హనుమంతరాయ చౌదరి మరణం పార్టీకి, ప్రాంతానికి తీరని లోటని పేర్కొంటూ, ఆయన కుటుంబ సభ్యులకు పల్లె రఘునాథ్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అక్కడే ఉన్న హనుమంతరాయ చౌదరి సతీమణి లక్ష్మీదేవి కుమారులు మారుతి చౌదరి, ఉదయ్ కుమార్ చౌదరి తో పాటు కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్నగొట్టిగల్లులో గ్రానైట్ దందా బహిర్గతం..!

- సరిహద్దులు దాటుతున్న బ్లాక్స్టోన్ గ్రానైట్ వ్యాపారం
- అనుమతులు లేకుండానే పేలుడు పదార్థాలు వినియోగం
- చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి రాకతో బయటబడ్డ అక్రమ తవ్వకాలు
- అక్రమ తవ్వకాలను ఆపకుంటే ఉద్యమిస్తామని హెచ్చరిక



తిరుపతిఏప్రిల్ 19మనం న్యూస్ : చిన్నగొట్టిగల్లు మండలంలో అక్రమంగా సాగుతున్న గ్రానైట్ క్వారీ దందా బహిర్గతమైంది.. వైఎస్ఆర్సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్రెడ్డి తన వెంట పార్టీ నేతలు, మీడియాను అక్రమ మైనింగ్ జరుగుతున్న క్వారీ దగ్గరకు వెళ్లడంతో అక్కడ పెద్ద ఎత్తున జరిగిన తవ్వకాలు బయటపడ్డాయి.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మీడియా అక్కడకు వస్తుందని ముందే తెలుసుకున్న అక్రమార్కులు అక్కడ నుంచి జారుకున్నారు. చంద్రగిరి నియోజకవర్గం చిన్నగొట్టిగల్లు మండలం రంగన్నగారిగడ్డ రెవెన్యూ పరిధిలో అక్రమంగా మైనింగ్ జరుగుతున్నట్టు తెలుసుకున్న చెవిరెడ్డి హర్షిత్రెడ్డి ఆదివారం పార్టీ నాయకులు, మీడియాను వెంటబెట్టుకుని అక్కడకు వెళ్లడంతో గుట్టురట్టయ్యింది. క్వారీని అక్రమంగా ఎంత తవ్వేశారు.. ఎంత విలువ చేసే గ్రానైట్ను తరలించేశారు అన్న విషయాలను స్థానికుల ద్వారా తెలుసుకున్న హర్షిత్ రెడ్డి విస్మయం వ్యక్తం చేయాల్సి వచ్చింది. ఎంతో విలువైన బ్లాక్ గ్రానైట్ స్టోన్ను రవాణాకు సిద్ధంగా వుంచి నంబర్లు రాసి పెట్టడాన్ని హర్షిత్రెడ్డి మీడియాకు చూపించారు.

ఇప్పటికే వంద కోట్లు గ్రానైట్ తరలించారు..

ఏపీ మైనింగ్, రెవెన్యూ శాఖల నుంచి ఏలాంటి అనుమతులు తీసుకోకుండానే గ్రానైట్ తవ్వకాలు జరిపి వంద కోట్లు విలువైన బ్లాక్ స్టోన్ గ్రానైట్ను తరలించేశారని, ఇప్పుడు రూ.70 కోట్లు విలువైన గ్రానైట్ తరలించడానికి సిద్ధం చేసినట్టు చెవిరెడ్డి హర్షిత్రెడ్డి మీడియాకు వివరించారు. ఈ అక్రమ గ్రానైట్ తవ్వకాలు వెనుక చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని హస్తం ఉందని ఆరోపించారు. ఎందుకంటే ఆయనకు క్వారీల నిర్వహణలో మంచిపట్టు వుందని, బ్లాక్ స్టోన్ గ్రానైట్కు ఎంత విలువ ఉంటుందో తెలుసునన్నారు. ఆ క్వారీ తవ్వకాలకు చట్ట బద్ధంగా ప్రభుత్వం నుంచి అనుమతులు రావడానికి ఆలస్యమవుతుందని గ్రహించి తన ఎమ్మెల్యే అధికారాన్ని ఉపయోగించి ఇలా అక్రమంగా తవ్వేస్తున్నారని ఆరోపించారు. అధికారులు, పోలీసులు ఇటువైపు రాకుండా తన అధికార బలంతో కట్టడి చేశారన్నారు. అక్రమ మైనింగ్ జరుగుతున్న ప్రదేశాన్ని తాను స్వయంగా సందర్శించినపుడు భారీ పేలుడు పదార్థాలు కూడా అక్కడ కనిపించాయని, పరిసర గ్రామాల ప్రజలు, రైతులు ఇటువైపు రావడానికి భయాందోళన చెందుతున్నారన్నారు. చిన్నగొట్టగల్లు ప్రాంతం నుంచి భారీ ఎత్తున గ్రానైట్ అక్రమ రవాణా పెద్ద ఎత్తున సాగుతున్నా రవాణా, పోలీసు, మైనింగ్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతూ ప్రకృతి వనరులను ధ్వంసం చేస్తూ ఏలాంటి అనుమతులు లేకుండా తవ్వకాలు చేస్తుంటే మైనింగ్ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. దీనిపై జిల్లా మైనింగ్ అధికారులకు, కలెక్టర్కు స్థానికులు ఇప్పటికే ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

**పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం..**

అక్రమ క్వారీ దగ్గరకు తాను మీడియాతో వస్తున్నట్టు తెలిసి యంత్రాలు, కార్మికులు, సంబంధిత వ్యక్తులు అక్కడి నుంచి వెళ్లిపోయారని చెవిరెడ్డి హర్షిత్రెడ్డి పేర్కొన్నారు. అక్రమంగా తవ్విన బండలను దొంగ వే బిల్లులతో తరలిస్తుండగా పోలీసులు ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వ పెద్దల మద్దతుతోనే ఎమ్మెల్యే నాని అక్రమ మైనింగ్కు పాల్పడ్డారని, ఇందులో ప్రభుత్వ పెద్దలకు కూడా వాటా ఉన్నట్టు ఆరోపించారు. అక్రమ మైనింగ్ జరిగే ప్రాంతాన్ని అధికారులు సందర్శించకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ జరిగే అక్రమ మైనింగ్ పనులను తక్షణం నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టి, తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. అక్రమంగా గ్రానైట్ తరలించే లారీలను ప్రజలతో కలసి ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ పర్యటనలో ఆయన వెంట మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ సహదేవరెడ్డి, ఎంపీపీ యుగంధర్రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సింహాల మోహన్లతో పాటు స్థానికులు వున్నారు.

## మాజీ మంత్రి డాక్టర్ రఘువీరారెడ్డి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు ఘన సన్మానం

### గోల్డెన్ మార్క్ ఫెర్టీ చెమ్ ప్రవేట్ లిమిటెడ్ సిఇఓ మోహన్ కుమార్



మడకశిర,ఏప్రిల్ 19,మనంన్యూస్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయశాఖ మాజీ మంత్రి డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డి,తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లకు గోల్డెన్ మార్క్ ఫెర్టీ చెమ్ ప్రవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు,సి ఇఓ జిఎచ్ మోహన్ కుమార్,కంపెనీ మేనేజిాగ్ డైరెక్టర్ వెలుముల శివకుమార్ లు కలసి శాలువా కప్పి,పూలహారాలు వేసి శ్రీవారి చిత్రపటం మెమంటో నందించి ఘనంగా సన్మానించారు.హైదరాబాద్లోని సెలబ్రిటీ రీసార్ట్ లో శనివారం జరిగిన గోల్డెన్ మార్క్ ఫెర్టీ చెమ్ ప్రవేట్ లిమిటెడ్ వారి 2025,26 వార్షిక కంపెనీ ప్రతేక సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.సమావేశం అనంతరం మాజీ మంత్రి,మంత్రిలకు కంపెనీ వ్యవస్థాపకుడు,మోహన్ కుమార్,ఎండి శివకుమార్,కంపెనీ ప్రతినిధులు కలసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మడకశిర మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్,మాజీమంత్రి రఘువీరా రెడ్డి తన వ్యక్తి గత సహాయకులు సుబ్బారెడ్డి,తదితరులు గోల్డెన్ మార్క్ ఫెర్టీ చెమ్ ప్రవేట్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్,తెలంగాణ,కర్నాటక మూడు రాష్ట్రాలకు చెందిన కంపెనీ ఇంచార్జీలు,ప్రతినిధులు,డీలర్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభం

- నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్



నగరి ఏప్రిల్19 మనం న్యూస్: అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నగిరి శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ తెలిపారు ఆదివారంవడమాలపేట మండలంలోని అప్పలాయగుంట పంచాయతీలో సుమారు 2.77 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 6 సీసీ రోడ్డు లింకు తారు రోడ్లను ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. నాడు అప్పలాయిగుంట గ్రామం మారుమూలంగా ఉండేదని, టీటీడీ లోకి చేర్చి, శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి చరిత్రను ప్రపంచ నలుమూలలకు వ్యాపింపచేసిన ఘనత నాటి మంత్రి కీ శే ముద్దుకృష్ణమ నాయుడు గారికే దక్కిందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా రోడ్ల నిర్మాణం ద్వారా గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం అవుతాయని, ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందని చెప్పారు.ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధి కూడా సమాంతరంగా కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యం, మౌలిక వసతులు వంటి రంగాల్లో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని తెలిపారు.భవిష్యత్తులో కూడా అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగంగా అమలు చేస్తామని ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ హామీ ఇచ్చారు.


## గ్రామాల్లో నీటి నిల్వలు పెంచాలి

### రాష్ట్ర మంత్రి సవితమ్మ



గోరంట్ల ఏప్రిల్ 19 మనం న్యూస్ : గోరంట్ల మండలం రెడ్డి చెరువు కట్ట వద్ద జలధార-జలహారతి కార్యక్రమాన్ని బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత పరిశీలించారు. గ్రామాల్లో నీటి నిల్వలను పెంచడం అత్యంత అవసరమని మంత్రి సవిత పేర్కొన్నారు. ప్రతి వర్షపు నీటి చుక్కను భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని, చెరువులు, కుంటలు, కాలువలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. నీటి సంరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అధికారులు, స్థానిక ప్రజలు కలిసి పనిచేస్తేనే జలధార కార్యక్రమం విజయవంతమవుతుందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఊరూరా ఊరించే ఊరగాయలు

## దేశం నలుమూలలా విభిన్నమైన గుబాళింపులు

**ఊరగాయలు అనాది కాలం నుండి భారతీయ పాకశాస్త్ర వైభవంలో అంతర్భాగంగా ఉన్నాయి. కూరగాయల్ని, పండ్లను ఉప్పునీరు, వెనిగర్‌లో నిల్వచేసే పాశ్చాత్య నిర్వచనానికి ఇవి అతీతంగా ఉంటాయి. భారతదేశంలోని ప్రతి రాష్ట్రంలోనూ అనేక ప్రత్యేకమైన ఊరగాయ రకాలు ఉంటాయి, అవి తమ కారం, పులుపు రుచులతో మన నాలుకకు చక్కిలిగింతలు పెడతాయి. ముఖ్యంగా వేసవి వచ్చిందంటే పచ్చళ్ళ పరిమళాలతో వంటిళ్ళు గుమగుమలాడుతుంటాయి. అలాంటి విభిన్న రుచులతో కూడిన కొన్ని పచ్చళ్ళను ఇక్కడ సంక్షిప్తంగా పరిచయం చేస్తున్నాం, ఆస్వాదించండి!**

### మెసు ఊరగాయ

భారతీయ ఊరగాయలలో అంతగా ప్రాచుర్యం లేని మెసు, సిక్కిమీస్ వంటకాలలో ఒక ముఖ్యమైన భాగం. దీనిని పులియబెట్టిన వెదురు చిగుళ్ళతో తయారు చేస్తారు. ఇది అద్భుతమైన పులుపు-ఆమ్ల రుచిని కలిగి ఉంటుంది. మెసు అనే పదం సిక్కింలోని లింబు మాండలికం నుండి నేరుగా వచ్చింది, అందులో 'మె' అంటే లేత వెదురు చిగురు అని, 'సు' అంటే పులుపు అని అర్థం.

### భూత్ జోలోకియా అచార్

అస్సాంకు చెందిన భూత్ జోలోకియా, అంటే దెయ్యం మిరపకాయ లేదా రాజు మిరపకాయ అన్నమాట! ఈ మిరపకాయ ఎంత ఘాటుగా ఉంటుందంటే, దానిని తిన్న తర్వాత చనిపోతామేమోనన్నంత ఘాటుగా ఉంటుందని స్థానికులు చెబుతుంటారు! అయితే, దీని ఊరగాయను మాత్రం చనిపోతామనే భయం లేకుండా ఆస్వాదించవచ్చు. ఈ ఘాటైన ఎర్ర మిరపకాయ ఊరగాయలో తరచుగా వెదురు చిగుళ్ళను కలుపుతారు, ఎంతటి ఘాటైన రుచి ఉన్నప్పటికీ, ఇది ప్రపంచవ్యాప్తంగా చాలా ప్రసిద్ధి చెందింది.



### లింగ్రి కా అచార్

హిమాచల్ ప్రదేశ్‌లో 'లింగ్రి' అని పిలిచే ఫిడిల్హెడ్ ఫెర్న్, ఆ రాష్ట్ర వంటల ప్రపంచంలో కొద్దిగా తీపిగా ఉండే ఊరగాయగా ప్రాచుర్యం పొందింది. ఈ ఊరగాయలను తయారు చేయడానికి, ఫెర్న్‌కు సంబంధించిన లేత, మెత్తని, గట్టిగా ముడుచుకున్న కొత్త చిగుళ్ళను ఉపయోగిస్తారు. వీటిని సాగు చేయరు, కానీ ఇతర ఫెర్న్ జాతుల మాదిరిగానే ఈ ప్రాంతంలో వాటంతట అవే మొలుస్తాయి.



### అరటి పువ్వు ఊరగాయ

ఈ పచ్చడి సుదూర ప్రాంతం నుండి వచ్చింది. ఇందులో ఇనుము, కాల్షియం,అనేక ఇతర ఖనిజాలకు గొప్ప మూలమైన అరటి పువ్వులు ఉంటాయి. దేశంలోని కొన్ని ఇతర ప్రాంతాల వారు కూడా ఈ సూపర్‌ఫుడ్‌ను తీసుకుంటున్నప్పటికీ, అరటి పువ్వును పచ్చడిగా అందించడం మాత్రం అస్సాం వారి ప్రత్యేక పాకశాస్త్ర నైపుణ్యమే!

### తామర కాడల ఊరగాయ

మిశ్రమ కూరగాయల ఊరగాయ జాడీలలో మీకు ఒకటి రెండు తామర కాడ ముక్కలు తారసపడి ఉండవచ్చు, కానీ ఇది జమ్మూ కాశ్మీర్‌కు చెందిన ఒక అరుదైన, విలక్షణమైన ఊరగాయ. ఇందులో కేవలం తామర కాడలు మాత్రమే ఉంటాయి. ఇది పరాటాలతో తింటే చాలా రుచిగా ఉంటుంది.





### సుండక్కై ఊరగాయ

ఆసక్తికరంగా, సుండక్కాయను నేరుగా ఊరగాయగా మార్చరు, కానీ అది పక్వానికి వచ్చే వరకు ముందుగా ఉప్పునీటిలో ఉంచుతారు. తినడానికి ముందు మాత్రమే ఊరబెడతారు, అప్పుడు దానికి తాలింపు పెట్టి వడ్డిస్తారు. తమిళనాడుకు చెందిన ఈ ప్రత్యేక వంటకం పెరుగు అన్నంతో కలిపి తింటే చాలా బాగుంటుందని అందరికీ తెలిసిన విషయమే!

**- పసుపులేటి గీత** (అసిస్టెంట్ ఎడిటర్)



# పుల్ల పుల్లగా..., కారం, కారంగా...!

**భారతదేశంలో మామిడికాయ ఊరగాయలు కేవలం ఒక ఆహార పదార్థం మాత్రమే కాదు, అవి సంస్కృతి, భౌగోళిక స్వరూపం, తరతరాలుగా వస్తున్న పాకశాస్త్ర విజ్ఞానానికి ఒక సన్నిహితమైన వ్యక్తీకరణ. ప్రతి ప్రాంతం స్థానిక మామిడి రకాలు, దేశీయ మసాలాలను ఉపయోగించి, తమదైన ప్రత్యేకమైన పద్ధతిలో వీటిని తయారు చేస్తుంది. భారతదేశపు విశాలమైన, వైవిధ్యభరితమైన పాకశాస్త్ర ప్రయాణంలో కొన్ని అత్యద్భుతమైన ప్రాంతీయ మామిడికాయ ఊరగాయలు ఆయా ప్రాంతాల వారసత్వ పాకశైలికి అద్దం పడతాయి. దేశం నలుమూలలా భిన్నమైన రుచులతో మనల్ని మురిపించే కొన్ని మామిడి వంటకాలు, పచ్చళ్ళ గురించి తెలుసుకుందాం.**

### చుండా

గుజరాత్‌లో పచ్చి మామిడికాయలను తురిమి, బెల్లం, సోంపు గింజలు, ఎర్ర కారం పొడి వంటి సుగంధ మసాలాల మిశ్రమంతో కలిపి ఉడికించి తయారుచేసే చిక్కటి చట్నీ అయిన చుండా రూపంలో మామిడి ఊరగాయ ఉంటుంది. మామిడికాయలోని సహజమైన పులుపు, బెల్లం పాకం తియ్యదనంతో కలవడం వల్ల రుచుల మధ్య ఒక సామరస్యమైన సమతుల్యత ఏర్పడుతుంది. గుజరాతీ థాలీలో చుండా ఒక ప్రధానమైన వంటకం.





### ఆవకాయ

తెలుగునాట ప్రసిద్ధి చెందిన మామిడికాయ ఊరగాయల్లో ఆవకాయదే అగ్రస్థానం. ఇది దాని ఘాటైన కారానికి, రుచికి ప్రసిద్ధి చెందింది. దీనిని సాధారణంగా మల్గోవా మామిడి కాయలతో తయారు చేస్తారు. ఈ మామిడికాయలు వాటి గట్టి, పీచులేని గుజ్జుకు ప్రసిద్ధి చెందాయి, ఇది ఊరబెట్టిన తర్వాత కూడా దాని ఆకృతిని నిలుపుకుంటుంది. కోసిన మామిడి ముక్కలకు ఆవాల పొడి, కారం పొడి, ఉప్పుతో కూడిన పొడి మసాలా మిశ్రమాన్ని పూసి, ఆ తర్వాత కోల్డ్-ప్రెస్డ్ నువ్వుల నూనెలో నానబెడతారు. ఆవాలు ఘాటును, ఎండు మిరపకాయలు కారాన్ని అందిస్తాయి, నువ్వుల నూనె రుచినిచ్చే కారకంగానూ, సహజ నిల్వ కారకంగానూ పనిచేస్తుంది.

### కైరిచే లోంచే

ముఖ్యంగా మహారాష్ట్రలోని ఖాందేష్ ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన 'కైరిచే లోంచ్' అనేది, తరచుగా అల్ఫోన్సో లేదా ప్రాంతీయ రకాల పచ్చి మామిడికాయలను ఉపయోగించి తయారు చేస్తారు. మామిడికాయను పెద్ద ముక్కలుగా కోసి, ఆవాలు, కారం, పసుపు, ఉప్పు కలిపిన మిశ్రమంతో ఊరబెడతారు. ఈ ఊరగాయను ప్రత్యేకంగా నిలిపే అంశం, ఇందులో బెల్లం కలపడం వల్ల వచ్చే తేలికపాటి తియ్యదనం. దాని చిక్కటి నిలకడ, సంతృప్తికరమైన ఆకృతి కారణంగా ఇది భక్రీ (ఒక సాంప్రదాయ జొన్న రొట్టె)తో జతకట్టడానికి చాలా అనువైనది.

### వాడు మాంగై

వాడు మంగై , దీనిని మావడ్డు అని కూడా పిలుస్తారు. ఇది సాధారణంగా పూర్తిగా ఉంచే లేత పచ్చి మామిడికాయలతో తయారుచేసే ఒక సాంప్రదాయ తమిళుల శైలికి చెందిన ఊరగాయ. ఈ మామిడికాయలను సైంధవ లవణం, కారం పొడి, ఆవాల పొడితో ఊరబెట్టి, ఆ తర్వాత కొన్ని రోజుల పాటు సహజంగా పులియబెడతారు. దీని విశిష్టమైన రుచికి పులియబెట్టే ప్రక్రియే కీలకం, ఇది తేలికపాటి పులుపును, గాఢమైన రుచిని అందిస్తుంది. ఆవాలు ఘాటైన రుచిని ఇస్తాయి, అదే సమయంలో నిల్వచేయడం వల్ల మామిడికాయలు తమ కరకరలాడే స్వభావాన్ని నిలుపుకుంటాయి. వాడు మంగైని సాధారణంగా మామిడి సీజన్ ప్రారంభంలో పెద్ద మొత్తంలో తయారు చేసి, ఎక్కువ కాలం నిల్వ ఉంచుతారు. దాని ఘాటైన, ఉప్పని రుచి, పులిసిన వాసన కారణంగా ఇది అన్నంతో చేసే వంటకాలకు ప్రత్యేకంగా సరిపోతుంది.

**- అభిరామి**

# ఒక్కో దేశంలో.. ఒక్కో రుచి..



**ప్రపంచమంతటా పుల్లని దిల్ (సోయి కూర) నుండి తీపి బ్రెడ్ అండ్ బటర్ వరకు, ప్రతి ఒక్కరి అభిరుచికి తగినట్లుగా రకరకాల ఊరగాయలు ఉన్నాయి. ఊరగాయలు, ఒక అద్భుతమైన పాకశాస్త్ర ఆవిష్కరణ, పులుపుతో కూడిన వాటి రుచికరమైన గుణం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆదరణను పొందాయి. పలు దేశాల్లో ప్రసిద్ధి చెందిన కొన్ని ఊరగాయల గురించి తెలుసుకుందాం.**

### కోషర్ ఊరగాయలు (యుఎస్ఎ)

కోషర్ ఊరగాయల పుట్టుకకు ఒక ఆహ్లాదకరమైన కథ ఉంది. తూర్పు ఐరోపాకు చెందిన యూదు వలసదారులు వీటిని న్యూయార్క్ నగరంలోని రద్దీ వీధులకు పరిచయం చేయడంతో దీని మూలాలు వెలుగులోకి వచ్చాయి. దోసకాయలతో తయారుచేసే ఈ ఊరగాయల తయారీకి ఒక క్లుణ్ణమైన ప్రక్రియ ఉంటుంది. ఇందులో భాగంగా దోసకాయల్ని కడిగి, సోంపు, రకరకాల మసాలాలు, కోషర్ ఉప్పు, నీటితో కలుపుతారు. ఆ తర్వాత, వాటిని కొన్ని వారాల నుండి కొన్ని నెలల వరకు పులియబెట్టడానికి వదిలివేస్తారు. కోషర్ ఊరగాయలు యూదుల విందుభోజనాల్లో ఒక అంతర్భాగంగా మారాయి.

### మోస్టార్డా ఇటలీ

ఇది తీపి, కారం కలగలిసిన అద్భుతమైన, రుచికరమైన పండ్ల జామ్. ఇది పచ్చడి, చట్నీ, ఊరగాయ అంశాలను తనలో ఇముడ్చుకుని, వంటలలో ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. సంప్రదాయకంగా మాంసంతో, ముఖ్యంగా కోడి మాంసంతో కలిపి వడ్డించే మోస్టార్డా, ఈ వంటకాలకు తిరుగులేని రుచిని అందిస్తుంది. ఇటలీలోని ఉత్తర ప్రాంతాలలో, ఉడికించిన వివిధ రకాల మాంసం ముక్కల మిశ్రమమైన 'బొల్లిటో మిస్టో'కు ఇది ఒక ముఖ్యమైన తోడుగా ఉంటుంది.

### చైనీస్ ఊరగాయలు

చైనాలో జౌ రాజవంశం కాలం నుండి ఊరగాయలు పెట్టడం ఒక ఆదరణ పొందిన సంప్రదాయంగా ఉంది. సంవత్సరాలు గడిచేకొద్దీ, ఈ పద్ధతి అభివృద్ధి చెంది, 130కి పైగా విభిన్న రకాల చైనీస్ ఊరగాయలు రూపుదిద్దుకున్నాయి. సాధారణంగా ఊరగాయ పెట్టే పదార్థాలలో క్యాబేజీ, గుడ్లు, లెట్యూస్, దోసకాయలు, ఆవాలు, ముల్లంగి, వెదురు చిగుళ్ళు ఉంటాయి. ఈ పదార్థాలను నీరు, వెనిగర్ మిశ్రమంలో ముంచి, సిచువాన్ మిరియాల నుండి అల్లం వరకు అనేక రకాల పదార్థాలతో నింపుతారు, ఇది ప్రతి ఊరగాయకు దాని ప్రత్యేకమైన రుచిని అందిస్తుంది.



### బేచు-కిమ్చి దక్షిణ కొరియా

బేచు, దీనిని నాపా క్యాబేజీ అని కూడా పిలుస్తారు, దక్షిణ కొరియాలోని వివిధ రకాల కిమ్చిలలో ఇది ప్రముఖమైనది. దీనిని తరచుగా కిమ్చి అనే భావనకే పర్యాయపదంగా పరిగణిస్తారు. ఈ వంటకం తయారీలో గణనీయమైన తేడాలు ఉన్నప్పటికీ, సాధారణంగా దీనిలో వాడే ప్రధాన పదార్థాలు: జిగురు బియ్యం పేస్ట్, మిరపకాయ రేకులు, వెల్లుల్లి, ఉల్లిపాయలు, జియోట్గల్ (పులియబెట్టిన సముద్రపు ఆహారం), ఫిష్ సాస్, అల్లం మిశ్రమంతో దట్టంగా పూసిన పూర్తి నాపా క్యాబేజీలు. తరిగిన ముల్లంగి, క్యారెట్లు, పచ్చి ఉల్లిపాయలు, ఇతర మసాలాలు, సుగంధ ద్రవ్యాలను కూడా సాధారణంగా కలుపుతారు.

### తకువాన్

తకువాన్ ఒక సంప్రదాయ జపనీస్ వంటకం, డైకాన్ ముల్లంగిని ఊరబెట్టి దీనిని తయారు చేస్తారు. తకువాన్‌లో ఉపయోగించే డైకాన్ ముల్లంగి ఆహ్లాదకరమైన కరకరలాడే గుణాన్ని కలిగి ఉండి, దాని రుచిలో తేలికపాటి తీపిని అందిస్తుంది. దీని తయారీలో భాగంగా ముల్లంగిని ఎండలో ఆరబెట్టి, దానికి ఉప్పు, వివిధ మసాలా దినుసులను కలిపి, ఆ తర్వాత పసుపు, రైస్ వైన్ వెనిగర్, చక్కెర, ఉప్పు, నీటితో కూడిన ఊరవేసే ద్రావణంలో చాలా నెలల పాటు ఊరబెడతారు. దీని ఫలితంగా కొద్దిగా ఘాటైన రుచితో పసుపు రంగులో ఉండే డైకాన్ లభిస్తుంది. జపాన్‌లోని అకిటా ప్రిఫెక్చర్లో, తకువాన్‌ను పొగబెట్టడం ద్వారా దీనికి ఒక ప్రత్యేకమైన రూపాన్ని ఇస్తారు, అందుకే దీనికి 'ఇబురిగక్కో' అనే పేరు వచ్చింది.

**- కల్కి**

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No:19, IDA Balanagar, Medchal-Malkajgiri Dist, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.